ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 46, పేజీలు : 10+4 వెల : 6.50


అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు 2లో

గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న యువకుని ఆత్మహత్య



# గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు

### జూన్ 11న తిరిగి పరీక్ష నిర్వహణ

### ఎఇఇ, డిఎఒ పరీక్షలు కూడా రద్దు

### తిరిగి నిర్వహణ తేదీలు త్వరలో వెల్లడి

### ప్రత్యేక సమావేశం అనంతరం టిఎస్‌పిఎస్సీ నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజ్ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) పెద్ద నిర్ణయం తీసుకుంది. రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు డిమాండ్ చేసినట్టుగా గ్రూప్-1 ప్రిలి మినరీ పరీక్షను రద్దు చేసింది. ఒక్క గ్రూప్-1 ప్రిలిమి నరీ పరీక్షనే కాకుండా.. ఎఇఇ, డిఎఒ పరీక్షలను కూడా రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. టిఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో పేపర్ లీకేజ్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి చదివి పోటీ పరీక్షలకు హాజరైతే.. డబ్బుల కోసం ప్రశ్నాపత్రాన్ని లీక్ చేసి నిరుద్యోగులను ఆందోళనకు గురి చేశారు. టిఎస్‌పీఎస్సీ నిర్వహించా ల్సిన టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ ప్రశ్నాపత్రం లీకైనట్టు తెలియగానే టిఎస్‌పీఎస్సీ 12న జరగాల్సిన ఆ పరీక్షను వాయిదా వేస్తున్నట్టు ప్రటించింది. ఆ తరువాత పోలీసు కేసు నమోదు చేయగా.. పోలీసులు ప్రాథమిక విచారణలో ఎఇఇ ప్రశ్నాపత్రం ≫7

## మారిన సూత్రధారి

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖరే అసలు దోషి: తేల్చిన సిట్

### 9 మంది నిందితులకు 6 రోజుల కస్టడీ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పరీక్షల పేపర్ లీక్ స్కాంలో సూత్రధారి మారి పోయాడు. ఈ గోల్‌మాల్‌లో ఇప్పటి వరకు కమిషన్ కార్యదర్శి అనితా రామ చంద్రన్ వద్ద పిఎగా వున్న జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ సూత్ర ధారిగా భావించగా ఈ కేసును విచారిస్తున్న సిట్ దీనిపై లోతుగా దర్యాప్తు చేయగా కొత్త విషయాలు వెలుగు చూశాయి. ఈ స్కాంకు అసలు సూత్రధారి కమిషన్‌లో టెక్నికల్ విభాగంలో సిస్టం అడ్మినిస్టేటర్‌గా వున్న అవుట్ ≫7

## పేపర్ లీకేజిలో జగిత్యాలకు లింక్

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డిపై ఎ-2గా కేసు నమోదు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించగా ఈ పేపర్ లీకేజి వ్యవహారంలో జగిత్యాల జిల్లాకు సంభంధం ఉన్న దని తెలియడంతో జిల్లా వాసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ పేపర్ లీకేజి వ్యవహారంలో ఎ-2 గా జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాజశేఖర్‌రెడ్డి పేరు ఉండడంతో జిల్లా వాసులతో పాటు తాటిపల్లి గ్రామస్తులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గత కొంతకాలంగా రాజశేఖర్‌రెడ్డి టిఎస్ పిఎస్సీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. పేపర్ లీకేజిలో రాజశేఖర్‌రెడ్డి భాగస్వామ్యం ఉందని పోలీసుల విచారణలో తేలగా, ఈ లీకేజి వ్యవహారంలో రాజశేఖర్ రెడ్డితో పాటు, పాస్‌వర్డు సేకరించి ప్రవీణ్‌కు ఇచ్చాడని పోలీసుల విచారణలో తేలింది. గతంలో రాజశేఖర్‌రెడ్డి సింగాపూర్, ఇరాక్‌లో సిస్టమ్ సెక్యూరిటీగా సంబధింత సబ్జెక్టులో ట్రేనింగ్ అయ్యాడు. అక్కడ కొద్దిరోజులు ఉద్యోగం చేసినట్లు సమాచారం. రాజశేఖర్‌రెడ్డి తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలు వెళ్లి తాటిపల్లిలో నివాసం ఉంటున్నారు. రాజశేఖర్‌రెడ్డి వివాహం అయిన తర్వాత హైదరాబాద్‌లో ఔట్ సోర్సింగ్ జాబ్ టిఎస్‌పిఎస్సీలో పొంది ఉద్యోగం చేస్తున్నాడు. సుమారు 8 ఏండ్లుగా టిఎస్పీఎస్సీలో ఉద్యోగం చేస్తుండగా, ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు లేవు. పేపర్ లీకేజిలో రాజశేఖరెడ్డిపై కేసు నమోదు కావడం జిల్లాలో సంచలనం సృష్టించింది. రాజశేఖర్‌రెడ్డి తాటిపల్లి గ్రామంలో ఉన్నప్పుడు, గల్ఫ్ దేశాలలో ఉద్యోగం చేసిన ప్రాంతంలో ఎవరితో కలిసిన కానీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయలేదని, స్వార్థంతో జీవించే వ్యక్తికాదని పలువురు పేర్కొంటున్నారు. టిఎస్ పిఎస్సీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కాబట్టి రెగ్యూలర్ ఉద్యోగులు చెప్పిన పని చేయాల్సి ఉంటుంది. ఈ కేసులో ఎ-1 గా ప్రవీణ్, ఎ-2 గా రాజశేఖర్‌రెడ్డి ఉండడం పేపర్ లీకేజి వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు చేస్తే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, రాజశేఖర్‌రెడ్డి ప్రమేయం ఎంతవరకు ఉందో తెలిసే అవకాశం ఉంది.

## కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు రద్దు

### గెజిట్ విడుదల చేసిన రక్షణ శాఖ

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 17 ప్రభాతవార్త:** దేశంలోని 57 కంటోన్మెంట్ బోర్డులలో ఎన్నికలు రద్దు చేస్తున్నట్లు రక్షణ శాఖ గెజిట్ విడుదల చేసింది. ఏప్రిల్ 30న ఎన్నికలు నిర్వహించాలని గత నెల 17వ తేదీన కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఆ ఉత్తర్వులను తిరిగి రద్దు చేస్తున్నట్లు శుక్రవారం కేంద్ర రక్షణశాఖ జాయింట్ సెక్రటరీ రాఖేష్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే కంటోన్మెంట్ ఎన్నికలు మరో 6నెలల వాయిదా వేయా లని దేశంలోని వివిధ కంటోన్మెంట్ ≫2


## బండి, ఈటల అరెస్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి17:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ అంశంపై గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దీక్షకు దిగారు. అయితే, ఈ దీక్షకు అనుమతి లేదని తొలుత పోలీసులు తెలిపారు. అయినప్పటికీ దీక్ష చేపట్టడంతో పోలీసులు బండి సంజయ్ మధ్య కాసేపు చర్చలు జరిగాయి. అనంతరం పోలీసులు కాస్త వెనక్కి తగ్గడంతో సంజయ్ దీక్ష కొనసా గించారు. అనంతరం దీక్ష ముగించే సమయంలో టిఎస్‌పిఎస్సీ కార్యాల యానికి వెళ్తామని సంజయ్ ప్రకటించడతో పోలీసులు అప్రమత్తమ య్యారు. గన్‌పార్క్ నుంచి టిఎస్‌పిఎస్సీకి బయలుదేరిన బిజెపి నేతలను, బండి సంజయ్‌ను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తలమధ్య తోపులాట జరిగింది. దీంతో ≫2



## ఎపి అసెంబ్లీలో టిడిపి సభ్యుల సస్పెన్షన్

**విజయవాడ, మార్చి17, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనసభలో వరుసగా నాలుగవ రోజు టిడిపి శాసనసభ్యులు సస్పెన్షన్ గురయ్యారు. సభలో టిడిపి సభ్యుల ప్రవర్తన పట్ల స్పీకరు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఎపి శాసనసభలో శుక్రవారం బడ్జెట్‌పై చర్చా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్పీకరు తమ్మినేని సీతారామ్ చర్చలో మాట్లాడేందుకు సంఖ్యా బలాన్ని అనుసరించి టిడిపి సభ్యులకు 10శాతం కేటాయిస్తామని తెలిపారు. దీంతో టిడిపి సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తమకు పరిమితం లేకుండా అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు, కనీసం 60 నుంచి 70 నిమిషాలు ఇవ్వాలని కోరారు. దీంతో స్పీకరు సంఖ్యాబలాన్ని అనుసరించే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అధికారపార్టీ శాసనసభ్యులు కుడా తమకు కేటాయించిన సమాయాన్ని మించి మాట్లాడటానికి అనుమతిని ఇవ్వమని స్పష్టం చేసారు. దీంతో టిడిపి సభ్యులు బిగ్గరగా నినాదాలు చేస్తూ సభలో ప్రసంగిస్తున్న మంత్రులకు, ఎంఎల్‌ఎలకు అడ్డుతగిలారు. బడ్జెట్ కాగితాలు చించి గాల్లో విసిరారు. స్పీకరు పోడియం దగ్గరకు వెళ్ళి గందరగోళం సృష్టించారు. ఈ దశలో మరో 17 నిమిషాలు ఇస్తామని స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడారు, బడ్జెట్ డొల్లతనర గురించి మాట్లాడటానికి తమకు అవకాశం ఇవ్వాలని టిడిపి సభ్యులు నినాదాలు చేసారు. స్పీకరు తమకు మైక్ ఇవ్వాలంటూ పట్టుబట్టారు.



శుక్రవారం తిరువనంతపురంలో 'కుటుంబశ్రీ' సంస్థ రజతోత్స వాలలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# సుప్రీంకోర్టులో శుక్రవారం ఎలాంటి పిటిషన్ వేయలేదు!

## ట్విట్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చిన కవిత, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి17:** ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో మరోసారి తాను పిటిషన్ దాఖలు చేశారని...దాన్ని న్యాయస్థానం తిరస్కరించిం దంటూ జరుగుతున్న ప్రచారంపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. గురువారం నాడు మాత్రమే తాను సుప్రీంకోర్టులో పిటిషన్ వేశానని... శుక్రవారం ఎలాంటి పిటిషన్ వేయలేదని స్పష్టం చేశారు. మహిళగా తనకు ఉన్న హక్కులను, వ్యక్తిగత గోప్యతను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హరిస్తున్నదని, వాటిని కాపాడాలని కోరుతూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో గురువారం పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్‌ను 24న విచారిస్తామని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. ఇదిలా ఉంటే ఈనెల 20న విచారణకు రావాలని కవితకు ఇడి నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో 20వ తేదీలోపే తన పిటిషన్‌పై విచారణ జరపాలని మరోసారి సుప్రీం కోర్టును అర్థించిందని... దీన్ని సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించిందని మీడియాలో కథనాలు వచ్చాయి. తనపై తప్పుడు కథనాలు రావడంతో ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ వేదికగా స్పందించారు. సుప్రీంకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్ ఈనెల 24న విచారణకు వస్తుందని... శుక్రవారంనాడు ఎలాంటి పిటిషన్ దాఖలు చేయలేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఈనెల 11న దాదాపు 8 గంటల పాటు ఇడి అధికారులు కవితను విచారించిన విషయం విధితమే. అయితే ఈనెల 16న విచారణకు హాజరు కావాలని అదే రోజున నోటీసులు జారీ చేశారు. తాను హాజరుకాలేనని ఇడికి ఈమెయిల్ ద్వారా కవిత లేఖను పంపారు. మరో రోజున విచారణకు హాజరు అయ్యేందుకు ఆమె సిద్దంగా ఉన్నట్లు లేఖలో వెల్లడించారు.

వారు అడిగిన పత్రాలను న్యాయవాది ద్వారా ఆమె పంపించారు. ఇడికి మరో లేఖ రాస్తూ... ఆడియో, వీడియో విచారణకైన ఆమె సిద్ధమని స్పష్టం చేశారు. ఇడి అధికారులు తన నివాసానికి వచ్చి విచారణ చేయవచ్చన్నారు. తన ప్రతినిధిగా న్యాయవాది భరత్‌ను ఇడి కార్యాలయానికి పంపారు. ఈ నేపథ్యంలోనే మరో తేదీని ఖరారు చేస్తూ ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులు జారీ చేసింది. కాగా, ఎమ్మెల్సీ కవిత, మంత్రులు కల్వ కుంట్ల తారకరామారావు, హరీశ్‌రావు, బిఆర్‌ఎస్ లీగల్ సెల్ నేతలు ఢిల్లీ నుంచి తిరిగి శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు.

# తెలంగాణకు మరో మెగా ప్రాజెక్టు - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:** తెలంగాణాకు కేంద్రం మరో మెగా ప్రాజెక్టును ప్రకటించింది. లక్షలాది మంది రైతులకు, చేనేత కార్మికులకు ఉపయోగపడే, వేలాది మంది యువతకు ఉద్యోగాలను అందించే మెగా టెక్స్‌టైల్ పార్కును తెలంగాణలో ఏర్పాటు చేస్తున్న ప్రధానమంత్రికి నరేంద్రమోడి శుక్రవారం ప్రకటించారు. ఆత్మనిర్భన్ భారత్ కార్యక్రమంలో భాగంగా టెక్స్‌టైల్ రంగంలో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపాలన్న ఉద్దేశ్యంతో ప్రధానిమంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్, అపారెల్ పార్కు పథకానికి కేంద్ర శ్రీకారం చుట్టింది. ఫార్మ్ టూ ఫైబర్: ఫైబర్ టు ఫ్యాక్టరీ: ఫ్యాక్టరీ టు ఫ్యాషన్ ఫ్యాషన్ టు ఫారిన్ అనే 5 ఎఫ్ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని రూపొదించిన ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. అందులో భాగంగా తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఈ ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు శుక్రవారం ప్రధానమంతి నరేంద్రమోడి అధికారికంగా ప్రకటించారు.

# బండి, ఈటల అరెస్టు

≫ అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తర్వాత బండి సంజయ్,ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి వాహనంలో తరలించారు. బండి సంజయ్‌ను కార్ఖానా, ఈటల రాజేందర్‌ను నాంపల్లి ఠాణాకు తరలించారు. తొలుత బండి సంజయ్ పార్టీ కార్యాలయం నుంచి గన్‌పార్క్ వరకు పాదయాత్ర చేపట్టారు. సంజయ్‌తో పాటు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆయనకు మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లేకేజీ వ్యవహారంపై త్వరగా విచారణ చేపట్టాలని ఆందోళనకు దిగారు. టిఎస్‌పీఎస్సీ లీకేజీకి కారణం ఐటీ వైఫ్యలమేనని, దీనికి బాధ్యతగా ఐటీ శాఖ మంత్రి కెటిఆర్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కుంటి సాకులు చెప్పి ఈటల రాజేందర్‌ను బర్తరఫ్ చేసిన కెసిఆర్... 30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేయడానికి ప్రధాన కారకుడైన కెటిఆర్‌ను ఎందుకు బర్తరఫ్ చేయడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీఎదుట బిజెపి కార్యకర్తలు బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు బిజెపి కార్యకర్తలను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నంలో తోపులాట జరగ్గా, ఓ కార్యకర్తల సొమ్మసిల్లి పడిపోయాడు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీలో పెద్ద తలకాలయను అరెస్టు చేయాలని పోరాటం చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, బిజెపి శ్రేణులను అరెస్టు చేయడాన్ని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కనీసం పోటీ పరీక్షలు కూడా పెట్టలేని ప్రభుత్వం, పై నుంచి బిజెపి నాయకులను అరెస్టు చేస్తూ ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక పోలీసులను ప్రయోగిస్తే బిజెపి వెనకంజు వేయదన్నారు. ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య ఎంసెట్ లీకేజీ, టిఎస్‌పిఎస్‌సి లీకేజి అన్నింట వెనుక కూడా ప్రభుత్వంలోని పెద్దల తలకాయల హస్త ఉందన్నారు.

# సిసోడియాకు మరో ఐదు రోజుల కస్టడీ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడుగా వుండి ఇడి అరెస్టు చేసిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టు మరో ఐదు రోజుల ఇడి కస్టడీ పొడిగిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. సిసోడియా కస్టడీ ముగియడంతో అంతకు ముందు ఇడి అధికారులు ఆయనను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి వారం రోజుల కస్టడీ కోరారు. దీనిపై అటు ఇడి తరపు న్యాయవాది ఇటు సిసోడియా తరపు న్యాయవాది మధ్య వాదనలు జరిగాయి. ఈడీ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ ఈ కేసులో నిందితుడుగా వున్న సిసోడియా ఇప్పటి వరకు పెద్దగా నిజాలు వెల్లడించలేదని తెలిపారు. లిక్కర్ స్కాంలో సిసోడియా నిందితుడేనని, ఇందులో ఎలాంటి అబద్దాలు లేవని, ఈ స్కాం జరుగుతున్న సమయంలో ఆయన 14 ఫోన్లను ధ్వంసం చేశారని, ఇతర సాక్ష్యాలను కూడా ధ్వంసం చేశారని ఆయన వాదించారు. ఈ క్రమం లోనే సిసోడియా ఈ మెయిల్స్, మొబైల్ ఫోన్ డాటాను పూర్తిగా విశ్లేషించాల్సి వుందని ఆయన వాదించారు. సిసోడియా మొబైల్ ఫోన్‌ను ఇప్పటికే ఎఫ్ఎస్ఎల్‌కు పం పామని ఈడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.



శుక్రవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 'డిజిటలైజింగ్ ఇండియా' కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎవిఎన్ రెడ్డి గెలుపు

## పిఆర్‌టియూ టిఎస్ అభ్యర్థిపై విజయం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ(బిజెపి) బలపరచిన అభ్యర్థి ఎవిఎన్ రెడ్డి విజయం సాధించారు. పీఆర్‌టీయూ టీఎస్ బలపరచిన అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిపై ఏవీఎన్ రెడ్డి విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యతా ఓటు కాకుండా ద్వితీయ ప్రాధాన్యత ఓటుతో గెలుపొందారు. హైదరాబాద్- మహబూబ్‌నగర్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మొదటి సారి గెలుపొందారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా వ్యక్తం అయిందని పలు ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. మొత్తం 21 మంది పోటీలో ఉన్నారు. వీరిలో మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించి బీజేపీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డికి 7505 ఓట్లు రాగా.. పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి 6584 ఓట్లు వచ్చాయి.

టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డికి 4569 ఓట్లు వచ్చాయి. హర్షవర్దన్ రెడ్డికి 1907 ఓట్లు.. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగు తున్న కాటేపల్లి జనార్ధన్‌రెడ్డికి 1236 ఓట్లు వచ్చాయి. ఎస్‌టీయూ టీఎస్‌అభ్యర్థి బి భుజంగ రావుకు 1103 ఓట్లు వచ్చాయి. మిగిలిన వారు ఎవరుకూడా 1000 ఓట్లను సాధించలేకపోయారు.

## గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న యువకుడి ఆత్మహత్య



నవీన్ కుమార్ (ఫైల్)

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 17, ప్రభాతవార్త:** ఇన్ని రోజులు కష్టపడి చదివి నప్పటికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చే పరిస్థితి లేదని జీవితం సంతృప్తి కరంగా గడవడం లేదంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఓ నిరుద్యోగ యువకుడు బలవన్మరణానికి పాల్ప డిన సంఘటన కలకలం రేపింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం...సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్‌కు చెందిన చిటికెన నవీన్ కుమార్ (30) అనే యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చిటికెన నాగ భూషణం, సుశీలకు చిన్న కుమారుడు నవీన్ కుమార్ హోటల్ మేనేజ్‌మెంట్ చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. గ్రూప్స్ కోసం కూడ ప్రిపేర్ అవుతున్నాడు. హోటల్ మేనేజ్ మెంట్ చేసిన నవీన్ కుమార్ ఉద్యోగాల కోసం ప్రయత్నించి విసిగి వేసారి పోయాడు. కష్టపడి చదివినప్పటికి ఉద్యోగం రాకపోవడంతో జీవితంపై విరక్తిచెంది ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. జీవితం సంతృప్తి కరంగా లేదని ఇంత చదివినా ఉద్యోగం దొరకడం లేదనే ఆవేదనతో సూసైడ్ నోట్ రాసి చనిపోవడం విషాదం నింపింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 123576
2nd Prize Rs.7000/- 47690
3rd Prize Rs.3500/-
04038 08814 21119 28379 30915
53727 66242 68807 82029 89951
4th Prize Rs.200/-
1676 1794 1845 3501 3769 5605 5903
6209 7578 8054
5th Prize Rs.100/-
0476 1464 2394 4122 5259 6776 7112
7996 8750 9784
6th Prize Rs.50/-
0053 1477 3211 4033 5882 7157 8985
0151 1516 3219 4153 5993 7365 8999
0239 1703 3285 4347 6050 7533 9136
0349 1946 3331 4453 6358 7641 9229
0442 1958 3338 4618 6412 7718 9234
0463 1987 3415 4627 6414 8024 9239
0809 2080 3428 4645 6422 8088 9385
0838 2218 3487 4800 6449 8216 9592
0968 2397 3563 4844 6522 8462 9701
1018 2409 3629 4995 6712 8471 9702
1059 2553 3723 5186 6813 8479
1129 2706 3810 5274 6951 8525
1138 2878 3919 5371 6987 8666
1371 2959 3944 5460 7002 8941
1429 2969 3960 5649 7024 8949

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 756341
2nd Prize Rs.7000/- 32946
3rd Prize Rs.3500/-
03385 15784 17798 24094 36181
36231 42337 47910 80012 89252
4th Prize Rs.200/-
0635 2996 4181 4305 4545 7689 7725
8107 8409 9811
5th Prize Rs.100/-
1104 1389 4116 4612 5785 7710 7797
9258 9560 9650
6th Prize Rs.50/-
0004 1202 2639 4132 6398 7823 9207
0086 1299 2805 4469 6747 7847 9324
0221 1440 2898 4505 6755 8025 9359
0476 1491 3008 4614 6852 8156 9453
0645 1499 3017 4922 7084 8295 9497
0698 1532 3027 5492 7213 8420 9501
0715 1749 3159 5618 7214 8435 9539
0890 1827 3407 5862 7228 8534 9631
0917 1998 3547 5897 7443 8643 9946
0920 2077 3577 5974 7447 8679 9957
0939 2161 3635 5993 7482 8727
1001 2218 3708 6021 7559 8835
1017 2248 3839 6059 7642 8925
1083 2298 4025 6103 7688 9088
1090 2443 4038 6326 7822 9203

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 497635
2nd Prize Rs.7000/- 85520
3rd Prize Rs.3500/-
03800 07038 27170 41954 42214
55385 62482 63362 67797 91868
4th Prize Rs.200/-
0340 1975 2438 3311 5247 5776 7745
7776 9396 9914
5th Prize Rs.100/-
0282 0658 2946 3920 4004 4833 5677
6709 8221 8817
6th Prize Rs.50/-
0168 1695 3395 5015 6620 8081 9581
0195 1857 3834 5066 6627 8256 9590
0728 1968 3954 5280 6834 8265 9664
0790 1978 3988 5379 7028 8418 9693
0951 2432 4023 5546 7081 8574 9695
0990 2594 4259 5585 7258 8607 9763
1045 2653 4271 5651 7345 8687 9803
1218 2669 4331 5783 7389 8719 9835
1257 2694 4366 5853 7524 8847 9841
1261 2747 4497 5918 7563 8887 9921
1286 2845 4579 6188 7628 8925
1291 2910 4821 6237 7781 8996
1314 2915 4828 6367 7794 9348
1439 2930 4874 6480 7905 9478
1690 2959 4878 6493 7922 9503

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 624569
2nd Prize Rs.7000/- 29582
3rd Prize Rs.3500/-
04677 23930 33392 59610 60035
66566 81679 93985 95530 97312
4th Prize Rs.200/-
0490 0551 0985 1648 3892 3912 6445
6803 7901 8509
5th Prize Rs.100/-
1177 1922 2034 2745 3073 4815 6661
6808 8309 9513
6th Prize Rs.50/-
0049 1795 3276 5073 6782 8029 9445
0051 1871 3377 5567 6826 8103 9466
0284 1886 3692 5572 6827 8168 9470
0481 1910 3785 5574 6935 8297 9522
0727 1925 3881 5622 6951 8346 9579
0748 1932 3883 5633 7140 8402 9592
0912 2195 4195 5751 7221 8702 9759
0922 2258 4197 5892 7229 8748 9928
1005 2407 4214 5919 7301 8887 9935
1294 2886 4240 5957 7309 9041 9991
1495 2912 4277 6207 7402 9092
1534 2942 4296 6479 7457 9207
1623 3025 4942 6546 7640 9228
1637 3088 4976 6595 7701 9294
1692 3147 5026 6689 8012 9303

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 328967
2nd Prize Rs.7000/- 32243
3rd Prize Rs.3500/-
01136 10845 30937 36176 39950
42405 49911 56611 82985 91618
4th Prize Rs.200/-
2006 2201 3306 4461 4890 5940 6804
7043 7781 7973
5th Prize Rs.100/-
0607 2545 3007 6604 6901 7015 7334
7753 7774 9346
6th Prize Rs.50/-
0100 1243 1957 3381 5688 7384 8649
0101 1285 2051 3448 5775 7513 8911
0305 1345 2060 3649 5776 7628 8932
0341 1371 2113 3891 6007 7676 8949
0344 1533 2192 3922 6067 7896 9143
0429 1568 2359 4094 6219 7986 9361
0440 1586 2527 4099 6224 8128 9405
0551 1601 2744 4151 6515 8180 9837
0560 1606 2950 4457 6752 8219 9841
0601 1635 2999 4799 6880 8229 9958
0608 1688 3164 5088 7019 8285
0898 1711 3264 5428 7027 8347
1025 1830 3274 5486 7124 8480
1117 1925 3297 5629 7220 8619
1138 1954 3349 5684 7228 8644

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 521683
2nd Prize Rs.7000/- 22245
3rd Prize Rs.3500/-
12185 14421 19368 58117 67239
68489 69724 72117 72707 78184
4th Prize Rs.200/-
0988 3275 4176 5104 5356 6734 6771
7631 7922 9166
5th Prize Rs.100/-
3242 3352 4395 4585 5600 6399 7579
8863 9787 9865
6th Prize Rs.50/-
0342 1566 2916 4278 5451 7749 8994
0450 1775 2976 4394 5498 7942 9164
0748 1802 3153 4436 5601 8040 9386
1041 1831 3164 4527 5670 8109 9399
1145 1907 3494 4574 6102 8122 9425
1166 2017 3591 4637 6222 8252 9561
1221 2033 3606 4649 6252 8268 9607
1262 2212 3688 4733 6452 8502 9759
1356 2267 3715 4743 6609 8609 9928
1381 2329 3845 4747 6868 8611 9929
1382 2391 3895 4790 7160 8614
1445 2489 3913 4967 7376 8662
1460 2730 4105 5040 7581 8672
1472 2845 4146 5209 7702 8697
1531 2885 4198 5413 7706 8726

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 234817
2nd Prize Rs.7000/- 75191
3rd Prize Rs.3500/-
17064 22428 37733 49018 54749
71988 73650 83283 84923 93828
4th Prize Rs.200/-
0020 0370 0409 2251 2673 2916 3203
4063 9193 9620
5th Prize Rs.100/-
1207 1688 2059 3664 4729 5172 7519
8645 9352 9672
6th Prize Rs.50/-
0124 2212 4056 5372 7032 8205 9477
0149 2226 4141 5465 7058 8220 9499
0295 2413 4343 5624 7209 8229 9542
0666 2524 4403 5628 7344 8275 9570
0767 2601 4406 5717 7552 8312 9647
0794 2634 4448 5718 7564 8313 9684
0940 2639 4452 5744 7596 8384 9703
1020 2640 4486 5787 7612 8537 9774
1357 2937 4544 5935 7620 8930 9866
1649 3253 4625 6649 7854 9048 9997
1717 3503 4668 6659 7859 9117
1843 3660 4891 6799 7941 9172
2048 3687 5085 6817 8007 9238
2063 3941 5234 6864 8044 9306
2153 3961 5329 7016 8084 9347

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 439582
2nd Prize Rs.7000/- 77344
3rd Prize Rs.3500/-
08853 13387 14692 18972 38421
55441 69971 83656 96464 98272
4th Prize Rs.200/-
0446 1065 2121 2487 5352 6137 6597
7845 7954 9673
5th Prize Rs.100/-
0530 1761 3099 3394 3448 3704 4942
5151 8600 9554
6th Prize Rs.50/-
0311 1228 2391 4184 6393 7614 8873
0397 1355 2415 4467 6518 7640 8883
0416 1393 2428 4487 6587 7712 8904
0435 1427 2623 4514 6596 7864 8950
0454 1522 2625 4836 6620 7912 9139
0568 1611 2723 4844 6761 7998 9270
0701 1616 2981 4926 6898 8019 9298
0800 1645 3009 4966 6954 8112 9442
0834 1682 3176 5506 7017 8123 9708
0965 1696 3182 5554 7153 8136 9904
1027 1714 3208 5737 7340 8192
1028 1759 3540 5844 7367 8261
1126 1771 3601 5979 7477 8464
1146 2045 3676 6286 7499 8590
1163 2214 3678 6362 7588 8593

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 875974
2nd Prize Rs.7000/- 39196
3rd Prize Rs.3500/-
03289 06626 08368 18215 32455
33735 34715 43676 57923 97907
4th Prize Rs.200/-
0473 0874 2453 4060 5753 6428 6933
7683 8108 8563
5th Prize Rs.100/-
0801 1101 1681 1821 6888 7191 8453
8544 9597 9974
6th Prize Rs.50/-
0008 1159 2531 4366 6312 7427 8929
0095 1264 2574 4458 6357 7484 8971
0198 1329 2615 4533 6450 7532 9101
0467 1397 2746 4660 6492 7562 9352
0536 1541 2806 4674 6694 7625 9379
0717 1744 2812 4742 6714 7866 9396
0718 1830 2912 5102 6760 8011 9479
0744 1977 3238 5453 6910 8044 9556
0827 2063 3408 5769 6962 8113 9600
0850 2185 3718 5850 6976 8666 9928
0855 2351 3755 5898 7122 8667
1094 2376 3843 5931 7133 8703
1099 2394 4098 6147 7136 8774
1108 2408 4121 6250 7237 8834
1142 2460 4356 6296 7261 8865

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 147396
2nd Prize Rs.7000/- 84753
3rd Prize Rs.3500/-
02265 06346 20701 21023 32000
33691 33987 56545 59827 91327
4th Prize Rs.200/-
0054 0162 4273 5071 5620 5696 6084
7783 9312 9464
5th Prize Rs.100/-
0062 0127 1316 2642 4631 5230 5533
5545 7689 9695
6th Prize Rs.50/-
0084 2625 3639 4540 6008 7455 9157
0398 2731 3719 4756 6087 7469 9214
0469 2750 3728 4889 6106 7650 9235
1043 2791 3732 4946 6347 7740 9521
1073 2829 3942 4960 6453 7856 9572
1080 2901 4008 4988 6459 7858 9619
1195 2963 4133 5024 6498 7942 9710
1595 2970 4173 5051 6589 7956 9772
1730 3110 4209 5108 6713 7968 9802
1746 3158 4249 5217 6975 8113 9917
2123 3257 4278 5390 6989 8212
2352 3325 4292 5694 7021 8255
2360 3333 4332 5735 7173 8390
2467 3375 4360 5933 7233 8467
2485 3509 4446 5935 7251 8567

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 546723
2nd Prize Rs.7000/- 13639
3rd Prize Rs.3500/-
24283 24535 35641 47923 53796
61344 74980 84536 85642 95603
4th Prize Rs.200/-
0254 3067 4503 4954 5075 6744 7991
8218 8876 9981
5th Prize Rs.100/-
0275 1317 1680 2297 3319 6521 7696
8666 9022 9767
6th Prize Rs.50/-
0039 1349 2357 3427 5818 7633 8787
0311 1371 2366 3569 6081 7657 8839
0314 1542 2394 3613 6304 7763 9113
0361 1609 2400 3627 6353 7933 9186
0420 1646 2423 3881 6546 7970 9413
0450 1751 2501 3913 6625 8004 9554
0635 1772 2564 4006 6844 8096 9722
0720 1831 2696 4063 6898 8131 9813
0879 1852 2828 4107 6900 8185 9889
0906 1916 2882 4254 6994 8334 9949
1092 1950 3049 4602 7304 8459
1117 2050 3059 4706 7322 8574
1170 2141 3086 5318 7337 8593
1186 2147 3207 5493 7339 8657
1236 2286 3414 5578 7406 8757

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 389442
2nd Prize Rs.7000/- 69469
3rd Prize Rs.3500/-
14646 17564 23696 35867 44984
59708 64032 73540 83515 94645
4th Prize Rs.200/-
0988 1053 1460 1640 3113 3426 4014
5528 5739 6461
5th Prize Rs.100/-
1553 2999 3554 4103 4234 5105 5984
6352 7067 7866
6th Prize Rs.50/-
0090 1276 3167 4845 6412 7373 9133
0173 1279 3235 4998 6425 7434 9243
0257 1342 3483 5043 6437 7491 9318
0420 1533 3541 5320 6723 7568 9346
0456 1812 3579 5440 6747 7751 9509
0527 1851 3650 5470 6845 7761 9560
0734 1899 3704 5638 6853 7955 9562
0771 1933 3965 5672 6854 8043 9586
0825 2380 4035 5793 6873 8187 9833
0841 2398 4045 5939 6895 8193 9928
0934 2455 4077 5968 6979 8366
1022 2616 4263 6087 7012 8414
1208 2650 4425 6094 7047 8432
1214 2852 4776 6111 7123 8848
1234 3087 4792 6195 7282 8981

# కాళేశ్వరం జాతీయ హోదాపై కేంద్రం తప్పుడు ప్రచారం

## మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహంతో ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి17:** కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలు పంపలేదని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారంపై రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో కేంద్రం చేసిన ప్రకటనపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం చేస్తున్న ప్రచారం అవాస్తవమని మంత్రి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. రాజకీయ కక్షతోనే తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వలేదని మండిపడ్డారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోని రెండు ప్రాజెక్టులకు మాత్రం జాతీయహోదా ఇస్తారని తెలిపారు.

రాష్ట్ర ప్రాజెక్టు లకు జాతీయ హోదా విషయంలో కేంద్రం వివక్షను ఎండగడుతూ హరీశ్‌రావు వరుస ట్వీట్లు చేశారు. ఈ ట్వీట్లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చేసిన విజ్ఞప్తులను కూడా హరీశ్‌రావు జతపరిచారు.

# ఎన్నికలు రద్దు

≫బోర్డుల నామి నేటెడ్ సభ్యులు రక్షణ శాఖకు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించి బోర్డు ఎన్నిక లను వాయిదా వేసినట్లు స్పష్టం అవుతుంది. అదే విధంగా గ్రేటర్ నడి బొడ్డులో ఉన్న సికింద్రా బాద్ కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ప్రక్రియ కొనసాగుతుండగా బోర్డు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ కంటోన్మెంట్ వికాస్ మంచ్ సంస్థ ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నోటిఫికేషన్‌పై ఈ నెల 23న జరగనుంది. అదే విధంగా రక్షణ కంటో న్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రక్షణ శాఖ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు మినహా యించి స్థానిక బోర్డు ఎన్నికల్లో ఓట్లను తొలగించ డంతో రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం చేస్తూ రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్‌షాకు లేఖ పంపారు. ఈ కారణాలతో కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

**కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల వాయిదాతో నిరాశ చెందుతున్న నేతలు ..**

ఏప్రిల్ 30న కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరుగుతున్నట్లు, అందుకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 8 వార్డులలో వివిధ పార్టీ నేతలు ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధించేందుకు వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటర్లను తమవైపు రాబట్టుకునేందుకు గత నెల 17వ తేదీన ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటికి ఆశావహులు పాదయాత్రలు నిర్వహించడం ప్రజా సమస్యలపై స్పందించడంతో పాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్న తరుణంలో కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు శుక్రవారం రక్షణ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయా వార్డుల నేతలు నిరాశకు గురైయ్యారు.

# అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

## సిబిఐ కఠిన చర్యలు తీసుకోకుండా నివారించలేమని స్పష్టీకరణ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తనపై సిబిఐ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని కడప ఎం పి అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ విషయంలో తాము సిబిఐకి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమ ని హైకోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అనుమానితుడుగా వున్న అవినాష్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు మూడు సార్లు విచారించడం తె లిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తుందని వార్తలు రావడంతో దీనిపై అవినాష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించా రు. తనను సిబిఐ వేధిస్తుందని, వివేకా హత్య కేసులో పనికిమాలిన ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తోందని, తనను అరెస్టు చేసే ప్రమాదం వుందని, దీనిని వెం టనే నివారించాల ని కోరుతూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ పిటిషన్ దాఖలవగా ఇది శుక్రవారం నాడు విచారణకు వ చ్చింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అవినాష్‌పై కఠిన చర్యలు తీసుకోకుండా తాము సిబిఐని ఆదేశంచలేమని, ఇదే సమయంలో సిబిఐ తదుపరి విచారణపైనా స్టే ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. వివేకా హత్య కేసులో సిబిఐ తన విచా రణను కొనసాగించవచ్చని హైకోర్టు పేర్కొంది. విచారణ సమయంలో ఒక న్యాయవాదిని అనుమతించాలన్న అవినాష్ రెడ్డి పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. అవినాష్ రెడ్డి విచారణ పారదర్శకం గా జరగాలని, ఆడియో, వీడియో రికార్డింగ్ జరగాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అవినాష్ రెడ్డి కనిపించేలా న్యాయవాదిని దూరం నుంచి చూసే విధంగా అనుమతించాలని సిబిఐకి హైకోర్టు సూచించింది.

## వారం - వర్జ్యం

**18-3-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
ఏకాదశి ఉ.08-26; త.ద్వాదశి తె.06-00
శ్రవణం రా.10-25
వర్జ్యం రా.02-08 ల 03-37
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్మహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సామాన్య ధన లాభం.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** దంపతుల మధ్య మనస్ప ర్థలకు అవకాశం. ఓర్పు అవసరం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవు తారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్న పనులు పూర్తి చేయలేరు.

**వృశ్చికం:** ఆకస్మిక ధన లాభం. స్త్రీలకు ఉత్సా హంగా గడుస్తుంది.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెరుగు తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**మీనం:** రుణాలు చేస్తారు. కుటుంబ సభ్యుల మధ్య వ్యతిరేకతలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# బంజారాహిల్స్ సౌంద్‌లో కొత్త కలెక్షన్

### ప్రారంభించిన ఆనం మీర్జా, యుకె హైకమిషనర్ గరేత్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లో సౌంద్ కలెక్షన్స్‌లో స్ప్రింగ్ సమ్మర్-2023 ప్రారంభమైంది. ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా సోదరి ఆనం మీర్జా తెలంగాణ, ఆంధ్ర యుకె హై కమిషనర్ గరేత్‌తో కలిసి ఈ స్ప్రింగ్ సమ్మర్ నూతన కలెక్షన్స్‌ను ఆవిష్కరించారు. దీనికి సంబంధించి శుక్రవారం ఒక ప్రకటనలో మన కళాత్మక వారసత్వాన్ని ప్రతిబించే ప్రింట్ స్టోరీస్ నుండి స్ఫూర్తి పొందిన లగ్జరీ రోజువారీ దుస్తుల వరకూ అందుబాటులో ఉంచినట్లు స్టోర్ నిర్వాహకులు వైభవ్ షరీఫ్, నిరాలి వెల్లడించారు. సంప్రదాయాలు, ఆధునికత యొక్క సంపూర్ణ కలయికతో ఏర్పాటు చేసిన సౌంద్ బ్రాండ్‌కు హైదరాబాద్‌లో ఇది 24వ స్టోర్‌గా పేర్కొన్నారు. మహిళల దుస్తుల కోసం ఇది ఒక గమ్యస్థానంగా ఉంటుందన్నారు. ఈ స్టోర్‌లో కుర్తా సెట్లు, తునిక్స్, దుస్తులు, చీరలు, లహెంగాస్ వంటి అనేక రకాల సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. సమకాలీన, ప్రపంచ బ్రాండ్‌లను దృష్టిలో ఉంచుకుని ఆధునిక రెట్రో విధానాన్ని కలిగి ఉందని చెప్పారు. సరికొత్త వేసవి సేకరణ అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.

# స్వప్నలోక్ అగ్నిప్రమాదంలో ఊపిరిఆడక ఆరుగురు మృతి

### కొనసాగుతున్న సహాయక చర్యలు
### అగ్నిప్రమాదాలు జరుగుతున్నా
### అప్రమత్తం కాని అధికారయంత్రాంగం
### మృతుల కుటుంబాలకు 5 లక్షల
### ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సిఎం

**హైదరాబాద్ (బేగంపేట), మార్చి 17, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పరిధిలోని స్వప్నలోక్ కాంప్లెక్సులో గురువారంరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు యుక్తవయస్కులు ప్రాణాలు కోల్పోగా మరికొందరు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అగ్నిప్రమాద స్థలం వద్ద సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. అగ్నిప్రమాదం గురించి తెలియగానే అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు, ప్రత్యేక బృందాలు సకాలంలో స్పందించడంతోపాటు ఫోం మేనేజ్‌మెంట్ వల్ల భారీ నష్టతీవ్రతను తగ్గించాయని చెప్పవచ్చు. అయినప్పటికీ ఈ ప్రమాదంలో ఆరుగురు మృత్యువాత పడటంతోపాటు ఆస్తినష్టం మాత్రం జరిగింది. దట్టంగా అలముకున్న పొగ కారణంగా పలువురు తీవ్రఅస్వస్థతకు గురయ్యారు. వారిలో ఆరుగురిని భవనంలోని ఓ ఫ్లోర్‌లోని గదిలో అపస్మారక స్థితిలో గుర్తించిన అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఆ ఆరుగురు ప్రాణాలు విడిచారు. స్వప్నలోక్ కాంప్లెక్సులో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ప్రాంతం నిత్యం ఎంతో రద్దీగా ఉండే ప్రాంతం. ఎనిమిది అంతస్థులు కలిగిన ఈ భవనంలో ఏడో అంతస్థులో గురువారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. ఆ తర్వాత ఆ అగ్నికీలలు నాలుగు, అయిదో అంతస్థుల వరకు వ్యాపించాయి. ఈ కాంప్లెక్సులో ఎక్కువగా వస్త్ర దుకాణాలతోపాటు కంప్యూటర్ ఇనిస్టిట్యూట్లు, కాల్‌సెంటర్లు, ఇతర





ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు ఉన్నాయి.

**మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ముఖ్యమంత్రి**

అగ్నిప్రమాదంపై పట్ల ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం జరగడంతోపాటు పలువురు గాయపడటం పట్ల సీఎం విచారం వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరణించిన వారికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్సను అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా హోంమంత్రి మహమూద్‌ఆలీ, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ఊపిరిఆడక ఆరుగురు మృత్యువాత..**

ఈ ప్రమాదంలో చిక్కుకున్న ఆరుమంది దట్టమైన పొగపీల్చి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వారిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు మృతి చెందినట్లు గాంధీ వైద్యులు ప్రకటించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు.. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపానికి చెందిన శ్రావణి, నర్సంపేట మండలం చంద్రయ్యపల్లికి చెందిన ఉప్పల శివ, దుగ్గొండి మండలం మగ్రిపల్లి గ్రామానికి చెందిన వంగ వెన్నెల, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన త్రివేణి (22), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన అమరాజు ప్రశాంత్ (23), గూడూరు మండలం మట్టెవాడ గ్రామ శివారు సురేష్‌నగర్‌కు చెందిన ప్రమీల. వీరంతా దట్టమైన పొగ పీల్చడం వల్ల మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించరు. వీరంతా కాల్ సెంటర్ బిఎమ్-5 కార్యాలయంలో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**పరిస్థితిని సమీక్షించిన మంత్రులు తలసాని, మహమూద్‌అలీ, మేయర్ విజయలక్ష్మి**

ప్రమాద స్థలాన్ని గురువారంరాత్రి మంత్రులు మహమూద్ ఆలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్, బేగంపేట, రాంగోపాల్‌పేట కార్పొరేటర్లు టి.మహేశ్వరి శ్రీహరి, చీరె సుచిత్రా శ్రీకాంత్ సందర్శించి పరిస్థి తులను సమీక్షించారు. కలెక్టర్ అమోయ్‌కుమార్ సహాయక చర్యలను పరిశీలించారు. అగ్ని ప్రమాద ఘటనపై మహంకాళీ పోలీసులు కేసు నమోదు చేసారు.





# బండి సంజయ్ రాజకీయ అజ్ఞాని

### టిఎస్‌పిఎస్సీ వ్యవహారంలో సంజయ్ వ్యాఖ్యలపై
### మంత్రి కెటిఆర్ మండిపాటు
### గుజరాత్‌లో 13 సార్లు ప్రశ్నపత్రం లీక్ అయింది
### ప్రధాని మోడీని రాజీనామా అడిగే దమ్ము సంజయ్‌కి ఉందా?
### నిరుద్యోగ యువకుల ప్రయోజనాలు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బండి సంజయ్ తెలివిలేని దద్దమ్మ అని మరోసారి రుజువు అయిందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. టిఎస్‌పిఎస్‌సి అనేది రాజ్యాంగబద్దంగా ఏర్పడిన స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అన్నారు. అందులో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం పరిమితమనే కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్న బండి సంజయ్ మహా అజ్ఞాని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేశారు. ప్రభుత్వ వ్యవస్థల పనితీరు, వాటి పరిధుల గురించి అవగాహన లేకుండా, బండి సంజయ్ ఎంపి ఎలా అయ్యాడో అర్ధం కావడం లేదన్నారు. రాజ్యాంగబద్దంగా ఏర్పడిన వ్యవస్థలు, ప్రభుత్వ శాఖలపై కనీసం పరిజ్ఞానం, వాటి మధ్య ఉన్న తేడా తెలవకుండా స్వార్థ రాజకీయ ప్రయోజనాలే పరమావధి దిగజారుడు వాదనలు చేస్తున్నారని మండిపడ్డారు. భూరికార్డులనప్రక్షాళన సమర్థ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ధరణిపై కూడా అర్ధరహితమైన ఆరోపణలు చేయడం బండి సంజయ్ దగుల్బాజీ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బోడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్లు ధరణి పోర్టల్, టిఎస్‌పిఎస్సీ అంశంతో ముడిపెట్టి తనపై అసత్యమైన ఆరోపణలు చేయడం సహించబోనని హెచ్చరించారు. గతంలో ఇంటర్ పరీక్షలపై కూడా ఇలాంటి అర్ధరహితమైన ఆరోపణలు చేయడం, సహించబోనని హెచ్చరించారు. గతంలో ఇంటర్ పరీక్షలపై కూడా ఇలంటి అర్ధరహితమైన, నిరాధారమైన ఆరోపణలు చేసిన బండి సంజయ్ ప్రజాక్షేత్రంలో అబాసుపాలై, పరువునష్టం కేసు ఎదుర్కొంటున్నారన్నారు. అయినా బండి సంజయ్‌కి బుద్ధి రాలేదని, ఈ సారి కూడా తనకు సంబందం లేని పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహారంలో అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశ్యంతో బండి సంజయ్ సంజయ్ చేస్తున్న ఈ కుట్రలకు రానున్న రోజుల్లో క్రిమినల్ కేసులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

బిజెపి పాలిస్తున్న అనేక రాష్ట్రాల్లో వరుసగా ఉద్యోగ నియామక ప్రక్రియలో ప్రశ్నాపత్రాలు లీకైన సందర్భాలు వందల్లో ఉన్నాయని కెటిఆర్ అన్నారు. బిజెపి ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లో ఇప్పటిదాకా దాదాపు వందకుపైన సందర్భాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీలు జరిగాయన్నారు. ఇందులో బిజెపి నేతలే ప్రధాన నేతలే ప్రధాన సూత్రదారులుగా ఉన్నట్లు తేలిందన్నారు. ప్రధానమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్ రాష్ట్రంలో ఎనిమది సంవత్సరాలలో 13 సార్లు జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీలపైన ప్రధానమంత్రి మోడిని బాధ్యున్ని చేసి ఆయన రాజీనామానుడిమాండ్ చేయాలని సవాల్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో క్వశ్చన్ పేపర్లు లీకైతే తిరిగి పరీక్షలు నర్విహించిన దాఖలాలు ఉన్నాయన్నారు. అక్కడ పేపర్లు లీకైనప్పుడు మంత్రిని కానీ, అక్కడ ముఖ్యమంత్రిని కానీ, ఏనాడు బిజెపి బాధ్యుతలను చేయలేదన్నారు. స్వయంగా బిజెపి నాయకులే కీలక సూత్రదారులుగా ఉన్న మద్యప్రదేశ్ వ్యాపం ఉద్యోగాల కుంభకోణంలోనూ బిజెపి ఎలా వ్యవహరించిందో దేశం మొత్తానికి తెలుసునన్నారు. బిజెపి ప్రభుత్వాల హయాంలో జరిగిన ఒకలా, ఇతర పార్టీలు ప్రాతినిధ్యం వహించే రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలను నిందిస్తూ మరొలా వ్యవహరించడం బిజెపి డబుల్ స్టాండర్డ్స్‌కు నిదర్శనం అన్నారు.

ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లపై కోటి ఆశలతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతుంటే, వారిని పరీక్షలు పక్కన పడేసి తనతో కలిసి రావాలనన్న దగుల్బాజీ నాయకుడు బండి సంజయ్‌కి అసలు యువత గురించిమాట్లాడే అర్హత లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని యువకులు, విద్యార్థులు టిఎస్‌పస్సీ ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే మా ప్రభుత్వం ఇచ్చిన హామి కన్నా రెండింతులకు పైగా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగ యువత పట్ల తన నిబద్దతను చాటకున్నదన్నారు. తెలంగాణ యువతకే 95శాతం ఉద్యోగాలు దక్కాలన్న సమున్నతమైన ఆవయంతో ప్రభుత్వ దేశంలో ఎక్కడా లేని విధంగ కొత్త జోనల్ వ్యవస్థను తీసుకుని వచ్చిందన్నారు. ఒక వ్యక్తి వలన జరిగిన దురదృష్టకరమైన సంఘటన బాధకరం అన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ఒకన ఆరోపణ లేకుండా వేలాది ఉద్యోగాలు భర్తీ చేసిన మన పబ్లిక్ సర్వీస్ కమిషన్ యుపిఎస్సీతో పాటు అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉద్యోగాల నియామక ప్రక్రియలో ఒక్క నిరుద్యోగికి కూడాఅన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని భరోసా ఇస్తున్నామని అన్నారు. అయితే ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులిమి పబ్బం గుడుపుకోవాలనుకుంటున్న కుటిల రాజకీయ పార్టీల అసలు నైజాన్ని, మొసలి కన్నీరుని గుర్తించి చైతన్యంతో పాటు వ్యవహరించాలని విద్యార్థులకు, యువతకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా అవసరమైన కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలని, ఇందుకు సంబంధించి అన్ని రకాల సహాయ సహకారాలనున ప్రభుత్వం నుంచి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్ర యువత ప్రయోజనాలు కాపాడటం కోసం అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తుందని, వారిపట్ల తమ నిబద్దతను గుర్తించాలన్నారు.

# దావణగెరెకు కొత్త ఆర్టీసి సర్వీసు

### ప్రారంభించిన సంస్థ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రయాణీకుల సౌకర్యార్థం కర్నాటకలోని దావణగెరెకు ఆర్టీసీ కొత్త సర్వీసును ఏర్పాటు చేసింది. ఈ సూపర్ లగ్జరీ సర్వీసుకు హైదరాబాద్‌లో శుక్రవారం సంస్థ ఎండి సజ్జనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతరాష్ట్ర సర్వీసులకు ఆదరణ పెరుగుతోందన్నారు. ప్రయాణీకులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కాగా హైదరాబాద్‌లోని మియాపూర్ నుండి దావణగెరెకు ఈ సర్వీసు ప్రతీ రోజూ సాయంత్రం 6 గంటలకు బయలుదేరుతుంది. ఈ కొత్త సర్వీసు మియాపూర్‌లో ప్రారంభమై కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, మహబూబ్‌నగర్, రాయచూరు, సిందనూరు, గంగావతి మీదుగా వెళుతుంది. మియాపూర్ నుండి దావణగెరెకు 872 రూపాయలు, ఎంజీబీఎస్ నుండి 840 రూపాయలు చార్జీగా నిర్ణయించింది.

# తెలంగాణకు మెగా టెక్స్‌టైల్ పార్క్

### ట్విట్టర్‌లో ప్రధాని మోడీ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రానికి మెగా టెక్స్‌టైల్ పార్క్ మంజూరు చేసినట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు. దేశంలో కొత్తగా ఏడు మెగా టెక్స్ టైల్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ట్విట్ చేస్తూ ప్రకటించారు. పీఎం మిత్ర పేరుతో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో మెగా టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. వీటి ఏర్పాటుతో పెద్ద మొత్తంలో పెట్టుబడులు వస్తాయని, లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పార్కుల ఏర్పాటుకు మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్‌కు గొప్ప ఉదాహరణ అవుతుందని తెలిపారు. 5ఎఫ్ (ఫార్మా, ఫైబర్, ఫ్యాక్టరీ, ఫ్యాన్, ఫారిన్) దృష్టితో టెక్స్ టైల్స్ రంగాన్ని బలోపేతం చేస్తాయని ప్రధాని మోదీ ట్విట్ చేశారు.

# పార్లమెంటు ఉభయసభలు 20కి వాయిదా



**న్యూఢిల్లీ, మార్చి 17:** లండన్‌లో భారత్‌పై రాహుల్‌గాంధీ కించపరిచే వ్యాఖ్యలుచేసారని, పార్లమెంటుసాక్షిగా రాహుల్ క్షమాపణలు చెప్పాలని అధికారపక్ష సభ్యులు చేసిన డిమాండ్‌లతో మరోపక్క విపక్ష నేతల ఆదాని హిండెన్‌బర్గ్ వివాదంపై జెపిసి డిమాండ్‌తోను ఉభయసభలు అట్టుడికిపోయాయి. అధికార విపక్ష సభ్యుల మధ్య జరిగిన వాదోపవాదాల న ఏపత్యంలో ఉభయసభలు సోమవారానికి వాయిదాపడ్డాయి. ప్రజాస్వామ్యంపై రాహుల్‌చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని, భారత సార్వభౌమత్వాన్ని విదేశాల్లో కించపరిచారంటూ అధికార బిజెపిసభ్యులు ధ్వజమెత్తారు. అదేస్థాయిలో విపక్ష సభ్యులు ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుజరిపించాలని పట్టుబట్టాయి. రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్షాలు తేగేసి చెప్పిఆయి. రాజ్యసభా కార్యకలాపాలుప్రారంబించిన వెంటనే ఛైర్మన్ జగదీప్‌ధంకర్‌మాట్లాడుతూ తనకు 11 వాయిదా తీర్మానంనోటీసులు అందాయని వాటిని అనుమతించడంలేదని ప్రకటించారు. విపక్షనేత మల్లిఖార్జున్ మాట్లాడేందుకు యత్నించినా సభా ఛైర్మన్‌అనుమతించలేదు. బడ్జెట్ సమావేశాలు రెండో విడతప్రారంభం అయినప్పటినుంచి రాజ్యసభా కార్యకలాపాలు సజావుగా సాగేలుద. విపక్ష ఎంపిలు నీరజ్ డాంగి, అఃలేష్‌ప్రసాద్‌సింగ్; కుమార్ కేట్కర్; సయ్యద్‌నసీర్ హుస్సేన్, అమీ యాజ్ఞిక్, సందోష్‌కుమార్‌లు వాయిదా తీర్మానానికి నోటీసులు ఇచ్చి జెపిసి దర్యాప్తుకు డిమాండ్‌చేసారు. అలాగు రంజీత్ రంజన్, కెసి వేణుగోపాల్; సంజయ్‌సింగ్, ప్రమోద్ తివారిలు కూడా ఆదానిగ్రూప్ బిజినెస్‌పై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధాసక్తులు ఏమిటని వివరించాలని కోరారు.

# ఐడిబిఐ ప్రైవేటీకరణ వాయిదా లేదు

### ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి పాండే

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రంగానికి చెందిన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) ప్రైవేటీకరణ ప్రక్రియ వాయిదా వేయడం జరగదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి తుహిన్ కాంత పాండే స్పష్టం చేశారు. ఐడీబీఐ ప్రైవేటీకరణ వాయిదా పడిందని జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు రూ.50లక్షల నష్టపరిహారాన్ని అందించాలి

### మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** స్వప్నలోక్ కాంప్లెక్ మంటల్లో అసువులుబాసిన మృతుల కుటఉంబాలకు రూ. 50లక్షల నష్టపరిహారాన్ని అందించాలని యువజన కాంగ్రెస్ జాతీయప్రధాన కార్యదర్శి ఎం. అనీల్‌కుమార్ యాదవ్, సికింద్రాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్‌చేశారు. శుక్రవారం మహిళా కాంగ్రెస్ సికింద్రాబాద్ అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రమాదేవి, కృష్ణారెడ్డి, అనీత, జిలానిలతో కలిసి మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆందోళన చేపట్టారు. మృతి చెందిన ఆరుగురిలో నలుగురు మహిళలు కావడం వారందరూ కూడా 23సంవత్సరాలోపు ఉడడం చాలా బాధాకరమని అన్నారు. మృతి చెందిన వారందరు రెండున్నర లక్షలు వెచ్చించి ఉద్యోగంలో చేరారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి రూ. 3లక్షలు ఇస్తామనడం మంచిది కాదని, ఒక్కో కుటుంబానికి రూ. 50లక్షలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో తరచుగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఫైర్‌సేఫ్టీ ఉన్నప్పటికీ వాడుకలో లేకఎపోవడంతో చోటుచేసుకుందన్నారు. అధికారులు సరైన నిర్వహణ చేపట్టని కాంప్లెక్స్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని త్రివేణి మృతితో సుర్దేపల్లిలో తీవ్ర విషాదం

### మనవరాలి మరణంతో నాయనమ్మ నర్సమ్మ రోదన

**నేలకొండపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటూ సొంత కాళ్ళ మీద నిలబడిందన్న ఆశతో ఉన్న తల్లిదండ్రులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని త్రివేణి మృతి కంటనీరు నింపింది. అగ్నిప్రమాదంలో కూతురు త్రివేణి మృతి చెందిందన్న సమాచారం తల్లిదండ్రులకు తీరని మనోవేదననే మిగిల్చింది. ఏడాదిలో కూతురుకు పెళ్ళి చేయాలనుకున్న ఆతల్లిదండ్రులకు తీరని భాదని కల్గించింది. ఎంతో భవిష్యత్ ఉన్న త్రివేణి అర్ధాంతరంగా మృతి చెందడంతో శుక్రవారం సుర్దేపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. త్రివేణి మృతిని తల్చుకుని గ్రామస్తులు కన్నీటి పర్యంతమైనారు. ఇందుకు సంభందించి మృతురాలి బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లి గ్రామంకు చెందిన ఆటోడ్రైవర్ కుంచెం రామారావు, రమణమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దమ్మాయి త్రివేణి (22) బిటెక్ పూర్తి అవ్వడంతో గత ఆరు నెలల క్రితం హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిగా పని చేస్తోంది. తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారైనప్పటికి ఇద్దరు ఆడపిల్లలను కష్టపడి చదివించారు.

హైదరాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో త్రివేణి అద్దెకు ఉంటూ ప్రతి రోజు ఆఫీసుకు వెళ్ళి వస్తుంటుంది. అయితే, గత గురువారం స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో అపార్ట్‌మెంట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో మృతి చెందిన ఆరుగురిలో సుర్దేపల్లి గ్రామంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని త్రివేణి ఒకరు. తమ కుమార్తె త్రివేణి మృతి చెందిందన్న సమాచారంతో తల్లిదండ్రులు రామారావు, రమణమ్మ బోరున విలపించారు. ఎన్నో కష్టాలు పడి తమ కూతురిని ఉన్నత చదువులు చదివించామని, ఉద్యోగం చేస్తూ ఆనందంగా ఉన్న సమయంలో ఇలా జరగటంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు.

పెళ్లి చేస్తామంటే మరొక ఏడాది తర్వాత చేసుకుంటానని చెప్పిన త్రివేణి అర్ధాంతరంగా మృతి చెందంతో నాయనమ్మ నర్సమ్మ గుండెలు అవిసేలా రోధిసో ంది. తమ కళ్ళ ముందే ఎదిగిన త్రివేణి ఎన్నో కలలతో హైదరాబాద్‌కు వెళ్ళి మృత్యువాత పడటంతో సుర్దేపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# ఇజ్రాయెల్‌లో కొవిడ్ కొత్తవేరియంట్

### ఎయిర్‌పోర్టులోనే ఇద్దరు గుర్తింపు



**జెరూసలెం, మార్చి 17:** ఇజ్రాయిల్‌లో కొత్త కొవిడ్ వేరియంట్‌ను గుర్తిం చారు. రోగులను ఆర్టీపిసిఆర్ పరీక్షలు చేయించిన తర్వాత బెన్ గుఇయాన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్టులో రెండు కేసులను పాజిటివ్ గా గుర్తించినట్లు ప్రకటించారు. గుర్తుతెలియని కొవిడ్ వేరియంట్లు ఉన్నట్లు పరీక్షల్లో తేలిందన్నారు. బిఎ1(ఒమిక్రాన్) బిఎ2 వేరియంట్లు మిశ్రమంగా ఈ వేరియంట్‌కనిపిస్తున్నట్లు ఇజ్రాయిల్ ఆరోగ్యశాఖ ప్రకటించింది. జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు వీరికి ఉన్నట్లు వారు చెప్పారని ఆరోగ్యశాఖ గుర్తించింది. వీరిద్దరూ కూడా 30 ఏళ్లలోపువారేనని తేలింది. ఇజ్రాయిల్ కొవిడ్‌చీఫ్‌ప్రొఫెసర్ సాల్మన్ జర్కా మాట్లాడుతూ ఈ రెండు వైరస్‌లు మిళితం అయితే ఎలా ఉంటుందో ప్రస్తుతం ఈ ఇద్దరిలోను అలాంటి వేరియంట్ ఉందని తెలిపారు. ఇజ్రాయిల్‌లో కొరోనా కేసులు తగ్గుతున్న తరుణంలో అకస్మాత్తుగా రెండు కేసులు బయటపడటంతో మళ్లీ ఆందోళన మొదలయింది. బిఎ2 వైరస్ కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్యశాఖసైతం ప్రకటించింది. ప్రధాని నఫ్తాలీ బెన్నెట్‌తో దేశ ఆరోగ్యమంత్రి నిట్‌జన్ హోరోవిట్జ్ భేటీ అయి కేసుల ఉధృతిపై సమీక్ష నిర్వహించారు. ఈ వారంలోనే 6310 పాజిటివ్‌కేసులు వచ్చాయి. 335 మంది రోగులపరిస్థితి విషమంగా ఉంది. 151 మందికి శ్వాసకోశ ఇబ్బందులున్నట్లు ఆరోగ్యశాఖ ప్రకటన విడుదలచేసింది.

# మీడియా, ప్రభుత్వం మధ్య సంబంధాల బలోపేతానికే వార్తాలాప్

### అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతిపాటిల్
### వార్తాలాప్ పేరుతో పిఐబి ఆధ్వర్యంలో మీడియా వర్క్‌షాప్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 17, ప్రభాతవార్త:** మీడియా, ప్రభుత్వం మధ్య సంబంధాలను బలోపేతం చేయటమే వార్తాలాప్ ప్రధాన ధ్యేయ మని పీఐబీ అదనపు డైరెక్టర్ శ్రుతి పాటిల్ తెలిపారు. శుక్రవారం కవాడిగూడలోని పీఐబీ కార్యాలయంలో వార్తాలాప్ పేరుతో ఒక్కరోజు మీడియా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మీడియా ద్వారా సమాచారం చేరవేసే మార్గాన్వేషణ కోసమే ఈ వర్క్‌షాప్ నిర్వహిచటం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల సమాచారం ప్రజలకు చేరాలంటే ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం అయిన మీడియాకు ముందుగా వాటి గురించి పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.



వార్తాలాప్ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న శ్రుతి పాటిల్

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఇన్‌ఫర్‌మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ప్రాజెక్ట్ మేనేజర్లు ఎం. జగదీష్, తయ్యబ్ నౌషాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్ భద్రత కోసం మనం సైబర్ శుభ్రత పాటించాలని సూచించారు. ఇంటర్‌నెట్‌లో ఏ ఒక్కరూ తాము సురక్షితమని భావించకూడదని అన్నారు. సమాచార చౌర్యానికి సంబంధించి ప్రతి వంద ఉందతాలలో 95 వరకు మానవ తప్పిదాల వల్లనే సంభవిస్తున్నాయని స్ప ష్టం చేశారు. మొబైల్ వాడకందారులలో కేవలం 49 శాతం మాత్రమే యాంటీ వైరస్ యాప్ వినియోగిస్తున్నారని తెలిపారు. సైబర్ ముప్పు పొంచి ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ స్మార్ట్ ఫోన్‌లలో యాంటీ వైరస్ ఉపయోగించాలని అన్నా రు. సైబర్ భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా పాత్రికేయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఐబీ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ వి.బాలకృష్ణ, వివిధ మీడియా సంస్థల పాత్రికేయులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.36/2022-23 తేదీ:16.03.2023. ఖమ్మం (R&B) డివిజన్ పరిధి క్రింద 1 నెం. ER పనికి మరియు 1 నెం. 2 BHK మౌలిక సదుపాయాల పనికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు తదుపరి వివరాలకు, టెండరు షెడ్యూల్ https://tender. telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొన వచ్చును. చివరి తేదీ: 20.03.2023 మ.3.00గం. వరకు. ఫోన్ నెం.9440818085.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్:ఖమ్మం.
DIPR.No. 3856-DP/CL/Advt/1/2022-23, తేదీ: 17.03.2023

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నం.97 నుండి 99/PA to EE/NLG/2022-23 తేదీ: 14.03.2023. పనుల సంఖ్య: 3 పని. మొత్తం ECV విలువ: 10.34 లక్షలు. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు: 17.03.2023 మ.3.30గం. నుండి 20.03.2023 మ.3.30గం. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ: 21.03.2023 సా.4.00గం. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: 22.03.2023 సా.5.00గం. టెండర్ డాక్యుమెంట్‌లు 17.03.2023 నుండి 22.03.2023 వరకు లభ్యత. టెండర్ ప్రచురితమైన తేదీ నుంచి (06) రోజుల టెండర్ చెల్లుబాటు. వివరాలకు: www.tender.telangana.gov.in
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) జిల్లా కార్యాలయం: నల్గొండ.
DIPR.No. 3852-DP/CL/Advt/1/2022-23, తేదీ: 17.03.2023

వార్త


ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-బెంజమిన్ డిజ్రాయలి

-మహాత్మాగాంధీ

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!


విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా, విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసనం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధై పోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతోముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే భారత దేశంలో అన్నం పెట్టే రైతన్నలే నష్టాలను భరించలేక, ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని చెప్పిన పెద్దలు ఐదేళ్లలో పెట్టుబడిని రెట్టింపు చేశారుతప్ప ఆదాయం విషయంలో ఏమాత్రం చొరవచూపలేకపోయారు. కనీస మద్దతుధర ప్రకటిస్తున్నా పెరిగిన ఎరువులు, క్రిమి సంహారక మందులతోపాటు సాగు ఖర్చులకు పొంతన ఉండడం లేదు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, మరెన్ని కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నా రైతులను ఆ నష్టాల సుడిగుండం నుంచి కాపాడలేకపోతున్నారు. అన్నింటికంటే మించి తెలంగాణలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఎంతో చేయూతనిస్తున్నాయి. ఇన్ని రకాలుగా రైతులకు చేయూతనిస్తున్నా రైతుల ఆర్థికపరిస్థితి ఏమాత్రం మెరుగుపడక పోగా రోజురోజుకు దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే ఒక పెద్ద సంక్షోభంలోకి కూరుకుపోతున్నది. అందుకు కారణాలు ఏమిటో? కారకులు ఎవరో? తెలియందేమీ కాదు. ప్రకృతి సృష్టించే విపత్తులను ఏదోరకంగా భరిస్తున్నారు. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాల నుండి బయటపడలేక కుప్పకూలుతున్నారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అనేది జగమెరిగిన సత్యం. విత్తేదగ్గర నుండి విక్రయించే వరకు అన్నిస్థాయిల్లో తోటిమనుషుల దగాకు రైతు బలైపోతున్నాడు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏపార్టీ అధికారంలో ఉన్నా రైతులకు మాటలు, దళారులకు మూటలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నాసిరకం విత్తనాలు, క్రిమి సంహారక మందులు సరఫరా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అవసరమైతే చట్టాన్ని మరింత పకడ్బందీగా రూపొందిస్తామని గత రెండు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. అవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం తగ్గకపోగా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. సీజన్ ప్రారంభదశలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలను, ఎరువులు, క్రిమిసంహారక మందులను పట్టుకుంటున్నారు. కోట్లాదిరూపాయల విలువైన నకిలీ, నాసిరకం పట్టుబడుతున్నాయి. గతయేడాది ఒక ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువైన నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. కొన్ని పేరుమోసినకంపెనీల పేరుతో ప్యాక్ చేసి కవర్‌పై అన్ని వివరాలు ముద్రించి అమ్మినవి కూడా మొలకెత్తకపోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్, నెల్లూరు, పరిసర జిల్లాల్లో వరివిత్తనాలు నాసిరకం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెట్టుబడి అంతా పెట్టి, చేయాల్సిన కష్టమంతాచేసి, పంటచేతికి అందుతుందనుకుంటున్న దశలో రకరకాల విత్తనాలు కల్తీకావడంతో వారికి దిక్కుతోచడంలేదు. ఒకే రకంవిత్తనాలు అని చెప్పి తమకు అంటగట్టినా వాటిలో కొన్నికోసుకునేందుకు సిద్ధంకాగా మరికొన్ని పొట్టదశలో ఉన్నాయని, ఇంకొన్ని అగ్రువంచే దశలో ఉన్నాయని రైతులు వాపోతున్నారు. రకరకాల వరి విత్తనాలే కల్తీ చేసి ఇవ్వడంతో ఈ పరిస్థితి దాపురించిందని, ఎలా కోసుకొని ధాన్యం చేయాలనో అర్థంకావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ విత్తనాలుఅమ్మిన వారు పట్టించుకోవడం లేదని, ఫిర్యాదు చేసుకోమని చెప్తున్నారని రైతులంటున్నారు. అధికారవర్గాలు కూడా ఈ విషయం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అక్కడేకాదు దేశంలో అనేకరాష్ట్రాల్లో ఈ నకిలీ విత్తనాల బెడద అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో విత్తనాలపై నిర్దిష్ట నియంత్రణ వ్యవస్థలులేవనే చెప్పొచ్చు. నాణ్య మైన విత్తనాలపేరుతో నాసిరకం అంటగడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయంలో నిర్దిష్ట దిశానిర్దేశాలు లేవనే చెప్పొచ్చు. ఐరోపా దేశాల్లో విత్తనకంపెనీలు తాము తయారు చేసిన విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ధ్రువీకరణ పత్రం (సర్టిఫికేషన్) తప్పనిసరిగా పొందితీరాలి. భారతదేశంలో అందుకు భిన్నంగా ఉంది. తాము తయారు చేసిన విత్తనాలు నాణ్యమైనవేనని కంపెనీలు సొంతంగా ధృవీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుళ్లు' అతికించి విక్రయించుకునే అవకాశం కంపెనీలకు చట్టమే కల్పించింది. భారత్‌లో తయారవుతున్న విత్తనాలు అంతర్జాతీయ మార్కెట్లో అమ్మకపోవడానికి నాణ్యతే ప్రధాన సమస్యగా మారింది. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ, నాసిరకం విత్తనాలను సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అందుకే ఆ దేశాల్లో నకిలీ, నాసిరకం బెడదలేదనే చెప్పొచ్చు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకుతీసి రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా రూపొందించాలి. రైతుల్లో ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినాదేశానికి క్షేమంకాదు. వారికున్న ఒకే ఒక ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

మంచి దేశాన్ని నిర్మించాలంటే
ముందుగా మనం మంచి
పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఎవరైనా పొరపాటు చేయవచ్చు.
అయితే ఒక్క అవివేకి తప్ప
మరెవ్వరూ దానిని
కొనసాగించలేరు.



సిసిరో

# ప్రజావాక్కు

### ప్రతి వ్యక్తిపై పన్నుల భారం?

ప్రతి కుటుంబానికి మేలు చేశామంటూ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి ఓ రంగుల ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. నిజానికి ప్రజలకు ఒనగూరిన లబ్ధి కంటే పన్నుల భారం అధికంగా ఉంది. గతంలో కూడా సంక్షేమ పథకాలు ఉండేవి. అయితే గత ప్రభుత్వాలు సామాన్యులపై పన్నుల భారం మోపాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు నిత్యం ఏ విధంగా జనాన్ని పిండుకు తినాలా అన్న కోణంలోనే పాలన సాగుతోంది. అభివృద్ధి లేకపోగా దుబారా ఖర్చుభారీగా పెరిగాయి. నవరత్నాలంటూ ప్రచారం చేసుకుంటున్నా నాసిరకం సేవలతో సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, రోడ్ల పరిస్థితి దయనీయం. పాదయాత్రలో చెప్పిన ఒక్క హామీ కూడా సమగ్రంగా అమలు కాలేదు. వాస్తవాలు దాయలేరు. కప్పిపుచ్చలేరు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మాటల్లోనే మహిళా బిల్లు

మహిళా దినోత్సవానికి ముందు వంట గ్యాస్ ధరను పెంచి, మహిళా దినోత్సవంరోజే ఒక మహిళా ఎమ్మెల్సీకి ఇడి నోటీసు పంపిన బిజెపి పార్లమెంటులో మహిళా బిల్లును ఎందుకు పాస్ చేస్తుంది. చేసే ఉద్దేశ్యమే ఉంటే ఈ తొమ్మిదేళ్లలోనే చేసి ఉండేది. ఎవరూ అడగకుండానే ఆ పని చేసి ఉండేది. ఒక రోజు దీక్షచేసినా అంతే, ప్రధానికి లేఖలు రాసినా అంతే. ప్రభుత్వం దిగివచ్చి మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడుతుందనుకోవడం కంటే బుద్ధి తక్కువ పని మరొకటి ఉండదు.

-మిథునం, హైదరాబాద్

### ఆరేళ్ల నిబంధన

చిన్నారుల విద్యా పునాదిని పటిష్టం చేయడానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిబంధన అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం అమలులోభాగంగా పునాదిదశలో విద్యార్థులకు ఐదేళ్ల పాటు అభ్యాస అవకాశాలు కల్పించాల్సి ఉంది. పునాది స్థాయిబోధనలో అర్హులైన ఉపాధ్యాయులను ఉపయోగించడానికి వీలుగా రెండేళ్ల డిప్లమా కోర్సులు ప్రారంభించాలని రాష్ట్రాలకు సూచించింది. ఆటపాటలతో కూడిన ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో చిన్నారులు మరోయేడాది అదనంగా ఉండడంద్వారాచదువుపై ఆసక్తి పెరుగుతుంది. ప్రైవేట్ స్కూళ్లల్లోనైతే మూడుఏళ్లకు నర్సరీల్లో చేరిన చిన్నారులు ఆరేళ్ల వరకు కూడా ఒకటో తరగతిలోనే ఉంటున్నారు.

-సి.చంద్రశేఖర్, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిమిషం నిబంధన అమలు

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఈ నెల 15వ తేదీ నుండి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షహాలుకు అనుమతించేది లేదని సంబంధిత అధికాఅరులు నిబంధనలు రూపొందించడంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు కొన్ని సందర్భాలలో బస్సులు, తదితర రవాణా సౌకర్యాల ఆలస్యంతో పరీక్షలు రాయలేక పోతున్నారు. కనుక గ్రామీణ ప్రాంత ఇంటర్మీడియేట్ పేద విద్యార్థులకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేకమైన రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని పేద ఇంటర్మీడియేట్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

### తలసరి ఆదాయం బూటకం

రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.2.19 లక్షలుగా ప్రభుత్వం చెప్పడంబూటకం. పనుల్లేక ఊళ్లకు ఊళ్లే ఖాళీ చేసి పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చామని చెప్పుకుంటున్న నాలుగు లక్షల మంది ఉద్యోగుల తలసరి ఆదాయం కూడా రెండు లక్షల దరిదాపుల్లో లేదు. మరోవైపు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. గిట్టుబాటు ధరలు లేక, రుణాల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకా ఈ తలసరి ఆదాయం లెక్కలు ఎవరిని మభ్యపెట్టడానికో పాలకులు సమీక్షించుకోవాలి. తప్పుడు లెక్కలతో ప్రజలను మభ్యపెట్టలేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూ సర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమిరికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యులమధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది. పోలీసు స్టేషన్‌లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో ఆర్జీలు భూమి సమస్యలకు సంబంధించినవే కావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహకశక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్‌లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ భూ సమస్యల పరిష్కారానికి సమగ్రసర్వేజరుపుతామని ఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.

-ఎస్. శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటిపోరుతోనే కాంగ్రెస్‌కు బీటలు!

**ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒకవెలుగు వెలిగిన 130యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టు సాధించలేకపోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికి మించిన శ్రమచేస్తున్నారు. మరోకపక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్‌ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్నికల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈపరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడంకాదు. చేతల్లోచూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

'తివిరి ఇసుంబున తైలంబు తీయవచ్చునేమోకానీ కాంగ్రెస్ వాదులను ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంచడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కనీసం కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు వీటన్నింటిని మించి లోపాయికారీగా పన్నుతున్న వ్యూహాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టుల కోసమో, వ్యాపారాలకోసమో వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదికియేడాది ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కనుచూపుమేరలో కన్పించడంలేదు. కొమ్ములు తిరిగిన నాయకులనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. మరో యేడాదిలో మళ్లీ ఎన్నికలు వస్తున్నా కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడడం లేదు. ఒకనాడు తిరుగులేని అధికారం చెలాయించిన కాంగ్రెస్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో దీనావస్థలో ఉందని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. ఒకసారి నాయకులు తమకోసం పనిచేయడం లేదని దగాచేస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభంకాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం, విశ్వాసాలను కోల్పోయిన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. అంతేకాదు గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులను అనుభవించి కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపు ముఖం చూపించడానికి ఇష్టపడడం లేదు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలాంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణాలో మరో విచిత్రమైన పరిస్థితి ఎదుర్కొంటున్నది. కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరు, ప్రవర్తన, పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు కొన్నిచోట్ల ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. అభిప్రాయబేధాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపైకొకరికి ఉక్రోశాలు ఉండవచ్చు. ఈర్ష్యాద్వేషాలు ఉండొచ్చు. కానీ అవి అంతర్గతంగానే వ్యక్తం చేస్తే ఇబ్బంది ఉండదు. కాంగ్రెస్‌పార్టీ చాలాపెద్దది కనుక 130యేళ్ల సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సర్దిచెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? బాహాటంగా విమర్శలు చేసుకుంటున్నా పార్టీకి తీరని నష్టం జరుగుతున్నా పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజురోజుకు దూరమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఈ యేడాది చివరిలో జరగబోవు సాధారణ ఎన్నికలకు సంసిద్ధం కావాల్సిన తరుణంలో కూడా కలిసికట్టుగా పోరాటం చేస్తారనే నమ్మకం కార్యకర్తల్లో కలగడం లేదు. కొందరు నేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాలకోసం పార్టీని పణంగా పెడుతున్నారనేవాదనలు కూడా తోసిపుచ్చలేం. దీనికితోడు హస్తినపెద్దలు కూడా తమవంతు పాత్రపోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయమే తీసుకుందాం. మొన్న జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో ప్రచారానికి వెళ్లనని బహిరంగం గానే ప్రకటించారు, వెళ్లలేదు కూడా. ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్

ఒక్క మాట

కేంపెయిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఇటీవల మరొక నాయకుడిపై తీవ్రమైన విమర్శలు చేశారు. ఆ నేత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఏదో భావోద్రేకంతో అలా మాట్లాడానని సర్దిచెప్పుకున్నారు. ఇలాంటి సంఘటనలు పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతుందనేది కాదనలేని వాస్తవం. అధిష్టానం కూడా ఆయనను పిలిపించి అలా వ్యవహరించడానికి కారణాలు ఏమిటో తెలుసుకొని సమస్యఏదైనా ఉంటే పరిష్కరించకపోవడంపట్ల కూడా కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇక టక్కుటమార గోకర్ణ, లాంటి విద్యల్లో ఆరితేరిన ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమిలాడి, భంగపడి దారికి తెచ్చుకోవడంలో చిక్కిశల్యమైపోతున్నారు. ప్రత్యర్థులతో పోరుకంటే ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచిపోతున్నది. రేవంత్‌రెడ్డి తన ఉపన్యాసాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుగుతున్నారే కానీ పార్టీలోని అందరి నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. నాయకత్వం అంటే తాను నడవడం కాదు, పార్టీలోని నేతలందరని నడిపించకలగాలి. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గం పెద్దలు మాత్రం స్పందించరు. ఎవరిది తప్పు అని చెప్పరు. అలాని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా, ఢిల్లీ పెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవ లేదు. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావొచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకుపోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించినా ఈ కాంగ్రెస్ నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి కప్పదాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడుతున్నది. అందుకే వేసే ఓటు ప్రత్యర్థులకే వేస్తే సరిపోతుందనే అభిప్రాయం సాధారణ ప్రజల్లో పెరిగిపోతున్నది. లోపాయికారీ ఏర్పాట్లు ప్రత్యక్షంగా కళ్లముందు కన్పించకపోయినా జరుగుతున్న సంఘటనలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం. ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించిపెట్టాయి. ఆ వర్గాలు కూడా ప్రస్తుత కొందరు కాంగ్రెస్ నేతల ప్రవర్తనలతో పునరాలోచనలోకి పడ్డాయి. పడుతున్నాయి. ఇప్పుడు అవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలుకూడా ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదులు లేని ఇండ్లు ఎంతోకాలం నిలువవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదనేది వాస్తవం. అపార అనుభవం ఉన్న నేతలకు ఈ విషయం తెలియందికాదు. కాంగ్రెసు పార్టీకి ఒకనాడు బలమైనశక్తి దాని నాయకత్వమే. గ్రామస్థాయి నుండి జాతీయస్థాయివరకు అన్ని దశల్లో, అన్నిస్థాయిల్లో పటిష్టమైన నాయకత్వం ఉండేది. ప్రజలను ప్రభావితం చేయగల్గిన, కార్యకర్తలను ఉత్తేజపరచగల్గిన నాయకులెందరో ఉండేవారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా అనాడు తట్టుకొని నిలబడగల్గింది. దురదృష్టవశాత్తు నేడు అన్నిస్థాయిల్లోనూ నాయకత్వలోపం కన్పిస్తున్నది. వ్యక్తికైనా సంస్థకైనా ఉత్థాన పతనాలు తప్పవు. కిందపడి పైకి లేవడం, పైకి లేచి కింద పడడం ప్రకృతి ధర్మం. ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒక వెలుగు వెలిగిన 130 యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టుసాధించలేక పోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికిమించిన శ్రమచేస్తున్నారు. మరొక పక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్‌ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్ని కల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈ పరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడం కాదు. చేతల్లో చూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు.

# భయాలు సృష్టిస్తున్న ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

మేకపోతు గాంభీర్యం అంటే ఇదే. ఉత్తరకొరియా ఎన్ని అణు పరీక్షలు జరిపినా అది ఏమీచేయలేదు. ప్రపంచాన్ని భయకంపితులను చేస్తుందే తప్పా మరొకటి కాదు. ఇటీవల ఉత్తర కొరియా రెండు శక్తివంతమైన బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించింది. ఇవి కేవలం దక్షిణ కొరియాను భయపెట్టడానికే తప్పా మరేమీ కాదు. అమెరికా, దక్షిణ కొరియా సంయుక్తంగా చేస్తున్న సైనిక విన్యాసాలను చూసి కాబోలు ఉత్తర కొరియా తన బలాన్ని చూపిస్తోంది. అవి ఉట్టి బెదిరింపులు తప్పా ఏమీ చేయలేదు. పొరపాటున అమెరికాపై కాలు దువ్వితే మాత్రం తీవ్రంగా నష్టపోయేది ఉత్తర కొరియానే. అమెరికాను మాటల తీరుతోనే అది భయపెట్టాలి కాని ఆయుధాలతో, ఉత్తరకొరియా ఏమీ చేసుకోలేదు. అపార సైనిక పాటవం అమెరికా సొంతం. విశ్వంలో ఏదేశంలో లేని రహస్య అన్వేషణలు అమెరికా వద్ద ఉన్నాయి. ఏ దేశం ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో అమెరికా పసిగట్ట కలదు. అదే దాని అసలు, సిసలు నెట్‌వర్క్. ఉత్తర కొరియా ఉపే ఉడుత ఊపులు ఏవీ అగ్రదేశం అమెరికా లెక్క చేయదు. ఎన్ని అణుపరీక్షలు ఉత్తర కొరియా చేసుకున్నా అమెరికా మిన్నకుంటుంది. ఒకవేళ అమెరికాపై దాడి చేస్తే మాత్రం ఉత్తరకొరియా మటాష్. అందుకే అది మిన్నకుండిపోయింది. అణు ప్రయోగాలు చేసుకుంటూ విశ్వాన్ని భయాందోళనలకు గురిచేస్తోంది. ఇది సరైన పద్ధతి కాదు. ఉత్తరకొరియా




అమెరికాతో తలపడాలని అంతా మోజుగా ఉంటే ఎప్పుడైనా సరే అమెరికా సిద్ధం. అదే తీరుతో అగ్రదేశం కూడా ఉంది. ఉత్తరకొరియా ఎంతసేపు దక్షిణ కొరియాను భయపెట్టవల్సిందే కాని అగ్రదేశాన్ని కాదు. ఏతావాత ఉత్తర కొరియా ఏమైనా దాడిచేస్తే దక్షిణ కొరియాపైనే చేయాలి. కానీ అంత సాహసం అది చేయదు. అది గ్రహించే ఉత్తర కొరియా ఉరుముతోంది. అందు నిమిత్తమే జాంగ్ యెన్ కోస్తా నుంచి క్షిపణులు పరీక్షలు జరిపింది. ఈ పట్టణం దక్షిణ కొరియాకు దగ్గర. ఇది గ్రహించే దక్షిణ కొరియా, జపాన్, అమెరికా, ఉత్తర కొరియా చేసే అణు పరీక్షలకు బెదరం అని తేల్చి చెప్పాయి. మా రక్షణ వ్యవస్థ ఉక్కుతో సమానం అని అమెరికా చెప్పింది. ఉత్తర కొరియా ఎందుకు ఇలా విశ్వాన్ని భయకంపితులను చేస్తోందో అర్థంకాని విషయం. యుద్ధం అంటే దాని పరిణామాలు ఎలా ఉంటాయో ఉత్తర కొరియాకు తెలుసు. అందుకే అది క్షిపణి ప్రయోగాలు మొదలు పెట్టింది. దీనితో ఏ రాజ్యానికి ప్రమాదం లేదు, రాదు. ఇక ఉత్తర కొరియా దాని అతి ప్రయోగాలు ఆపి దేశాల మధ్య మైత్రి, సఖ్యత, పెంచుకుంటే అదే ఆ దేశానికి ఉత్తమం. అలా కాకుండా అమెరికాతో కానీ, దక్షిణ కొరియాతో కానీ యుద్ధానికి దిగితే మరో రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలా తయార వుతుంది. చివరకు ఉత్తర కొరియానే దెబ్బతినాల్సి ఉంటుంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణిలను ప్రయోగించినా ఏ దేశం బెదరదు. యుద్ధాల వల్ల ఒరిగేదేమీ ఉండదు. ప్రాణనష్టం, ఆస్తి నష్టాలు తప్ప. దేశంలోని పౌరులకు స్వేచ్ఛనివ్వకుండా కట్టుదిట్టంగా పాలన చేస్తుంది ఉత్తరకొరియా.

# శబ్దకాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి



పూసాల సత్యనారాయణ

బాణాసంచా మోతలు హోరెత్తించే పబ్బు క్లబ్బులు, పెళ్లిళ్లలో చేసే డిజే సౌండ్లు కర్ణభేరీలు పగులకొట్టే యుద్ధ భేరీలు. రక్తపోటును పెంచే ప్రేరకాలు, గుండెను ఆగేలా చేసే సందడి ఇది గమనించదగిన కీలకమైన విషయం. సుబ్బి పెళ్లి ఎంకి చావుకొచ్చినట్లు శబ్దకాలుష్యం మానవాళిని మట్టుపెడుతుంది. ఎటువైపుపోతుంది మనిషి జీవన నౌక. వేడుకల వెలుగులో మరణం అంచునకు తీసుకుపోతుంది. పంచభూతాలు పంచప్రాణాలు తీస్తున్న తరుణంలో మనిషి శబ్ద ఉరుములతో పిడుగులు వేసి తనకే శ్వాస ఆడకుండా చేసుకొంటున్నాడు. శబ్దాన్ని కొలిచేది డెసిబల్ మీటర్. మానవుడు 75 డిబికి మించి శబ్దాలను వినకూడదు. ఆ పరిమితి మించి శబ్ద తీవ్రత పెరిగితే జీవితం గాడి తప్పినట్లే మరి. శబ్దకాలుష్యం ముఖ్యంగా ప్రయాణ సాధనాలు నుండి విడుదల అవుతుంది. వీటిలో అన్ని రకాల మోటార్ వాహనాలు కాలుష్యాన్ని విషంలా చిమ్ముతున్నాయి. ఇంటికో చెట్టు పెట్టడానికి మనసు ఉండదు. ప్లాస్టిక్ బ్యాగులు వాడకూడదని ధ్యాస ఉండదు. కానీ అప్పుచేసి మాత్రం బైక్‌లు స్మార్ట్‌ఫోన్లు కొని ఆక్సిజన్ గొంతు నులమి వేయడానికి మాత్రం ఉత్సాహం చూపుతారు. నేషనల్ పార్క్ సర్వీస్ సహజ ధ్వని నివేదిక ప్రకారం ప్రతి 30 సంవత్సరాలకు శబ్దకాలుష్యం మూడు రెట్లు పెరుగుతుంది తగ్గేది లేదు అంటుంది. లాక్‌డౌన్ సమయంలో ఇది గణనీయంగా తగ్గి రికార్డులు బద్దలు కొట్టింది. ప్రకృతి పరవశించిపోయింది. ఇది పాలకులు గ్రహించి కళ్లు తెరచి ఏడాదికి రెండుసార్లు అయినా లాక్‌డౌన్ విధించాలి. కాలుష్య కోరలు ఊడబెరకాలి. లేనియెడల బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురికాక తప్పదు. శబ్ద తీవ్రత పెరిగినందుకు వినికిడి యంత్రాలు అవసరం కూడా పెరుగుతుంది. ఇది చిన్న పిల్లల్లో ఎక్కువ చోటు చేసుకుంటుంది. ప్రపంచంలో దాదాపు 1.5 బిలియన్‌ల మందికి వినికిడి లోపం ఉందని శబ్దకాలుష్యం వలన మరింత పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గగ్గోలు పెడుతున్నా పాలకులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు. దీన్ని ఎదుర్కొనలేకపోతే అనతి కాలంలోనే ప్రజల ప్రాణాలకు ముప్పే మరి. ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు శబ్దకాలుష్యం మనల్ని వేధిస్తూనే ఉంది. వాహనాలతో చెవులకు చిల్లులుపడుతున్నాయి. దీనితో రాత్రి సరిగా నిద్ర కూడా పట్టని



పరిస్థితి ఉంది. పట్టణాల్లోనే కాదు పల్లెల్లోనూ శబ్దకాలుష్యం సై అంటే సై అంటుంది. పర్యావరణపరంగా ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న అతిపెద్ద ముప్పుల్లో శబ్దకాలుష్యం ముందు వరుసలో ఉంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మోటారు వాహనాల శబ్దాలు పరిశ్రమ యంత్రాలు, ఆఫీసు ఉపకరణాలు, ఎసి, టెలివిజన్లు, మిక్సీ వాక్యూమ్ క్లీనర్లు, గృహ ఉపకరణాలు, విచ్చలవిడిగా రోడ్లపై అరిచే కుక్కలు, ఆడియో వినోద కార్యక్రమాలు డిజే సౌండ్లు శబ్దకాలుష్యానికి కారణమవుతున్నాయి. దీని వలన అధిక రక్తపోటు, కోపం, అధిక ఒత్తిళ్లకు లోనుకావడం వలన మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. శబ్దకాలుష్య నివారణకు కేంద్రపర్యావరణ మంత్రిత్వశాఖ 2002లో కాలుష్యచట్టంతెచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 5(1) ప్రకారం లౌడ్ స్పీకర్లు ఉపయోగించే వారు తప్పనిసరిగా స్థానిక పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలి. 5(2) సెక్షన్ ప్రకారం రాత్రి పది నుండి ఉదయం ఆరు గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించరాదు. సెక్షన్ 3(5) సెక్షన్ 6 ప్రకారం విద్యాసంస్థలు, ఆస్పత్రులు దేవాలయాలు, కోర్టులు, పార్కులను సైలెన్స్ జోన్‌గా గుర్తించడం జరిగింది. సైలెంట్ జోన్ అని బోర్డు కూడా ఏర్పాటు చేయాలి. డప్పులు కొట్టడం, బాణాసంచ కాల్చడం, హారన్ కొట్టడం పూర్తిగా నిషేధించబడింది. చట్టాలు, చుట్టాలుగా చుట్టి భద్రత కొరకు లాకర్లో పెటినట్లుగానే ఉంది ప్రభుత్వం తీరు. అమలుకు నోచుకుంటే ఒట్టు. సైలెంట్ జోన్‌లో శబ్దాలు తిష్ట వేసుకున్నా, కోర్టు ముందు పోతరాజులు డప్పులతో చిందులు వేసినా అడిగే నాథుడే లేడు. ప్రభుత్వమే శబ్దకాలుష్యానికి కారణం అని కూడా చెప్పవచ్చు. కనురెప్పలు కాటేస్తే కాపెవ్వరు కంటికి అన్న చందంగా ఉంది. ఒక దిక్కు ఆర్థిక మాంద్యంతో ధరలు పెరిగి సగటు మనిషి బతకలేని పరిస్థితి ఉంటే మరో దిక్కు పాలకులు ప్రజా సంక్షేమం అంటూనే అధికారం చేజిక్కించుకొనుటకు ఒకరిపైఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. వాహనాల అమ్మకాలకు కళ్లెంఎందుకు వేయలేకపోతున్నారు. శబ్దతరంగాలను నియంత్రించే చెట్లను నరకడం తప్ప వాటిని పెంచిపోషించే అక్షర జ్ఞానం ఉన్న మనుషులు మనలో ఎంత మంది? ఇంతకు శబ్దకాలుష్యాన్ని మట్టుపెట్టుటకు పరిశోధనలు జరుగుతున్నాయా! సనాతన సంప్రదాయాలకు యజ్ఞయాగాదులకు దేవాలయాలకు రాజకీయ సభలకు కోట్లు కుమ్మరించి ప్రజాధనం వృథా చేసే ప్రభుత్వం పంచభూతాలు మలినం కాకుండా శబ్ద తీవ్రత పెరగకుండా తీసుకున్న చర్యలు ఎక్కడ? ప్రజాస్వామ్యాన్ని పాలకులు ఖూనీ చేస్తున్నారు. ప్రజలుఓటును వజ్రాయుధంగా మలచి సద్వినియోగం చేసుకొంటున్నారు. నీతినిజాయితీ గల సమర్థవంతమైన నాయకుడికిమాత్రమే అధికారం కట్టబెట్టాలి. ప్రజల్లో చైతన్యం పొంగిపొర్లాలి. ఉద్యమాలు చేపట్టి కాలుష్యాన్ని తరిమికొట్టినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు స్వేచ్ఛాగాలులు పీల్చుకున్నట్లు. అప్పుడే సన్నాయి మేళాలతో వేడుకలు జరుపుకోవాలి. లేని ఎడల మనిషి బతికి బట్టకట్టే పరిస్థితిలేదు. శబ్ద తీవ్రత తగ్గించేలా ప్రజల జీవన శైలి మారాలి. చట్టాలు చేయలేని పనులు పౌరులు చేసి చూపెట్టాలి.

# ఆప్ ప్రభుత్వం వల్లే ఢిల్లీ విద్యార్థులు రాణిస్తున్నారు: ఎల్జీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, మార్చి 17:** ఢిల్లీ ప్రభుత్వం అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య పలు అంశాల్లో కొంతకాలంగా ఘర్షణ వాతావరణం నెలకొన్న



విషయం విదితమే. విద్యా ప్రమాణాలు పెంచేందుకు శిక్షణ నిమిత్తం టీచర్లను విదేశాలకు పంపే అంశం మొదలు మేయర్ ఎన్నిక వంటి విషయాల్లోనూ ఆప్ ప్రభుత్వానికి, ఎల్జీకి మధ్య వివాదం కొనసాగింది. ఈ క్రమంలో తమను ప్రశంసించారని అనటు ఎల్జీ ఎవరయినా ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆసక్తి కరమైన వ్యాఖ్యలు చేశారు. విద్యారంగాన్ని మెరుగుపరచడంపై ఆమ్ ఆద్మీ ప్రభుత్వం దృష్టిపెట్టడం వల్లే ఢిల్లీ విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారని ప్రశంసించారు. ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా ప్రసంగించిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ఢిల్లీలో విద్య, వైద్య సదుపాయాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాత వాటిని ఆధునీ కరిస్తుండడంతోపాటు కొత్త ఆస్పత్రుల ద్వారా 16వేల పడకలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఇలా వైద్య, విద్యా రంగాలను మరింత మార్పులు తెచ్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇదిలా ఉండగా, ఢిల్లీ ప్రభుత్వంలో విద్య, ఆరోగ్య శాఖ మంత్రులుగా ఉన్న మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లు వివిధ కేసుల్లో అరెస్టై ప్రస్తుతం జైల్లో ఉన్న విషయం విదితమే. ఆయా కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న వీరు ఇటీవలే తమ పదవులకు రాజీనామా చేశారు. వారి స్థానాలలో కొత్త విద్యాశాఖ మంత్రిగా అతిశీ, ఆరోగ్యశాఖ మంత్రిగా సౌరభ్ భరద్వాజ్ ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. అతిశీ విద్యతో పాటు పిడబ్ల్యూడి, విద్యుత్తు, పర్యాటకశాఖలను నిర్వహిస్తుండగా, సౌరభ్ ఆరోగ్యంతోపాటు పట్టణ అభివృద్ధి, జలవనరులు, పరిశ్రమల శాఖలను చూస్తున్నారు.

# కాంగ్రెస్‌లేని విపక్ష కూటమికి నేతల నిర్ణయం

## మమతా బెనర్జీతో అఖిలేష్ మంతనాలు



**కోల్‌కత్తా, మార్చి 17:** కాంగ్రెస్ పార్టీ లేని ప్రత్యేక కూటమి ఏర్పాటుకు మూడు కీలక ప్రతిపక్ష పార్టీలు అవగాహనకు వస్తున్నాయి. కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలను కూడా తాము సమానదూరంతోనే చూడాలనినిర్ణయించినట్లు చెపుతున్నాయి. రెండు పార్టీలను సమానంగానే చూస్తూ కాంగ్రెస్‌లేని కూటమి ఏర్పాటుకు అవగాహనకు రానున్నాయి. సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీని కోల్‌కత్తాలో కలిసి ఇదే విషయమై చర్చలుజరిపారు. బెనర్జీ ఇప్పటికే నవీన్ పట్నాయక్‌ని వచ్చే వారం ఒడిశాకువెళ్లి చర్చలుజరపాలనినిర్ణయించారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీని విపక్ష పార్టీల ఐక్యత గ్రూపునకు లీడర్‌గా వర్ణించడాన్ని కట్టడిచేసే లక్ష్యంతోనే ఈ మూడు పార్టీలుపనిచేస్తున్నట్లు సమాచారం. లండన్‌లో ఇటీవల రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యులంతా రాహుల్ క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టడం, పార్లమెంటులో మైక్రోఫోన్లను ఆఫ్‌చేయడం వంటి సంఘటనలు ఈమూడు పార్టీలను ఆలోచింపచేసాయి. రాహుల్ క్షమాపణలు చెప్పేంతవరకూ పార్లమెంటు సభా కార్యక్రమాలను ముందుకు వెళ్లనీయబోమని బిజెపి సభ్యులుపట్టుబట్టారు. దీన్నిబట్టి పార్లమెంటులో కాంగ్రెస్‌తోకలిసి విపక్షాన్ని చూసేందుకు బిజెపి సిద్ధంగా లేదని తెలుస్తోందని ఈకూటమి నేతలు చెపుతున్నారు. బిజెపి రాహుల్‌గాంధీని విపక్ష కూటమి నేతగా చూస్తోందని ఇది బిజెపికే సహాయకారిగా ఉంటుందని వారు విశ్లేషిస్తున్నారు. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లోప్రధాని అభ్యర్థిని ఎంపికచేసే అవసరం ఇప్పుడే లేదని టిఎంసి ఎంపి సుదీప్ బంధోపాధ్యాయ్ చెప్పారు. విపక్షానికి కాంగ్రెస్ బిగ్‌బాస్‌ అంగీకరించలేమన్నారు. ఈనెల 23వ తేదీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నవీన్‌పట్నాయక్‌ను కలుసుకుంటారు. ఇతర విపక్ష పార్టీలతోటే కాంగ్రెస్ బిజెపిలను సమాన దూరంగా ఉంచాలన్న లక్ష్యంతోనే నవీన్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీనేతలు చెపుతున్నారు. ఇది ఎంతమాత్రం మూడో కూటమి కాదని, అయితేబిజెపిని ప్రాంతీయ పార్టీలు కట్టడిచేయగలవన్న సామర్థ్యం చూపించేందుకేనని బంధోపాధ్యాయ్ అంటున్నారు. అఖిలేష్‌యాదవ్‌కూడా ఇప్పటికే కాంగ్రెస్, బిజెపిలను దూరంగా ఉంచాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. బెంగాల్‌లో సమాజ్‌వాదిపార్టీ మమతతోటే కలిసి నడుస్తుందని, మా వైఖరి బిజెపి, కాంగ్రెస్‌పార్టీలను సమానదూరంలో ఉంచాలనే అని యాదవ్ కోల్‌కత్తాలో మీడియాకు తెలిపారు. బిజెపి వ్యాక్సిన్ తీసుకున్నవారికి సిబిఐ, ఇడి, లేదా ఐటి బాధలు ఉండవని ఎద్దేవాచేశారు. బిజెపి వ్యాక్సిన్ తీసుకోనివారికుతే ఇపుడు ఈ దర్యాప్తుసంస్థల బెడద ఎక్కువ ఉంటున్నదన్నారు. అనేకమంది విపక్ష నాయకులను సిబిఐ, ఇడి కేసుల్లో ఇరికించి వేధిస్తున్నారని, మనీష్ సిసోడియా, ఆర్జెడీ లాలూ యాదవ్ ఆయన కుటుంబం ఇపుడు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నదని చెప్పారు.

# 4999 యూట్యూబ్ లింక్‌ల నిలిపివేత ఉత్తర్వులు

**న్యూఢిల్లీ,మార్చి 17:** కేంద్ర ఐటిశాఖ నిబంధనలను అనుసరించి దేశంలో ఇప్పటివరకూ 4999 యూట్యూబ్ లింక్‌లను స్తంభింపచేసినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వశాఖ రాజ్యసభలో లిఃతపూర్వకసమాధానం ఇచ్చారు. వీటిలో కొన్ని వ్యక్తిగత యూట్యూబ్ విడియోలున్నాయి. మరికొన్ని యూట్యూబ్ ఛానళ్లు ఉన్నాయని వెల్లడించింది. మార్చి పదవ తేదీవరకూ 974 సోషల్‌మీడియా యుఆర్‌ఎల్, ఖాతాలు,ఛానళ్లు, పేజీలు, యాప్‌లు, వెబ్‌పేజీలు వెబ్‌సైట్లను స్తంభింపచేసినట్లు తెలిపింది. 2022 వరకూ వీటిని సమగ్ర పరిశీలన తర్వాతనే స్తంభింపచేసినట్లు ఐటిశాఖ రాజ్యసభకు వివరించింది. దేశ సార్వభౌమత్వం, సమైక్యత, రక్షణ అంశాలనుపరిగణనలోనికి తీసుకుని ప్రభుత్వ భద్రతను ముఖ్యంగా పరిశీలించి ఈ ఉత్తర్వులు జారీచేసినట్లు వివరించింది. అలాగే విదేశాలతో స్నేహ పూర్వక సంబంధాలు నెలకొల్పడం, లేదా ఉద్దేశ్య పూర్వకంగా విషప్రచారం లేదా తప్పుడు ప్రచారంచేస్తున్న వాటిని గుర్తించి విచారణజరిపిన చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపింది. ఇందుకోసం ఒక రివ్యూకమిటీ పనిచేస్తున్నది. రెండునెలలకు ఒకపర్యాయం పరిశీలన చేస్తుంది. చట్టంలోని 69ఎ సెక్షన్‌కింద స్తంభన ఉత్త ర్వులు తప్పనిసరి అయితే జారీచేస్తామన్నారు. 32,325 స్తంభన ఉత్తర్వులు 2014నుంచి ఇప్పటివరకూ జారీ చేసామని, అయితే వాటిని రివ్యూకమిటీ తొలగించిందని కూడా ఐటిశాఖ వివరించింది.

# త్వరలోనే అన్ని మదర్సాలను మూసివేస్తాం: సిఎం



**బెంగళూరు, మార్చి 17:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో త్వరలోనే అన్ని మదర్సాలను మూసివేస్తామని అన్నారు. శుక్రవారం కర్ణాటక బెలగావిలో విజయ్ సంకల్ప్ యాత్రలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం ఇప్పటికే 600 మదర్సాలను మూసివేసినట్లు చెప్పారు. మనకు మదర్సాలు అక్కర్లేదని, ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని చెప్పారు. నవీన భారతానికి మదర్సాలకు బదులుగా స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలు కావాలని నొక్కి చెప్పారు. మదర్సాలను తగ్గించాలని లేదా సంస్థలలో ఇస్తున్న విద్యను పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు. అస్సాంలో ప్రస్తుతం 3 వేలకుపైగా మదర్సాలు ఉన్నాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 796, మృతి ఐదుగురు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,93,506

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 796 కేసులు నమోదయ్యాయి. మృతి ఐదుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,93,506కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,57,685 మంది కోలుకోగా 5026 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,795కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,39,055కి చేరగా,79,89,703 మంది వరకు కోలుకున్నారు.1,48,426మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,977కి చేరింది.అందులో 67,58,761మంది కోలుకున్నారు.71,591మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,127కి చేరింది.

# ముందు క్షమాపణ చెప్పి ఆ తర్వాతే మాట్లాడు: బిజెపి



**న్యూఢిల్లీ, మార్చి 17:** తీవ్ర ఆందోళనల మధ్య పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రధాన పార్టీల సభ్యుల ఆందోళనలతో వరుసగా రెండోరోజూ కూడా ఉభయ సభల నిర్వాహణ కష్టతరంగా మారింది. భారత ప్రజాస్వామ్యంపై లండన్‌లో ప్రసంగించిన రాహుల్ గాంధీ, క్షమాపణలు చెప్పిన తర్వాతే ప్రసంగించేందుకు అనుమతిస్తామని బిజెపి స్పష్టంచేస్తోంది. ఇకవైపు రాహుల్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రసంగంలపై బిజెపి క్షమాపణలు కోరుతోంది. మరోవైపు అదానీ-హిండెన్‌బర్గ్ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు డిమాండ్ చేస్తున్నాయి ప్రతిపక్షాలు. ఈ క్రమంలో శుక్రవారం కూడా బిజెపి-కాంగ్రెస్ నినాదాల మధ్య ఉభయ సభలు వాయిదా పడ్డాయి. కింటి రోజు మైకులను ఆఫ్ చేశారు. శుక్రవారం ఏమో ఏకంగా సభలనే నడవకుండా చేశారు. ప్రధాని మోడీ స్నేహితుడిని అంటే అదానీని ఉద్దేశిస్తూ, పార్లమెంట్‌నే మూగబోయేలా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ తన ట్విట్టర్ పేజీలో ట్వీట్‌చేసింది. తనను మాట్లాడనిస్తే తన లండన్ ప్రసంగంపై వివరణ ఇస్తానంటూ రాహుల్ గాంధీ చెబుతుండగా, మరోవైపు ముందు జాతికి క్షమాపణ చెబితే రాహుల్ గాంధీని మాట్లాడేందుకు అనుమతిస్తామని చెబుతోంది. ఈ తరుణలో పోటాపోటీ నినాదాలతో పార్లమెంట్ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయి.



# 70వేల కోట్ల రక్షణరంగ కొనుగోళ్లకు ఆమోదం

**న్యూఢిల్లీ,మార్చి 17:** రక్షణరంగ కొనుగోళ్లమండలి తాజాగా 70,500 కోట్ల ప్రనతిపాదనలకు ఆమోదం తెలిపింది. అత్యవసర కొనుగోళ్లకు సంబంధించి ఈ ప్రతిపాదనలను ఆమోదించినట్లు ప్రకటించింది. కొన్ని ప్రాజెక్టులు పూర్తికి సుదీర్ఘ వ్యవధి పడుతుండగా దేశీయ డిజైన్ అభివృద్ధి ప్రాజెక్టులకు కూడా ఆమోదం లభించింది. ప్రత్యేకించి మెరైన్ డీజిల్ ఇంజన్లను దేశీయంగానే అభివృద్ధిచేయాలనినిర్ణయించారు. అవసరానికి అనుగుణంగా ఆమోదం (యాక్సెప్టెన్స్ ఆఫ్ నెససిటీ)దేశీయంగా డిజైన్‌చేసిన అభివృద్ధిచేసిన ఉత్పత్తిచేసిన సామగ్రినే కొనుగోళ్లకు ప్రస్తుత ఎఒఎన్ ఆమోదం తెలిపింది. మొత్తంప్రతిపాదనల్లో భారతీయ నౌకాదళం ప్రతిపాదనలే 56వేల కోట్లవరకూ ఉన్నాయి. బ్రహ్మోస్ క్రూయిస్ క్షిపణులు, శక్తి ఎలక్ట్రానిక్ యుద్ధభేరి వ్యవస్థలు, యుటిలిటీ హెలికాప్టర్లు, మారిటైమ్ హెలికాప్టర్లు వంటివి ఉన్నాయని రక్షణ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అవసరాన్ని బట్టి కొనుగోళ్ల విధానం అంటే ఇప్పటివరకూ కొనసాగిన సుదీర్ఘ కొనుగోళ్లప్రక్రియను కుదించినట్లేనని అధికారులు చెపుతున్నారు. వైమానికదళానికి సంబంధించి దేశీయంగా తయారయిన ఎల్‌ఆర్‌సా ఆయుధాలు, ఎస్‌యు30 ఎంకై యుద్ధవిమానాలు, దేశీయంగా తయారయిన ఆర్టిలరీ తుపాకీ వ్యవస్థలు, అత్యంత అధ్వాన్న వాతావరణంలోనూ పనిచేసే వాహనాలు, జిటివి వాహనాలు సైన్యంకోసం కొనుగోలుకు ఆమోదం తెలిపింది. ప్రత్యేకించి నావికాదళంలో మేక్‌వన్ కేటగిరీలో డీజిలింజన్ తయారీకి ఆమోదం లభించింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలోభాగంగా ఈ ఉత్పత్తిని దేశీయంగానే కొన సాగించడం స్వయంసమృద్ధికి నిదర్శనంగా నిలుస్తుం దన్నారు. ఇక సైనికదళాలకోసం ధనుష్ గన్ వ్యవస్థలను, కె9 వజ్రా టి తుపాకి వ్యవస్థలనుంచి ఆధునీకరణదిశకు తీసుకువెళుతున్నట్లు తెలిపారు. 155ఎంఎం, 52 కాలిబర్ అటాగ్స్ తుపాకులతోపాటు భారీ రవాణా వాహనాలు, సాధారణ రవాణా వాహనాల కొనుగోలుకు కూడా ఆమోదం తెలిపింది. అలాగే హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌నుంచి ఆధునిక తేలికపాటి హెలికాప్టర్లకొనుగోలుకు సైతంఅనుమతులు మంజూరుచేసింది.

# వందరోజుల తర్వాత దేశంలో 796 కొత్తకేసులు నమోదు

**న్యూఢిల్లీ, మార్చి 17:** సుదీర్ఘకాలం తర్వాత దేశంలో గడచిన 24 గంటల్లో ఒక్కసారిగా కొత్తకేసులు పెరిగాయి. 796 మందికి వైరస్‌సోకినట్లు కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. క్రియాశీల కేసులు కూడా ఐదువేలకుపైగా దాటాయి. సుమారు 109 రోజుల తర్వాత దేశంలో కేసులు పెరుగుతున్నట్లు కేంద్రం గుర్తించి ఆయా రాష్ట్రాలను అప్రమత్తంచేసింది. ప్రస్తుతం కరోనా కేసులు దేశంలో 4.46,93,506వరకూ ఉన్నాయి. మరణాలుసైతం 5,30,795వరకూ ఉన్నట్లు తేలింది. తాజాగా ఐదుగురు వైరస్‌తోనే మృతిచెందినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కోకేసు చొప్పున నమోదయ్యాయి. దేశంలోక్రియాశీల కేసులు 5026వరకూ ఉన్నాయి. మొత్తం కేసుల్లో 0.01శాతంగా ఉన్నాయి. దేశంలో కరోనా రికవరీరేటు 98.80శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖప్రకటించింది. మరణాలరేటు కూడా 1.19శాతంగా ఉంది. ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో వివరాలప్రకారం దేశంలో ఇప్పటివరకూ 220.64 కోట్లవరకూ వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు స్పష్టం అవుతోంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక వ్యాక్సినేషన్ కార్యాచరణ మంచి ఫలితాలిచ్చింది.

# ప్రధాని మోడీపై కాంగ్రెస్ ఎంపి సభా హక్కుల ఉల్లంఘన నోటీస్



**న్యూఢిల్లీ, మార్చి 17:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఎంపి సోనియా, రాహుల్‌గాంధీలపై ప్రధాని మోడీ అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి రాజ్యసభ ఎంపి కెసి వేణుగోపాల్ నోటీసులు ఇచ్చారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధంకర్‌కు వేణుగోపాల్ తన నోటీసులు అందచేసారు. రాజ్యసభా కార్యక్రమాలు విధివిధానాలునైతిక ప్రవర్తన నిబంధన 188 ప్రకారం ఈ,నోటీసును ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలోమోడీ అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారన్నారు. నెహ్రూ కుటుంబాన్ని ప్రత్యేకించి సోనియా, రాహుల్ గాంధీలను కించపరిచేవిధంగా వ్యాఖ్యలుచేసారన్నారు. సభా హక్కుల ఉల్లంఘనకిందకు వస్తుందని వేణుగోపాల్‌చెప్పారు. గతనెలలో ప్రధానిమోడీ సభలోప్రసంగిస్తూ నెహ్రూ గాంధీ కుటుంబాలను వేలెత్తిచూపిస్తూ అనేక పథకాలకు వారిపేర్లను పెట్టుకున్నారని, అయితే వారంతా నెహ్రూను ఇంటిపేరుగా పెట్టుకునేందుకు మాత్రం భయపడుతున్నారని ఎద్దేవాచేసారు. నెహ్రూ గాంధీ కుటుంబాల 600 ప్రభుత్వపథకాలకు వారిపేర్లుపెట్టారని ప్రధానిమోడీపేర్కొన్నారు. అయితే భావితరాల నేతలు నెహ్రూను ఇంటిపేరుగా పెట్టుకునేందుకు ఎందుకు సంకోచిస్తున్నారని వారికి ఎందుకంత భయమని మోడీ ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే. కొన్ని తరాల వ్యక్తుల అవిరళ కృషితోనే భారత్ నిర్మాణం జరిగిందని గుర్తుచేసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలనుద్దేశించి మోడీచేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని వేణుగోపాల్ సభా హక్కుల ఉల్లంగన నోటీసులు ఇచ్చారు.

# 14.98 లక్షల ఎంఎన్‌రేగా కార్మికులకు నో ఆధార్‌లింక్ వీరికి జీతాలు ఎలా చెల్లిస్తారని లోక్‌సభలో ఖర్గే ధ్వజం

**న్యూఢిల్లీ, మార్చి 17:** దేశంలో ఎంఎన్‌రేగా పథకానికి సంబంధించి వేలాది ఖాతాలను ఆధార్‌తో లింక్‌చేయలేదని దీనివల్ల దినసరి కూలీలు ఈ పథకం ఫలితాలు పొంద లేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే ఆరోపించారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కావాలనే వీరి ఖాతాలను ఆధార్‌తో లింక్ చేయలేదన్నారు. ఆధార్‌లింక్ అయిన చెల్లింపు వ్యవస్థ తప్పనిసరిచేసిన తరుణంలో కార్మికులు వారి వేతనాలను పొందలేకపోతున్నారని ఆయన విమర్శించారు. దీనివల్ల ఆధార్ లింకింగ్‌కు గడువుతేదీ ముగిసిందని ఫలితంగా కార్మికులకు వేతనాలు అందడంలేదన్నారు. 14.98లక్షల ఎంఎన్‌రేగా కార్మికులు ఇప్పటికీ ఆధార్‌తో లింక్ కాలేదన్నారు. ఈ కార్మికులకు ఈ నెలాఖరువరకూ మాత్రమే గడువు ఇచ్చా రని, ఆ తర్వాత వీరికి వేతనాలు అందుతాయా లేక ప్రధాని వీరికి రిక్తహస్తం చూపిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీపై బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా విమర్శలను ఆయన తిప్పికొట్టారు. భారత సార్వ భౌమత్వాన్ని కించపరు



స్తున్నారని రాహుల్‌పై విమర్శలు చేస్తున్నారని, అంతేకాకుండా జాతివ్యతిరేక నేతగా మారుతున్నారన్నట్లు చెపు తున్నారని ఖర్గే ధ్వజ మెత్తారు. రాహుల్ ఎప్పుడైనా దేశవ్యతిరేకిగా ఉన్నారా అని అన్నారు. ప్రజాస్వా మ్యంలో దేశ వ్యతిరేకతపై ఎప్పుడైనా చర్చలుజరిపారా అని ప్రశ్నించారు. బిజెపి నాయకులే దేశవ్యతిరేకులని, భారత స్వాతంత్ర్య సంగ్రా మంలో ఎప్పుడూ పాల్గొనలేదని అన్నారు.అయితే వారుమాత్రం ఇతరులను దేశవ్యతిరేకులని పేర్కొంటుం టారని ఎద్దేవాచేసారు. నిరుద్యోగం, ద్రవ్యో ల్బణం పెరుగుదల సమస్యలను పక్కదారి పట్టించేందుకు బిజెపినేతలు రాహుల్‌ను తెరపైకి తెస్తున్నారని ఎద్దేవాచేసారు. పార్లమెంటులో రాహుల్ మాట్లాడేందుకు ఎందుకు ఆమోదించరని, ఎందుకు స్వాగతించరని ఖర్గే ప్రశ్నించారు. ఆదానిపై జెపిసి దర్యాప్తునకు అంగీకరించకుండా ఉండేందుకే పార్లమెంటులో ఈరగడను లేవనెత్తుతున్నారని అన్నారు. అధికారపక్షానికి నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై చర్చించే ధైర్యం లేదన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా గతంలోమోడీ అనేక సందర్భాల్లో మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని అన్నారు. లండన్‌లో రాహుల్ దేశానికివ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిరాన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బడ్జెట్ సమావేశాల్లో బిజెపి ఎంపిలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. అలాగే విపక్ష ఎంపిలు కూడా ఆదాని వ్యవహారంపై జెపిసి దర్యాప్తుజరిపించాలని పట్టు బడుతున్నాయి.

# నాలుగేళ్ల తర్వాత తొలిసారిగా రష్యాను సందర్శించనున్న జిన్‌పింగ్

**చైనా, మార్చి 17:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వచ్చే వారం రష్యాను సందర్శిస్తారని బీజింగ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత జిన్‌పింగ్ తొలిసారిగా రష్యాలో పర్యటించనున్నారు. ఆయన చివరిసారిగా 2019లో రష్యాను సందర్శించారు. అయితే జిన్‌పింగ్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు మార్చి 20 నుంచి మార్చి 22 వరకు రష్యాలో పర్యటించనున్నట్లు సమాచారం. ఈ పర్యటనలో వ్యూహాత్మక సహకారంపై ఇరు దేశాల అధ్యక్షులు చర్చించనున్నారు. అలాగే అంతర్జాతీయ వేదికపై రష్యా, చైనాల మధ్య సమగ్ర భాగస్వామ్యం వ్యూహాత్మక సహకారాన్ని మరింతగా పెంపొందించడంపై ఇరువురు నేతలు



చర్చిస్తారని రష్యా పేర్కొంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగిన యేడాది తర్వాత జరుగుతున్న చైనా అధ్యక్షుడు తొలి పర్యటన. ఒక వైపు యుఎస్ దాని మిత్ర దేశాలు రష్యాకు రహస్యంగా ఆయుధాలు మద్దతు అందిస్తోందంటూ చైనాపై ఆరోపణలు గుప్పించాయి. అదీగాక చైనా, రష్యా ఆరోపణలకు ఆజ్యం పోశాయి. కానీ చైనా మాత్రం వాటన్నింటిని ఖండిస్తూ తాము తటస్థవైఖరిని అవలంభిస్తున్నాం అని నొక్కి చెబుతోంది. అంతేకాకుండా గత నెలలో చైనా యుద్ధంపై 12 పాయింట్ల పొజిషన్ పేపర్లో అన్ని దేశాల సార్వభౌమాధికారం కోసం చర్చలత సమస్యను పరిష్కరించుకోవాలంటూ రష్యా ఉక్రెయిన్ దేశాలకు పిలుపునిచ్చిన విషయం విదితమే. ఇదిలా ఉండగా, చైనా విదేశాంగ మంత్రి ఉక్రెయిన్, రష్యాలను వీలైనంత త్వరగా శాంతి చర్చలు పునః ప్రారంభించాలని కోరారు. అలాగే అన్ని దేశాలు సంయమనం పాటిస్తాయని, వీలైనంత త్వరితగతిన శాంతి చర్చలు ప్రారంభించి పరిష్కార మార్గంలోకి రావాలని ఆశిస్తున్నామని చైనా విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ ఫోన్‌లో ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డిమిట్రో కులేబాలో అన్నారు.

# అమెరికాలో భారతీయ నటుడిపై కత్తితో దాడి

**వాషింగ్టన్, మార్చి 17:** అమెరికాలో భారతీయ నటుడిపై కత్తితో దాడి జరిగింది. అమెరికాలో పంజాబీ నటుడు అమన్ ధలివాల్‌పై గుర్తుతెలియని ఆగంతకులు కత్తితో దాడికి పాల్పడ్డారు. దీంతో అమన్ ధలివాల్‌కు గాయాలయ్యాయి. దీంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అమన్ ధలివాల్ గురువారం కాలిఫోర్నియాలోని ప్లానెట్ ఫిట్‌నెస్ జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా, దాడి జరిగింది. కొంత మంది గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడికి దిగారు. చుట్టు పక్కల ఉన్నవారు అక్కడికి చేరుకునే వరకే నిందిఉతలు తప్పించుకున్నారు. కింద పడిపోయిన అమన్ ధలివాల్‌ను దగ్గర్లోని ఓ ఆసుపత్రికలో అడ్మిట్ చేశారు. అయితే అమన్ ధలివాల్‌పై ఎవరు దాడి చేశారు. ఎందుకు దాడి చేశారు అనేది తెలియరాలేదు. అయితే అతనిపై దుండగులు దాడిచేస్తున్న దృశ్యాలు జిమ్‌లో ఉన్న సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. ప్రస్తుతం ఆ విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అమన్ ధలివాల్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ విషయమై ఆయన కుటుంబసభ్యులు, వైద్యులు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.

# కలెక్టర్ అనుమతిలేకుండానే ఎస్సీఎస్టీ భూముల సేకరణ యుపిలో యోగి ప్రభుత్వం చట్టసవరణ

**లక్నో, మార్చి 17:** యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. భిన్నంగా ఆలోచిస్తూ ఉత్తరప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడు. తాగా పట్టణాల్లో ప్రజలు నివాస అవసరాలకు అనుగుణంగా నిబంధనలు సవరించారు. యుపిలో రాజ్యాంగంలోని సెక్షన్ 42 ప్రకారం ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీల నుంచి భూమిని కొనుగోలు చేయాలంటూ కలెక్టర్ అనుమతి తీసుకోవాలి. అయితే ఇక నుంచి ఎస్సీ, ఎస్టీల నుంచి భూమి కొనుగోలు చేయడానికి కలెక్టర్ అవసరం లేదని



నిబంధన మార్చారు. సెక్షన్ 42లో యోగి ప్రభుత్వం మార్పులు చేస్తోంది. ఉత్తరప్రదేశ్ టౌన్‌షిప్ పాలసీ-2023ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కొత్త టౌన్‌షిప్ విధానం ప్రకారం, యుపిలో దళితులు, షెడ్యూల్డ్ తెగల భూమిని సేకరించడానికి ఇకపై కలెక్టర్ అనుమతి అవసరం లేదు. ఇదేకాకుండా 12.5 ఎకరాల స్థలంలో టౌన్‌షిప్ ఏర్పాటు చేయడానికి కూడా యోగి ప్రభుత్వం అవకాశం కల్పించింది. టౌన్‌షిప్ ఏర్పాటుకు రిజిస్ట్రీపై 50శాతం తగ్గింపు ఇవ్వాలని నిర్ణయించింది. నిజానికి ఉత్తరప్రదేశ్‌లో హైటెక్ టౌన్‌షిప్ విధానం ముగిసింది. పాత విధానం ప్రకారం ఇంటిగ్రేటెడ్ పాలసీలో 500 ఎకరాలు, హైటెక్‌లో 1500 ఎకరాలు తప్పనిసరి. ఇప్పుడు కొత్త విధానం ప్రకారం ప్రతిపాదిత విధానంలో 2 లక్షల లోపు జనాభా ఉన్న నగరంలో కనీసం 12.5 ఎకరాలు, ఇతర నగరాల్లో 25 ఎకరాల స్థలంలో కాలనీ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వనున్నారు. కాలనీ లోపలికి వెళ్లాలంటే 24 మీటర్లు, 12 మీటర్ల రోడ్డు తప్పనిసరి నిబంధన చేర్చారు. ఉత్తరప్రదేశ్‌లో క్రీడా సముదాయాలు కూడా నిర్మించాలని యోగి ప్రభుత్వం నిర్ణయించింది. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.

అలాగే ఆయా నగరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పాటు ఫిల్మ్ సిటీ, ఐటి సిటీ, మెడిసిటీ, ఎడ్యూకేషన్ సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. నోయిడా రోడ్లను రూపొందించిన విధంగా అన్ని నగరాల రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.



# ప్రధాని కార్యాలయ అధికారినంటూ హడావుడి చివరికి కటకటాలపాలైన వైనం

శ్రీనగర్, మార్చి 17: తాను ప్రధానమంత్రి కార్యాలయ అధికారినంటూ గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి జమ్మూకశ్మీర్ యంత్రాంగాన్ని మాయచేశాడు. అక్కడి ఉన్నతాధి కారులతో సమావేశాలు నిర్వహించాడు. ఫైవ్‌స్టార్ వసతి, బుల్లెట్ ప్రూఫ్ వాహనం, జడ్ ప్లస్ భద్రతతో హల్‌చల్‌చేశాడు. సరిహద్దుల్లోని సున్నిత ప్రాంతాల్లో పర్య టించాడు. చివరికి పోలీసులకు చిక్కి కటకటాల పాల య్యాడు. జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిర వివరాల ప్రకారం, ఆ వ్యక్తి పేరు కిరణ్ భాయ్ పటేల్. పిఎంఒ అడిషనల్ డైరెక్టర్ అని తనను తాను జమ్మూకశ్మీర్ అధికారులకు పరిచయం చేసుకున్నాడు.

ఈ క్రమంలో గత అక్టోబర్ నుంచి ఈ కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటిస్తున్నట్లు సమాచారం. అలాగే నియంత్రణ రేఖకు సమీపంలోని ఉరిలోని కమాన్ పోస్టు నుంచి శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌కు వెళ్లాడు.

# జోడో యాత్రలో వ్యాఖ్యలపై రాహుల్‌కి ఢిల్లీ పోలీసుల నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి 17:** భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శ్రీనగర్‌లో మహిళల సమస్యల గురించి చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ పోలీసులు ఆయనకు నోటీసులు జారీచేశారు. శ్రీనగర్‌లో రాహుల్ ‘మహిళలు ఇప్పటికీ లైంగిక వేధింపులకు గురవుతున్నారు’ అని వ్యాఖ్యానించారు. బాధితుల వివరాలు ఇస్తే తాము చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. రాహుల్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుల ఆధారంగా పోలీసులు రాహుల్‌కు పలు ప్రశ్నలతో కూడిన నోటీసు పంపించారు. లైంగిక వేధింపుల గురించి ఆయనను సంప్రదించిన మహిళల గురించిన వివరాలు ఇవ్వాలని కోరారు. శ్రీనగర్‌లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ‘మహిళలపై ఇప్పటికీ లైంగిక వేధింపులు జరుగుతున్నాయని విన్నాను’ అన్నారు. సదరు బాధితుల వివరాలను తెలియచేయాలని, తద్వారా వారికి భద్రత కల్పించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. చట్ట ప్రకారం నోటీసుకు తగిన సమయంలో స్పందిస్తామని కాంగ్రెస్ తెలిపింది. ప్రధాని మోడీ, అదానీల సంబంధాలపై రాహుల్ గాంధీ ప్రశ్నలతో ఈ ప్రభుత్వం తన పోలీసుల వెనుక దాక్కుంది. భారత్ జోడో యాత్ర పూర్తయిన 45 రోజుల తర్వాత ఢిల్లీ పోలీసుల నోటీసుల ద్వారా మహిళల వివరాలను కోరుతోంది. రాహుల్‌ను కలిసిన మహిళలు ఎవరు? వారు ఎదుర్కొన్న హింస ఏమిటని అడుగుతోంది. మేము నోటీసులకు చట్ట ప్రకారం తగిన సమయంలో స్పందిస్తాము. ప్రభుత్వం భయాందోళనలో ఉన్నట్లు ఈ నోటీసు ద్వారా అర్థం అవుతోంది.

# క్షీణించిన విదేశీ కరెన్సీ

**ముంబయి, మార్చి 17:** భారత విదేశీ కరెన్సీ ఖజానా క్షీణిస్తోంది. ఈనెల పదవ తేదీతో ముగిసిన వారంలో రెండు బిలియన్ డాలర్లకుపైగా క్షీణించాయి. 560 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు భారతీయ రిజర్వుబ్యాంకుప్రకటించింది. అంతకుముందు వారంలో 562.40 బిలియన్ డాలర్లుంటే ఈ వారంలో కేవలం 560 బిలియన్ డాలర్లు మాత్రమేఉన్నట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు రోజు రోజుకూ మారుతుండటంతో డాలర్‌కొనుగోళ్లకుగాను మార్కెట్ ప్రమేయంతో రిజర్వుబ్యాంకు జోక్యంచేసుకుంది.

లాభనష్టాల ఆధారంగా కూడా విదేశీ కరెన్సీ నిల్వలు ఉంటాయని ఆర్‌బిఐ అంచనావేసింది. గతవారంలో డాలరుతో రూపాయి మారకం 0.1శాతం క్షీణించింది.



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి నాయకురాలు డికె అరుణ తదితరులు

### టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై

## సిబిఐతో విచారణ జరిపించాలి

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 17, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పేర్కొన్నారు. చంచల్‌గూడ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న బిజెవైఎం నాయకులను ఆమె పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటున్నదని ఆరోపించారు. సిఎం కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ననలకు ప్రపంచంలోనే ఎవరూ సాటి రారని ఎద్దేవా చేసారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేస్తే నిరసనను తట్టుకోలేని రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నియంతృత్వ పోకడలతో జైలులో పెట్టించిందని ఆరోపించారు. ప్రశ్నా పత్రాల లీకేజీలో రాష్ట్ర ప్రభుత్వ హస్తం ఉందని, దీనికి సిఎం కెసిఆర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. నోటిఫికేషన్లు, నిరుద్యోగులకు కంటి తుడుపు చర్యగా మారుతున్నాయే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి చిత్త శుద్ధి లేదని విమర్శించారు. గ్రూప్ 1లో పలు అవకతవకలు జరిగియానలి, పోలీసు ఉద్యోగాలలో కూడా ఏమి జరిగింది అనేది అనుమానం కలిగిస్తుందన్నారు. ఇటువంటి సంఘటనలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమానించే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడానికి నిరుద్యోగ యువత నడుం బిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, జంగం స్వేతమధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### ప్రగతిభవన్ ముట్టడికి ఎఐఎస్‌ఎఫ్ ప్రయత్నం

### అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్‌సీ పరీక్షా ప్రతాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంఘం నాయకులు ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించారు. ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఏఐఎస్‌ఎఫ్ నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని.. బాధ్యులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఏఐఎస్‌ఎఫ్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

## గురుకుల విద్యార్థి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** సూర్యపేట జిల్లా చివ్వెల మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే బిసిగురుకుల పాఠశాలలో స్నానపు గదులు లేక నీళ్ల సంపు వద్ద స్నానం చేస్తున్న ఐదవ తరగతి విద్యార్థులైన పవన్, యశ్వంత్, సుశాంత్‌లపై ప్రక్కనే ఉన్న ప్రహారిగోడ కూలడంతో పవన్ అనేవిద్యార్థి అక్కడి క్కడే మృతి చెందగా ,యశ్వంత్ ,సుశాంత్‌లు తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్‌లోని నిమ్స్ కు తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఇతర బిసి సంఘాల ప్రతినిధులతో కలిసి శుక్రవారం నిమ్స్ కు చేరుకుని చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అనంతరం నిమ్స్ ఆసుపత్రి ఇంచార్జ్ డైరెక్టర్ బీరప్పను కలసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత ఆసుపత్రి వద్ద విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థుల ప్రాణాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేదని చాలీచాలని ఇరుకు గదుల, పాతభవనాలు, శిథిలా వ్యవస్థలో ఉండే భవనాలను ప్రభుత్వం అద్దెకు తీసుకుని బిసిగురుకులాలను నడిపిస్తుందన్నారు. దీంతో ఈగురుకులాలలో కనీస మౌళిక వసతులైన స్నానపు గదులు, మరుగుదొడ్లు, డైనింగ్ రూమ్స్, సరిపడాలేక రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

## రాష్ట్రంలో భారీగా రోడ్ల విస్తరణ

### 24,245 కి.మీ.రోడ్ల రహదార్ల విస్తరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్ల విస్తరణ భారీగా చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత 24,245 కిలోమీటర్ల నిడివిగల రహదార్లకు విస్తరించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జూన్ 2014లో అధికారం చేపట్టిన వెంటనే జరిపిన ఒక సమీక్ష సమావేశంలో ఈ విభాగాన్ని పటిష్టపరిచేందుకు ఒక బ్లూప్రింట్‌ను సిద్ధం చేసి రోడ్ల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించారు. మండల్ హెడ్ క్వార్టర్స్ నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్ కు డబుల్ లేన్ కనెక్టివిటీని విస్తరించారు. కొన్ని ప్రధాన జిల్లా రహదారులు,రాష్ట్ర రహదారుల రెండు లేన్లకు విస్తరించడం ద్వారా సామర్థ్యం పెరిగింది. వంతెనల నిర్మాణం,రింగ్ రోడ్లు,ప్రధాన పట్టణాలపై బైపాస్ లైన్లు విస్తరించారు. 2014 జూన్ మాసం నాటికి తెలంగాణ రాష్ట్రం రోడ్ నెట్‌వర్క్ స్థితి జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. మొత్తం రహదారి 24,245 కిలోమీటర్ల పొడవులో 28శాతం మాత్రమే అనగా 6761 కిలోమీటర్ల నిడివి ఉండేది. రోడ్ల నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంచి రహదారులు ఆర్థిక పురోగతికి కీలకం అనే వాస్తవాన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర రహదారులలో మెరుగైన రహదారి కనెక్టివిటీపై దృష్టి సారించింది. 2014లో 2.25 కిలోమీటర్లు/100 చదరపు కి.మీ. ఉన్న జాతీయ రహదారి సాంద్రత ఇప్పుడు 2023లో 4.45కి.మీ./100 చదరపు కి.మీ.కి పెరిగింది. గత ఎనిమిదన్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్ స్థితి 02-06-2014 నాటికి 6093 కిలోమీటర్లుగా ఉన్న డబుల్ లేన్ ఇప్పుడు 12,060 కిలోమీటర్లకు పెరిగింది. అదేవిధంగా నాలుగు లేన్ అంతకంటే ఎక్కువ 2014లో 669 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు 1154 కిలోమీటర్లకు పెరిగింది. రోడ్లు,రహదారుల విభాగంలో బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్' నిర్మాణ పనులలో భాగంగా కొత్త ప్రణాళికతో సాధ్యమైన చోట,అవసరమైన చోట నీటిని నిల్వ చేయడం కోసం,భూగర్భ జలాలు పెంచడం కోసం చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టారు. చెక్‌డ్యామ్ నిర్మాణంతో పోల్చినప్పుడు బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్ నిర్మాణ వ్యయం 45.50శాతంకి తగ్గించబడింది. 184 బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్ నిర్మాణాలలో 141 పూర్తయ్యాయి.
రాష్ట్రంలో రహదారి నెట్‌వర్క్‌ను పెంచడంలో ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో 8179 కిలోమీటర్ల నిడివిగల రెండు లేన్ రోడ్లు నిర్మించారు. 321 కిలోమీటర్ల 4 లేన్ రోడ్లు, 483 వంతెనలు పూర్తి చేశారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు ఇటీవలనే పునర్వ్యవస్థీకరించి 410 కొత్తగా ఇంజనీర్లు పోస్టులు మంజూరు చేశారు. దీనితో రోడ్లు భవనాల విభాగంలో ఇంజనీర్లు,సిబ్బంది సంఖ్య 3371కు పెరిగింది.

### నూతన వేరియంట్లతో ఆందోళన వద్దు..

# అప్రమత్తత అవసరం

- అర్హులందరూ వ్యాక్సిన్, ప్రికాషన్ డోసు తీసుకోవాలి
- అధికారులతో మంత్రి హరీశ్‌రావు సమీక్ష

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఆ రాష్ట్రంలోని ప్రజలు నూతన వేరియంట్లతో ఆందోళన చెందాల్సిన అసరం లేదని.. అయితే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచించారు. నూతన వేరి యంట్లతో పలు దేశాలు, రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుదల నేపథ్యంలో మంత్రి హరీశ్ రావు శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వ హించారు. రాష్ట్రంలో కరోనా పరిస్థితుల గురించి అన్ని విభాగాల వైద్యాధికారులతో చర్చించిన మంత్రి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. వివిధ రాష్రాష్టల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అయితే అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుందన్నారు. దగ్గు, జ్వరం, గొంతునొప్పి వంటి కొవిడ్ లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకొని, అవసరమైన వారు చికిత్స పొందాలని సూచించారు. కొవిడ్ వ్యాక్సినేషన్‌లో తెలంగాణ దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందని.. ముఖ్యంగా ప్రికాషనరీ డోసు పంపిణీ చేయడంలో మొదటి స్థానంలో ఉందని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటి వరకు 7.75 కోట్ల వ్యాక్సిన్లను అర్హులైన వారికి అందించడం జరిగిందన్నారు. 1.35 కోట్ల ప్రికాషన్ డోసులు పంపిణీ చేయగా.. 1.62 కోట్ల నప్రికాషన్ డోసు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. కొవిడ్ నుంచి తమను తాము రక్షించుకోవడంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు. అన్ని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి హరీష్ ఆదేశించారు. అవసరానికి సరిపడా కేంద్రం డోసులు సరఫరా చేయని నేపథ్యంలో పెరుగుతున్న కేసుల దృష్ట్యా మరిన్ని డోసులు ఇవ్వాలని కేంద్రానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో కోవిడ్ పరీక్షలు చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బీపీ, షుగరల్, కిడ్నీ సమస్యలు, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని.. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా అర్హులైన వారు తమ వంతుగా వ్యాక్సిన్‌ను తీసుకోవాలని మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి వైపరీత్యాలు బాధాకరం

### పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: మంత్రి నిరంజన్‌రెడ్డి

**మర్పల్లి మార్చి 17, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలు బాధాకరంరం ఈ సమయంలో రైతులు ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా ధైర్యాన్ని రల్పించడానికి ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడిలు అన్నారు శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా మర్పల్లి మంలంలో గురువారం కురిసిన బారీ వడగళ్ల వర్షానికి నష్టపోయిన పంటలను రాష్ట్ర రైతు బీమ ఆద్యక్షులు పల్ల రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివిధ శాఖల ఆధికారులు నాయకులతో కలసి మర్పల్లి కొత్లాపూర్ సిరిపూరం గ్రామాల్లో పంటనష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు పంట వివరాలను పెట్టుబడి రైతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడరాదని తాము వెన్నంటి వుంటామన్నారు పంట నష్టాన్ని అధికారులు అంచన వేసి కలెక్టర్‌కు పంపుతారని ఏమేరకు నష్టం జరిగిందో అంచనాలు వేసి రైతులను ఆదుకుంటమన్నారు మర్పల్లి మొమిన్‌పేట్ మండలాల్లో 13 గ్రామాల్లో ఈవిపత్తు జరిగిందన్నారు 2వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిసిందన్నారు. రైతుల సక్షేమం కోసం రైతు బీమ రైతు బందు వంటి పథకాలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రికి దక్కుతుందని అన్నారు రాష్ట్రంలో 72లక్షల 50 ఎకరాల్లో యాసంగి పంటలు సాగుచేస్తున్నారని మరో12లక్షల ఎకరాల్లో కురగాయలు పండ్లు సాగు జరుగుతుదన్నారు అకాల వర్షాల బారిన పడకుండా మార్చి నెలాకరు లోపు యాసంగి పంటలు చేతికి అందే విదంగారైతులు సాగుచేసుకోవాలనీ తెలిపారు. సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలనీ రైతుకు వ్యక్తి గత భీమా,ఉపాధిరంగాన్ని వ్యవసాయ రంగానికి అనుసందానం చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు కోరినా స్పందించడం లేదనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమీషనర్ రఘు నందన్‌రావు, ఉద్యానవన సంచా లకులు హనుమంత రావు,కలెక్టర్ నారాయణరెడ్డి, డిఆర్‌డిఓ విజయ కుమారి, వ్యవసాయశాఖ అధికారి గోపాల్,ఎడి వినోద్‌కుమార్, తహాశీల్దార్ జడ్పీటీసి మధుకర్, ఎంపిపి లతరమేశ్, వైస్‌ఎంపిపి మోహన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నాయబ్‌గౌడ్ నాయకులు శ్రీనివాస్, మధుకర్, గఫార్ సోయల్, అశోక్ తదతరులు పాల్గొన్నారు.



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

## పరీక్ష పత్రాల లీకేజీపై

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### సిఎం కెసిఆర్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంపై అంశంపై సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారంనాడు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. నీళ్లు, నిదులు, నియామకాలు నినాదంతో తెలంగాణ యువతను ఆకర్షించి మీరు అధికారంలోకి వచ్చారని, గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ఉద్యోగాల భర్తీ విషయంలో పదేపదే మోసం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో 1.92లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, యేడాది క్రితమే బిస్వాల్ కమిటీ నివేదిక స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ ఖాళీలను భర్తీ చేయాలన్న ఆలోచన చేయలేదన్నారు. సునిల్ నాయక్, భాషాలాంటి వందలాది మంది యువత నిరాశ నిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలోకూడా మీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. మీ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ జంగ్ సైరన్‌ల పేరుతో పోరాటాలు చేస్తే వాటిని కూడా పోలీసులను అడ్డుపెట్టి అణచి వేసే ప్రయత్నం చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు రూ.3106 భృతి ఇస్తానని, హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. తాజాగా మరో తొమ్మిదినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు, షెడ్యూల్ ప్రకటించారు. కనీసం ఈ కొన్ని ఉద్యోగాలనైనా సక్రమంగా పారదర్శకంగా భర్తీ చేస్తారని ఆశించాం. కానీ మీ అసమర్ధతత కారణంగా పేపర్ లీకులు,పరీక్షలు రద్దు చేసే దుస్థితి ఏర్పడింది అన్నారు. తప్పు చేసింది మీరైతే శిక్ష మాత్రం నిరుద్యోగు యువతకు ఎందుకు వేయాలి, పేపర్ల లీకేజీ స్కాం వెనుక ప్రభుత్వంలోని పెద్ద తలకాయల పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు మీరు పరీక్షలు రద్దుచేసి చేతులు దులుపు కుంటామంటే కుదరదు. ఈ పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా కంటి తుడుపు వ్యవహారం చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఉండదన్నారు. కేసులో నిందితులుగా ఉన్న వారికి మీ పార్టీతో పాటు బిజెపితో రాజకీయ సంబంధాలు ఉన్నట్లు విచారణ అధికారులు చెబుతున్నారు. పరీక్షలు రద్దు చేసి కీలకమైన ఈ అంశాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారనే భావన కలుగుతుంది. తక్షణం టిఎస్సీపిఎస్సీ బోర్డుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఐటి శాఖ బాధ్యత వహిస్తున్న మంత్రి కెటిఆర్‌ను భర్తరఫ్ చేయండి. టిఎస్సీపిఎస్సీ అన్ని వ్యవహారాలపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటామంటే చూస్తూ ఊరుకోమన్నారు. మీ స్పందనను భట్టి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు.

## సిఎం కెసిఆర్ సంకల్పం నెరవేరాలని కాంక్షిస్తూ కోలేటి ప్రత్యేక హోమం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం నెరవేరాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మన్ కోలేటి దామోదర్ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. రామగుండం గోదావరిఖనిలోని ఆయన స్వగృహంలో రెండు రోజుల పాటు వేదపండితుల ఆధ్వర్యంలో హోమాన్ని నిర్వహించారు.
దేశానికి సేవలందించాలన్న సంకల్పంతో స్థాపించిన బిఆర్‌ఎస్ పార్టీ దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాలని హోమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.
సిఎం కెసిఆర్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. రాజకీయంగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలిగిపోయి మనశ్శాంతి కలగాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## పేపర్ లీకేజీలో సిఎం కుటుంబసభ్యుల హస్తం

### కేసును సిబిఐకి అప్పగించి.. జనార్దన్‌రెడ్డిని తొలగించాలి

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఉద్యోగ పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంలో సిఎం కుటుంబసభ్యుల హస్తం ఉందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇప్పటి వరరకు జరిగిన పరీక్ష పేపర్ల లీకేజీలో కవిత, హరీష్‌రావు, కెటిఆర్‌లకు సంబంధం ఉందని ఆరోపించారు. 30లక్షల మంది నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిన ద్రోహులపై చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. అలాగే పేపర్ లీకేజీ అంశానికి సంబంధించిన నిందితులు ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డిల ప్రాణాలకు ప్రాణాపాయం ఉందని వారిని రక్షించకపోతే పేపర్‌లీకేజీలో ఉన్న పెద్దల విషయం తెలియదని వారిని కాపాడి వారినుంచి పూర్తి సమాచారం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన నివాసంలో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ గ్రూప్1 ప్రిమిలినరీ ఎగ్జామ్ రద్దు చేయాలని పార్టీ కార్యాలయంలో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభంచగా కెసిఆర్ తన పోలీసులను పంపి దౌర్జన్యంగా తమ ఆపార్టీ కార్యకర్తలపై దాడి చేసి, తలపులు పగులగొటిటన అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అరెస్ట్ చసి ఇంటికి తీసుకువచ్చి హౌజ్ అరెస్ట్ చేయగా ఇంట్లోనే దీక్ష కొనసాగించానని దీంతో ప్రభుత్వం దిగివచ్చి మధ్యాహ్నం పరీక్షలు రద్దు చేసిందని తెలిపారు. కాగా ఈపేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిట్ అధికారులు సిఎం దయాదక్షిణ్యాలతో పనిచేస్తారని వారి ద్వారా నిజాలు బయటకు రావని అందుకే కేసును సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా చైర్మన్ జనార్థన్‌రెడ్డిని తొలగించాలని గవర్నర్ ,రాష్ట్రపతిని కలుస్తామని ప్రకటించారు. అలాగే భవిష్యత్‌లోనూ తిరిగి ఈపరీక్షల నిర్వాహణ జనార్థన్‌రెడ్డి హాయంలో జరపవద్దని, నూతన బాడీ ఏర్పాటు చేయాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గ్రూప్1,ఏఈఈ,డిఏఓ ఎగ్జామ్స్ రద్దు చేయడం బిఎస్పీ,విద్యార్థుల విజయం అన్నారు. పార్టీలు అన్నీ నామ మాత్రంగానే మాట్లాడుతున్నాయని బండిసంజయ్ డ్రామలు చేస్తున్నారని ఆరోపించారు.



కేంద్ర మంత్రి వీరేంద్రసింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, మస్తాన్‌రావు తదితరులు

## బిసి విద్యార్థుల పథకాలకు 60 శాతం గ్రాంటు ఇవ్వండి

### కేంద్రసామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రసింగ్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు బిసివిద్యార్థుల కోసం అమలు చేసే ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, హాస్టళ్ల నిర్వహణ, గురుకుల పాఠశాలల నిర్వాహణ వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంటు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీధ మస్తాన్‌రావు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రసింగ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మార్యదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ ,సామాజిక అభివృద్ధికి ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదని పైగా రాష్ట్రాలు అమలు చేస్తున్న స్కీములకు గ్రాంటు ఇవ్వడం లేదన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు గ్రాంటు ఇవ్వాలని కోరామన్నారు. అలాగే జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా రెండు రాష్ట్రాలు నిర్వహిస్తున్న బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరరినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి మంత్రి స్పందిస్తూ హాస్టళ్లు, గురుకుల పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే వెంటనే గ్రాంట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈప్రతినిధి బృందంలో ఏపీ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు వెంగళరావు, రాంచందర్‌రావు తదితరులు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్‌తో గూడూరు నారాయణరెడ్డి భేటీ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌ను ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో గూడూరు ఫౌండేషన్ ద్వారా చేసపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, చేనేతలకు అసుయంత్రాలు, రజకులకు ఎలక్ట్రికక్ ఇస్త్రీ పెట్టెలను, నాయి బ్రాహ్మణులకు అత్యాధునిక వృత్తి యంత్రాలను, 800 మంది పేద విద్యాధికులైన నిరుద్యోగ యవకులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, వసతి కల్పించడం ద్వారా దాదాపు 280 మంది ప్రిలిమినరీ, ఈవెంట్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష కోసం అర్హత సాధించారని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎన్‌ఎమ్, ఆశా వర్కర్లు, పారిశుధ్య మహిళా కార్మికులను గౌరవిస్తూ పట్టుచీరలతో సత్కరించినట్లు వారికి చెప్పడం జరిగింది.

# దుర్ఘటనలపై ప్రభుత్వం స్పందన నిర్లక్ష్యంతో ఉంది

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**బేగంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** స్వప్నలోక్ అగ్నిప్రమాద ఘటన చాలాబాధాకరం అని దుర్ఘటనలు జరిగిన సమయంలో ప్రభుత్వం స్పందించే తీరు నిర్లక్ష్యంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గురువారం స్వప్నలోక్ కాంప్లెక్సు ప్రాంతాన్ని స్థానిక కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్, మహంకాళీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్‌తో కల్సి బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘ టనపై పూర్తిగా విచారణచేసి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. గతంలో జరిగిన ఘటనలతో ఏమి చర్యలు తీసుకుందో కమిటీలు, సమీక్షల పేరుతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందే తప్ప చేసిందేమిలేదన్నారు.
అధికార యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఇలాంటి ఘటనలు బహిర్గతం చేస్తున్నాయన్నారు. దుర్ఘటనలో ఎవరైనా చనిపోతే సంతాపం ప్రకటించడం లేదా నష్టపరిహారం ఇవ్వడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల కాలంలో సికిందరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాల్లో 30 మందికిపైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు.
ప్రభుత్వం సరియైన జాగ్రత్తలు పాటించకపోవడం అగ్నిప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం, నిబంధనలు సరిగా పాటించని వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పాటిస్తున్న మెతక వైఖరి కారణంగా అమాయకులు బలవుతున్నారని ఆయన ఆరోపించారు. ఫైర్ సేఫ్టీ నియమాలు పాటించని వారిపై చర్యలు తీసుకునేలా ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండి వెంట బిజెపి నేతలు ఉన్నారు.



స్వప్నలోక్ అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్



కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్ తదితరులు

## కవులు సామాజిక సమస్యలను అంశాలుగా తీసుకోవాలి

### రాష్ట్రస్థాయి కవిసమ్మేళనంలో ఆచార్య కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 17, ప్రభాతవార్త:** కవులు భావ కవిత్వం, భక్తి కవితల కన్నా నేటి సామాజిక అంశాలు తీసుకోవాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో తెలంగాణ భాషా చైతన్య సమితి అధినేత బడేసాబ్, వెంకటమ్మ యాదవ్, పాలడుగు నాగయ్య కళాపీఠం, లక్ష్యసాధన ఫౌండేషన్ తదితర సంస్థల నిర్వహణలో రాష్ట్ర స్థాయి కవిసమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ కథలు, నవలలు గతంలో విరివిగా రచయిత్రులు రాసేవారని, నేడు కవిత్వం పుష్కలంగా వెలువడుతుందని అన్నారు. ఎంచుకున్న అంశంతో పాటు శైలి వ్యక్తీకరణ కవిత లక్షణం అని వివరించారు. సాహితీ విమర్శకుడు రామకృష్ణ చంద్రమౌళి అధ్యక్షత వహించిన సభలో సామాజికవేత్త రఘురాములు, చంద్రమౌళిలను సత్కరించారు. శ్రీనివాస్‌యాదవ్, సరోజినిదేవి, ప్రజ్ఞారాజు, మల్లెపూల వెంకటరమణ పాల్గొన్న సభకు బడేసాబ్ స్వాగతం పలికారు.

## ప్రశ్నపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద శాంతియుత నిరసన చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. బిజెపి కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జిని కూడా ఖండిస్తున్నారు. పై నుంచి ఆదేశాలు లేనిదే ప్రశ్నాపత్రాల లీక్‌తో మోసపోయామని భావించిన వందలాది మంది యువకులు, బిజెపి నాయకులు కార్యకర్తలపై పోలీసులు దాడి చేయలేరు. మహిళలను సైతం విచక్షణారహితంగా కొట్టారు. పోలీసుల లాఠీచార్జీలో పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాలయ్యారు. సంజయ్ కుమార్ అరెస్టు చేసో, ప్రజలపై దౌర్జన్యానికి పాల్పడో ఈ స్కాం నుంచి బయటపడొచ్చని కెసిఆర్ భావిస్తే అవివేకమే అవుతుందన్నారు. ఈమొత్తాం స్కాంపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ చేయించడానికి కెసిఆర్ ఎందుకు వెనకాడుతున్నారు? ఆయన ఎందుకు నోరు విప్పడం లేదు? ఎవరిని రక్షించేందుకు చూస్తున్నారని ఆయన అన్నారు.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అంతర్జాతీయ కోర్టు అరెస్టు వారంట్ జారీ



**హేగ్, మార్చి 17:** అంతర్జాతీయ నేర విచారణ కోర్టు ఐసిసి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిం పుతిన్‌కు అరెస్టువారెంట్ జారీచేసింది. ఉక్రెయిన్‌పై ఏడాదికాలంగా యుద్ధంచేస్తున్న పుతిన్ యుద్ధనేరాలకు పాల్పడినట్లు అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు పుతిన్‌కు అరెస్టువారంట్ జారీచేసింది. మారియా అలెక్సెవ్నా ల్వోవా, బెలోవాలపైనా అరెస్టు వారంట్లు జారీచేసింది. వీరు పుతిన్ కార్యాలయంలో బాలల హక్కులపరిరక్షవిభాగం కమిషనర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 17వ తేదీ ఈ అరెస్టువారంట్ జారీ అయిందని ఉక్రెయిన్‌నుంచి అక్రమంగా చిన్నారులను కిడ్నాప్‌చేసి వారిని హింసిచే నేరాలకు పాల్పడుతున్నట్లు కోర్టుకు అభియోగాలువెళ్లాయి. రష్యా సమాఖ్యకు ఉక్రెయిన్‌ణుంచి అక్రమంగా ప్రజలను చట్టవ్యతిరేకంగా తరలించడం అందులోనూ చిన్నారులను కిడ్నాప్‌చేయడం వంటి వాటికి రష్యాసైనికులు పాల్పడ్డారని, అందుకు పుతిన్ బాధ్యత వహించాలని అంతర్జాతీయ నేర విచారణకోర్టు భావించింది. ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో పుతిన్‌సేనలు విచక్షణా రహితంగాయుద్ధనేరాలకు ప్పాలడినట్లు అంతర్జాతీయ కోర్టుకు ఫిర్యాదులు అందాయి. అయితే రష్యా అంతర్జాతీయ కోర్టు పరిధిని గుర్తిస్తుందా అన్నది ఇపుడు ప్రశ్నగా ఉంది. అంతేకాకుండా ఉక్రెయిన్‌నుంచి తరలించిన జనాభాను తిరిగి అప్పగించబోదని కూడా తెలుస్తోంది.

## టిఎస్‌పిఎస్‌ది పెద్ద స్కాం

### టిఎస్‌పిఎస్‌సి ముట్టడికి షర్మిల పిలుపు...

### షర్మిలను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌ది పెద్ద స్కాం అని, ఇది అందరూ కుమ్మక్కై చేసిన స్కాం అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం టిఎస్‌పిఎస్‌పి ముట్టడికి షర్మిల పిలుపు నిచ్చింది. షర్మిల ఇంటి నుంచి బయలు దేరగానే ఆమె వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు.టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ సిబిఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. బోర్డు చైర్మన్ దగ్గర నుంచిమంత్రుల స్థాయిలో హస్తం ఉందన్నారు. ప్రశ్నాపత్రాలు కావలనే లీక్ చేశారని, బోర్డు మొత్తాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిట్‌తో కాదు, సిట్ మీకు అనుకూలంగా దర్యాప్తుచేస్తుందన్నారు. వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు

≫ కూడా లీకైనట్టు తెలియడంతో అప్పటికే ఈ ఏడాది జనవరి 22న నిర్వహించిన ఎఇఇ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ఈ నెల 15న టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. పేపర్ లీకేజ్ వ్యవహారంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. టీఎస్‌పీఎస్సీ ఆఫీసులో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్, టెక్నికల్ ఎక్స్ ఫర్ట్ కలిసి పేపర్ లీకేజీకి పాల్పడినట్టు పోలీసులు గుర్తించడంతో.. వారిని .. వారితోపాటు కేసులో ఇన్‌వాల్యుఅయిన వారిని సిట్ విచారణ జరిపింది. సిట్ విచారణలో ఎఇఇ తోపాటు డిఎఒ మరియు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కూడా లీకైనట్టు సిట్ అధికారులు గుర్తించారు. దీంతోపాటు మరింత సమాచారాన్ని కూడా సిట్ అధికారులు టీఎస్‌పీఎస్సీకి అందించారు. దీంతో సిట్ సమర్పించిన నివేదిక ఆధారంగా కమిషన్ ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సమావేశంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను, ఎఇఇ, డిఎఒ పరీక్షలను కూడా రద్దు చేయాలని కమిషన్ నిర్ణయించింది. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన కమిషన్.. పరీక్షను తిరిగి జూన్ 11న నిర్వహించాలని నిర్ణయించింది. టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఎఇఇ, డిఎఒ పరీక్షలను కూడా రద్దు చేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది. పేపర్ లీకేజ్ వ్యవహారంలో దర్యాప్తు చేపట్టిన స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ టీమ్(సిట్) సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకొని శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమైన కమిషన్ ఇప్పటి వరకు జరిగిన పరీక్షల్లో గత ఏడాది అక్టోబర్ 16న జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది. తిరిగి ఈ పరీక్షను జూన్ 11న నిర్వహించాలని నిర్ణయించినట్టు ప్రకటించింది. అలాగే ఈ ఏడాది జనవరి 22న జరిగిన ఏఈఈ పరీక్షను ఫిబ్రవరి 26న జరిగిన డీఏవో పరీక్షలను కూడా రద్దు చేస్తున్నట్టు కమిషన్ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రద్దుచేసిన పరీక్షలను ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# బిజెపిని గద్దెదించితేనే దేశానికి రక్షణ

- మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీ మోడీకి కవలలు
- ప్రతిపక్ష నాయకులే లక్ష్యంగా ఇడి, సిబిఐల దాడులు
- సిపిఎం జనచైతన్య యాత్ర ప్రారంభ సభలో సీతారాం ఏచూరి



**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీని గద్దిదించితేనే దేశానికి రక్షణ ఉంటుందని సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఫెడరలిజం ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ మతోన్మాదం, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో జనచైతన్య బస్సు యాత్రను వరంగల్ నుంచి ప్రారంభించింది. ఈ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీతారాం ఏచూరి పాల్గొని బస్సు యాత్రను ప్రారంభించారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ నాయకత్వంలో ఈ యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో పార్టీ రాస్ర్టట కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, చెరుపల్లి సీతారాములు, జి నాగయ్య, జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మికి ఎర్రజెండా కండువాలను వారిలో మెడలో వేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రకు సంబంధించిన పాటల సీడీని కూడా ఆవిష్కరించారు. మోడీ పాలనలో రాజ్యాంగ మూలస్థంబాలైన ఆర్థిక స్వావలంబన, లౌకిక ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఫెడరలిజంపై దాడి జరుగుతుందని సీతారాం ఏచూరి విమర్శించారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రజా ఉద్యమాలపై నిర్భందాన్ని ప్రయోగిస్తుందన్నారు. మోడీ నేతృత్వంలో మతోన్మాద రాజకీయాలు, కార్పొరేట్ దోపిడీ కవల పిల్లలుగా అవతరించాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నదని మండిపడ్డారు. ప్రతిపక్ష రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా అక్కడి ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర చేస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులే లక్ష్యంగా ఈడీ, సీబీఐ, ఐటీ వంటి రాజ్యాంగ సంస్థలు దాడులు చేస్తూ.. హింసిస్తున్నాయన్నారు. దేశంలోనే పెద్ద కుంభకోణం చేసిన అదానీ సంస్థ అక్రమాలకు పాల్పడిందని.. దానిపై నిగ్గు తేల్చేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా.. ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. అదానీ తప్పే లేదని మోడీ కితాబు ఇస్తున్నాడని అన్నారు. గుజరాత్‌లో మోడీకి అదానీ చేసిన సహాయానికి ఇప్పుడు దేశంలోని ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు, జాతీయ రహదారులను కట్టబెడుతున్నారని ఏచూరి విమర్శించారు. దేశంలో బీజేపీకి వచ్చిన ఓట్లు కేవలం 37 శాతమేనని.. ఇంకా 63 శాతం మంది ప్రజలు వారికి వ్యతిరేకంగా ఓటేశారని గుర్తు చేశారు. గుజరాత్‌లో బీజేపీ గెలిచినా హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. త్రిపురలో గతంలో గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు ఓడిపోయారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వాన్ని అధికారం నుంచి గద్దెదించితే ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయొచ్చని చెప్పారు. ప్రజలందరూ ప్రజా ఉద్యమాలను బలపర్చాలని సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. సీపీఎం ప్రారంభించిన జన చైతన్య యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. బీజేపీకి వ్యతిరేకంగా అన్ని శక్తులు కలిసి ఐక్యంగా పోరాడాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలం దేశాని ప్రమాదకరమన్నారు. కేసీఆర్, కవిత తప్పు చేస్తే విచారణ చేయొచ్చని అన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీల నాయకులే లక్ష్యంగా చేసుకొని విచారణ సంస్థలు చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తమ్మినేని డిమాండ్ చేశారు. పేదలకు అండగా ఎర్రజెండా ఎప్పటికీ పోరాడుతుందని స్పష్టం చేశారు. జక్కలొద్దిలో మాజీ ఎమ్మెల్యేలు ఆక్రమించుకున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏకకాలంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కసరత్తు



### రాజ్యాంగ సవరణలతోపాటు పార్టీల ఏకాభిప్రాయం తప్పనిసరి

### లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు

**న్యూఢిల్లీ, మార్చి 17:** కేంద్ర ప్రభుత్వం ఏకకాలంలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహిం చేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేస్తోంది. దీనివల్లప్రభుత్వ ధనం దుబారా తగ్గుతుందని, వ్యయాన్ని ఆదాచేయగలుగుతామని చెపు తోంది. అయితే ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలు, రాజ్యాంగ సవరణలు, రాజకీయ పార్టీల న్నింటినీ ఒకేవేదికపైకి తీసుకువచ్చే ప్రయత్నాలుచేయాల్సి ఉందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు పేర్కొన్నారు. ఈ భారీ కసరత్తును పూర్తిచేసేముందు అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరపాల్సి ఉందని న్యాయశాఖ మంత్రి లోక్‌సభలో స్పష్టంచేసారు. ఎన్నికలసంఘాన్ని కూడా ఇందుకోసం సంప్రదిస్తామన్నారు. ప్రస్తుతం ఈ అంశం ఇపుడు లాకమిషన్ పరిదిలో ఉందని ఆచరణ సాధ్యమైన రోడ్‌మ్యాప్‌కోసం ప్రస్తుతం ప్రణాళిక రూపకల్పన జరుగుతోందని రిజిజు చెప్పారు. ఏకకాలంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నిర్వహణ వల్ల ప్రభుత్వ ధనం ఆదా అవుతుందని పరిపాలనాపరంగాను, న్యాయపరంగా కూడా అధికార యంత్రాంగంపై భారం కూడా తగ్గుతుందని అన్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణ అధికార యంత్రాంగానికి శిరోభారంగా మారుతున్నదని అన్నారు. అలాగే రాజకీయ పార్టీలకు కూడా కొంతమేర సమయం, ధనం కూడా ఆదా అవుతుందని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కూడా ఈ కార్యాచరణ ఎంతోప్రయోజనకారి అవుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా వేరువేరు ఎన్నికల నిర్వహణ వల్ల సుదీర్ఘకాలం ఎన్నికల నియమావళి కూడా అమలులో ఉంటున్నదన్నారు. ఇప్పటికే ఎదురయ్యే సమస్యలను కూడాక్రోడీకరించి వాటిపై అధ్యయనం జరుగుతున్నదన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగంలోని అధికరణాలకు కనీసం ఐదు అధికరణాలకు సవరణలు చేయాల్సి ఉంటుందని, 83వ అధికరణం పార్లమెంటు కాలపరితిని నిర్ణయిస్తుందని, 85వ అధికరణం రాష్ట్రపతి లోక్‌సభను రద్దుచేయడంపై ఉంటుందని, అలాగే 172వ అధికరణం రాష్ట్ర అసెంబ్లీల కాలపరిమితి, 174వ అధికరణం రాష్ట్ర అసెంబ్లీల రద్దును నిర్దేశిస్తోందని, అలాగే 356వ అధికరణం రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనను నిర్దేశిస్తోందని రిజిజు చెప్పారు. ఈ ప్రతిపాదన అమలుకు వచ్చేముందు అన్ని రాజకీయ పార్టీలనుంచి ఏకాభిప్రాయ సాధన కూడా అవసరం అవుతుందని తెలిపారు. అలాగే అన్ని రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయం కూడా తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి వివరించారు. అదనపుసంఖ్యలో ఇవిఎంలు, వివిపాట్‌లు కూడా సేకరించాల్సి ఉంటుందని, ఇందుకు భారీ మొత్తం అవసరం అవుతుందని, వేలకోట్లు కూడా అవసరం కావచ్చని అన్నారు. ఒక ఇవిఎం కాలపరిమితి 15 ఏళ్లు మాత్రమే ఉంటుందని, దీన్నిబట్టిచూస్తే ఒక్కొక్క ఇవిఎంలేదా వివిపాట్‌ను మూడు లేదా నాలుగు సార్లు మాత్రమే ఎన్నికల్లో వినియోగించగలుగుతామని ప్రతి 15 ఏళ్లకోపర్యాయం భారీ మొత్తంకూడా నిధులు ఖర్చు ఉంటుందని ఆయన వివరించారు. అలాగే ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు అదనపు పోలింగ్ సిబ్బంది, సెక్యూరిటీ దళాలు కూడా అవసరం అవుతాయన్నారు. పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈమేరకు ఒక నివేదిక ఇస్తూ దక్షిణాఫ్రికాలో ప్రాదేశిక సంస్థలకు, జాతీయ ఎన్నికలకు ఏకకాలంలో నిర్వహించిందని మున్సిపల్ ఎన్నికలు రెండేళ్ల తర్వాత నిర్వహించినట్లు తెలిపారు. అలాగే స్వీడన్‌లో పార్లమెంటు అక్కడ రిక్స్‌డ్యాగ్‌గా పిలుస్తారు. ప్రాదేశిక మండళ్లు, కౌంటీ మండళ్లు, స్థానిక సంస్థలు, మున్సిపల్ అసెంబ్లీలకు ఒక నిర్దిష్టమైన తేదీకి అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తారని, నాలుగేళ్లకోసారి సెప్టెంబరులోని రెండో ఆదివారంనిర్వహిస్తారని తెలిపారు. ఇక బ్రిటన్‌లో అయితే పార్లమెంటు నిర్దిష్టమైన పార్లమెంటు చట్టానికి లోబడి ఉంటుంది. ఇందుకోసం 2011లోనే పార్లమెంటు కాలపరిమితి చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చినట్లు తెలిపారు.



అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల కూలిపోయిన సైనిక హెలికాప్టర్ ఘటనలో మృతి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌భానురెడ్డి భౌతిక కాయానికి శుక్రవారం బేగంపేట ఏయిర్ స్టేషన్‌లో నివాళులర్పిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తదితరులు

### ఎంఎల్ఎలకు ఎర కేసు..

## సిబిఐ, ప్రతివాదులకు సుప్రీం నోటీసులు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసుకు సంబంధించి సిబిఐతో పాటు ఈ కేసులో ప్రతివాదులుగా వున్న వారికి సుప్రీం కోర్టు శుక్రవారం నాడు నోటీసులు జారీ చేసింది. ఈ కేసును సిబిఐకి ఇస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేయడం తెలిసిందే. దీనిపై సుప్రీంలో కొనసాగుతున్న విచారణ రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసు విచారణ వేసవి కాలం సెలవుల తరువాత జూలై 31వ తేదీన విచారిస్తామని ఇప్పటికే సుప్రీం కోర్టు ప్రకటించడం తెలిసిందే. అయితే దీనిపై సిబిఐ సహా ఈ కేసులో ప్రతివాదులుగా వున్న వారికి నోటీసులు ఇచ్చే విషయమై సుప్రీం కోర్టులో శుక్రవారం నాడు వాదనలు జరిగాయి. ఈ కేసులో కేంద్రాన్ని కూడా ప్రతివాదిగా చేర్చాలన్న రాష్ట్ర సర్కారు వాదనలను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. కేంద్రం మినహా ఇతర ప్రతివాదులకు నోటీసులు ఇచ్చి దీనిపై తదుపరి విచారణను జూలై 31వ తేదీకి వాయిదా వేసింది.

## మారిన సూత్రధారి

≫ సోర్సింగ్ ఉద్యోగి అట్ల రాజశేఖర్ అలియాస్ రాజశేఖర్ రెడ్డిగా తేలింది. ఇంతకు ముందు ప్రభుత్వ టెక్నాలజి విభాగంలో పనిచేసిన రాజ శేఖర్ ఉద్దేశ పూర్వకంగానే టిఎస్‌పిఎస్‌సిలో చేరినట్లు సిట్ తేల్చింది. టిఎస్‌పిఎస్‌సిలో చేరితే ఏదైనా పరీక్షల పేపర్‌ను లీక్ చేసి దండిగా డబ్బులు సంపాదించవచ్చనే ఆశతోనే అతను వచ్చినట్లు సిట్ తేల్చింది. అనుకున్నట్లుగానే టిఎస్‌పిఎస్‌సిలో చేరి సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తూ కమిషన్‌లో కీలక సమాచారాన్ని దొంగిలించాడని సిట్ విచారణలో తేలింది. దీని తరువాత కారుణ్య నియామకంలో టిఎస్‌పిఎస్‌సిలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరిన ప్రవీణ్‌తో సంబంధాలు ఏర్పరచుకుని పరీక్షల పేపర్ లీక్ స్కాంకు తెరలేపాడని సిట్ తేల్చింది. ఒక పథకం ప్రకారం గ్రూప్ 1 మెయిన్స్, ఎఈ, టౌన్ ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్‌తో పాటు మొత్తం ఐదు పరీక్షలకు సంబంధం చిన ప్రశ్నలను రాజశేఖర్ తన పెన్ డ్రైవ్‌ను ఉపయోగించి కాజేశాడని సిట్ తేల్చింది. ఇందుకోసం టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకర లక్ష్మీ అనే ఉద్యోగి కంప్యూటర్‌ను హ్యాక్ చేశాడని, ఆ తరువాత ఆ కంప్యూటర్ పాస్ వర్డ్‌ను తస్కరించి అందులో నుంచి ఐదు పరీక్షల ప్రశ్నలను గత ఫిబ్రవరి నెల 27 వ తేదీన డౌన్‌లోడ్ చేసుకున్నట్లు సిట్ తేల్చింది. మొదట శంకర లక్ష్మీ కంప్యూటర్ పాస్ వర్డ్‌ను ఆమె టేబుల్‌పై వున్న లాంగ్ బుక్ నుంచి దొంగిలించినట్లు రాజశేఖర్ చెప్పగా, తాను కంప్యూటర్ పాస్ వర్డ్‌ను ఎలాంటి లాంగ్ బుక్‌పై రాసి వుంచలేదని శంకర లక్ష్మీ చెప్పిందని సిట్ వెల్లడించింది. అయితే ఏదో ఒక సమయంలో ఆమె కంప్యూటర్‌ను వాడుతున్న సమయంలో పక్కనే వుండి పాస్ వర్డ్‌ను రాజశేఖర్ దొంగిలించి వుంటాడని సిట్ అనుమానించింది. టెక్నాలజి వాడకంలో ప్రావీణ్యం వుం డడంతో అతనికి ఇలాంటివి సాధ్యమేనని సిట్ భావించింది. కాగా శంకర లక్ష్మీ కంప్యూటర్ నుంచి తాను కాజేసిన ఐదు పరీక్షల ప్రశ్నా పత్రాలను రాజశేఖర్ తనకు న మ్మకంగా వున్న ప్రవీణ్‌కు ఇచ్చాడని సిట్ తేల్చింది. కాగా ఇందులో మొదట ఎఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని ప్రవీణ్ తనతో చాలా కాలంగా సన్నిహితంగా వున్న రేణుకకు పది లక్షల రూపాయలకు విక్రయించాడని సిట్ తేల్చింది. ఈ ప్రశ్నా పత్రాన్ని రేణుక తన బంధువులైన ఇద్దరు యువకులకు 20 లక్షల రూపాయలకు అమ్మి 13.5 లక్షల రూపాయలకు అమ్మినట్లు ప్రవీణ్‌కు అబద్దం చెప్పినట్లు సిట్ తేల్చింది. తనకు అందిన ప్రశ్నా పత్రం పేపర్ ద్వారా 13.50 లక్షల రూపాయలు వ చ్చిందని, ఇందులో 3.5 లక్షల రూపాయలు తాను కమీషన్‌గా తీసుకుని, పది లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ప్రవీణ్‌తో చెప్పిందని సిట్ తేల్చింది. ఎఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని కేవలం ఇద్దరికే తాను విక్రయించినట్లు రేణుక చెబుతున్నా ఆమెను కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అసలు నిజాలు వెలుగుచూసే వీలుందని సిట్ భావిస్తోంది. ఎఈ పరీక్షలతో పాటు టౌన్ ప్లానింగ్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం కూడా రేణుక చేతికి అందివుంటుంద ని సిట్ భావిస్తోంది. దీనిపై స్పష్టత కోసం నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవ సరం వుందని సిట్ భావిస్తోంది.

**నిందితులకు ఆరు రోజుల కస్టడీ...**

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పరీక్షల పేపర్ లీక్ స్కాంలో అరెస్టయిన తొమ్మిది మంది నిందితులకు ఆరు రోజుల పాటు పోలీసు కస్టడీ ఇస్తూ నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చింది. ఈ కేసులో అరెస్టయిన అందరిని పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ పోలీసులు కోరగా దీనిపై విచారించిన కోర్టు ఆరు రోజుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీచేసింది. ఈ విచారణ శని వారం నుంచి జరగనుంది. మరోవైపు ఈ స్కాంలో కీలక నిందితుడైన ప్రవీణ్ గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 103 మార్కులు రావడంపైనా సిట్ విచారణ చేబట్టింది. రాజశేఖర్ కాజేసిన ఐదు పరీక్ష లకు సంబంధించిన ప్రశ్నా పత్రాలలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ కూడా వుండడంతో దీనిని కచ్చితంగా ప్రవీణ్ వాడివుంటాడని సిట్ అధికారులు భావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో ఆగని అగ్నిప్రమాదాలు

### నిన్నటి వరకు జనావాసాల మధ్య వాణిజ్య సంస్థలు, గోదాముల్లో మంటలు, నేడు బహుళ అంతస్తుల భవనంలో భారీ ప్రమాదం

### పుష్పాంజలి ఘటన తరువాతైనా మేలుకోని ప్రభుత్వం



**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** జంట నగరాలలో వరుస అగ్ని ప్రమాదాలు ఆయా ప్రాంతాల ప్రజలను భీతిల్లేలా చేస్తున్నాయి. నిన్నటి వరకు నగరంలోని జనావాసాల మధ్య ఫ్యాక్టరీలు, హోటళ్లు, గోదాముల్లో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోగా గురువారం నాడు సికింద్రాబాద్‌లోని పురాతనమైన స్వప్నలోక్ కాంప్లెక్స్ బ హుళ అంతస్తుల భవనంలో చెలరేగిన భారీ అగ్ని ప్రమాదం ఆరుగురి ప్రాణాలను బలిగొంది. గత జనవరి నెల 19వ తేదీన రాంగోపాల్‌పేట్‌లోని ఓ అరంతస్తుల భవ నంలో సంభవించిన భారీ అగ్ని ప్రమాదం ముగ్గురు కార్మికులను బలిగొనడం తెలిసిందే. దీని కారణంగా చుట్టుపక్కన గల పలు బస్తీల ప్రజలను ఉన్నపళంగా ఇళ్లను ఖాళీ చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో అగ్ని ప్రమాదంలో మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శాఖ రాష్ట్ర చరిత్రలోనే 90కి పైగా ఫైర్ ఇంజన్లను వాడాల్సి వచ్చింది. ఇక్కడి మంటలను అదుపు చేసేందుకు జంట నగరాలు, శివార్లలోని అన్ని అగ్నిమాపక కేంద్రాలకు చెందిన ఫైర్ ఇంజన్లను తరలించాల్సి వచ్చింది. నగరంలో గడచిన 10 నెలల వ్యవధిలో ఇది నాలేగవ భారీ అగ్ని ప్రమాదంగా చెప్పాలి. గత ఏడాది మార్చి నెలలో సికింద్రాబాద్‌లోని బోయిగూడ వద్ద టింబర్ డిపో, స్క్రాప్ డిపోలలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 11 మంది బిహార్ వలసకూలీలు సజీవ దహనం అవడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. దీని తరువాత గత సెప్టెంబర్ నెలలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో గల రూబీ హోటల్‌లో సంభవించిన ప్రమాదంలో ఎనిమిది దుర్మరణం చెందారు. ఆ తరువాత రాంగోపాల్‌పేట్ ఘటన మరింత కలకలం రేపింది. ఈ ఘటనలకు భిన్నంగా స్వప్నలోక్ కాంప్లెక్స్ దుర్ఘటన జరిగిందని చెప్పాలి. కోఠిలోని పుష్పాంజలి కాంప్లెక్స్‌లో 2006, 2009లలో జరిగిన రెండు భారీ అగ్ని ప్రమాదాలు స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో చెలరేగిన ప్రమాదానికి దగ్గర పోలిక వుందని నిపుణులు అంటున్నారు. నగరంలో ని బహుళ అంతస్తుల భవనాలలో సగానికి పైగా ఫైర్ సేఫ్టీ అనుమతులు లేనివే కావడం గమనార్హం.

దేశంలో ఐదవ అతిపెద్ద నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరంలో అనేకచోట్ల కాలనీలు, జన సమ్మర్థం ఎక్కువగా వున్న బస్తీలలో వేల సంఖ్యలో అపార్ట్ మెంట్లు నెలకొనడం తెలిసిందే. ఇందులో మెజారిటీ అపార్ట్‌మెంట్లకు అనుమతులు కూడా వుండడం లేదనేది విదితమే. అక్రమ భవనాలతో పాటు రెండు నుంచి నాలు గు దశాబ్దాల క్రితం నిర్మాణమైన బహుళ అంతస్తుల భవనాలకు సరైన మరమ్మత్తులు లేకపోవడంతో వాటి జీవిత కాలం కుంచించుకు పోతోంది. దీనివల్ల చాలాచోట్ల ఈ అపార్ట్‌మెంట్లలో పెచ్చులు వూడి కిందవున్న వారిపై పడుతున్నాయి. ఐదేళ్ల క్రితం ప్యారడైజ్ సర్కిల్‌లో గల ఓ బహుళ అంతస్తుల భవనం బీటలువారి కూలేందుకు సి ద్ధంగా వుండగా బల్దియా అధికారులు కొంతకాలం మూసివేయించి ఆ తరువాత మళ్లీ అంతా ఒకే అనేశారు. ఇప్పుడా భవనం రహదారిపై వెళ్లే వారికి నిత్యం ప్రాణ స oకటంగా మారింది. ఇదే సమయంలో అనేక చోట్ల అపార్ట్‌మెంట్లలో స్క్రాప్ గోదాములు, ప్లాస్టిక్ వస్తువుల గోదాములు, వాణిజ్య సంస్థలను అక్రమంగా ఏర్పాటు చేస్తు న్నారు. వీటివల్ల కూడా అనేకచోట్ల అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటివల్ల ఆయా ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. మామూలుగా అయితే అన్ని అపార్ట్‌మెంట్లలో అగ్నిప్రమాద నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి వున్నా చాలా వరకు అపార్ట్‌మెంట్లలో ఈ ఈ ఏర్పాట్లు కానరావడం లేదనేది బహిరంగ రహస్యమే. చాలావరకు అపార్ట్‌మెంట్లు ఇరుకైనచోట్ల వుండడం, అగ్ని ప్రమాదాలు జరిగితే కనీసం ఒక్క ఫైర్ ఇంజిన్ కూడా వచ్చేందుకు వీల్లేకుండా వుండడం గమనార్హం. అపార్ట్‌మెంట్ల పక్కనే మరిన్ని భవనాలు, జనావాస ప్రాంతాలు వుండడంతో అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే దానికి బాధ్యుడెవరన్న దానికి సర్కారీ వి భాగాలే సమాధానం చెప్పాలి. 2006, 2009లలో కోఠిలోని పుష్పాంజలి కాంప్లెక్స్‌లో జరిగిన రెండు భారీ అగ్ని ప్రమాదాలు కోట్లాది రూపాయల ఆస్తి నష్టాలను మి గిల్చాయి, ఈ ప్రమాదాల కారణంగా ఈ భవనం నివాసానికి యోగ్యం కాదని నిపుణులు తేల్చినా బల్దియా అధికారులు కొన్ని రోజుల పాటు భవనంలో ఎవరు వుండ కుండా చూసి ఆ తరువాత అంతా ఒకే అనేశారు. ఒక్క పుష్పాంజలి కాంప్లెక్స్ భవనమే కాదు ఇటువంటి ఘటనలు నగరంలో అనేకం జరిగాయి. భారీ ప్రమాదం జరి గిన ప్రతీసారి అలా చేస్తాం... ఇలా చేస్తాం... అని చెప్పే అధికారులు ఆ తరువాత అంతా గప్‌చుప్ అన్న చందాన మారిపోతుండడం విశేషం. గత ఏడాది మార్చి నెల లో బోయిగూడలో జనావాసాల మధ్య గల టింబర్ డిపోలో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో 11 మంది సజీవ దహనం అవడం సంచలనం రేపింది. బోయి గూడలో పక్కపక్కనే గల టింబర్, స్క్రాప్ డిపోలు ఇరుకైన ప్రదేశంలో ఒకదానికి మరొకటి ఆనుకుని వుండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా వుంది. వాస్తవానికి టింబర్ డిపోలకు విశాలమైన ప్రాంతం కావాల్సి వుంది. ఇందులో టేకుతో పాటు అనేకరకాల చెక్కలు వుంటాయి. ఈ కారణంగా వీటికి విశాలమైన ప్రాంతం కావాల్సి వు ంది. కానీ నగరంలోని టింబర్ డిపోలన్నీ జనావాసం మధ్య ఇరుకైన ప్రాంతాలలో వుండడం గమనార్హం. ఇక స్క్రాప్ డిపోలు సైతం ఇలాగే మారిపోయాయి. పాతబ స్తీతో పాటు ముషీరాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు గల మార్గ ంలో పదుల సంఖ్యలో స్క్రాప్ గోదాములు వున్నాయి. వీటిలో అనేకసార్లు అగ్నిప్రమాదాలు సంభవి ంచి కోట్లాది రూపాయల ఆస్తి నష్టం సంభవించాయి. ఇదే సమయంలో వీటి పక్కనే గల కాలనీలలోని ఇళ్లు సైతం మంటల్లో చిక్కుకున్నాయి. ఇక అక్రమ కట్టడాలు, ముఖ్యంగా బహుళ అంతస్తుల భవనాల విషయంలో బల్దియా ఇకనైనా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇక అగ్ని ప్రమాదాలపై అపార్ట్‌మెం ట్ల నిర్వాహకులతో పాటు వీటి పక్కనే గల వాణిజ్య సంస్థలు, హోటళ్లు, ఇతర వర్గాలతో పాటు ప్రజలు సైతం అవగాహన పెంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ప్ర మాదాలు సంభవించిన సమయంలో అగ్నిమాపక అధికారులు వచ్చేలోపు మంటలను అదుపు చేసేందుకు నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని వారంటున్నారు. ఈ విషయంలో అగ్నిమాపక శాఖ ప్రజలకు శిక్షణ ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. రూబీ హోటల్, రాంగోపాల్‌పేట్‌లోని వాణిజ్య సంస్థ నిర్వాహకులతో పాటు స్వప్నలో క్ కాంప్లెక్స్ నిర్వాహకులు నిబంధనల మేరకు ఫైర్ ఫైటింగ్ ఉపకరణాలు వుంచుకుని వుండి, వాటిని అత్యవసర సమయాలలో వాడేందుకు తగిన నైపుణ్యం వున్న సిబ్బందిని ఏర్పాటు చేసుకుని వుంటే ప్రమాదాల తీవ్రత ఇంతలా వుండేది కాదని నిపుణులు అంటున్నారు.

## 'దసరా' సెన్సార్ కంప్లీట్: రిలీజ్‌కు రెడీ



పాన్‌ఇండియా మార్కెట్‌లో ఉన్న తాజా చిత్రాల్లో నాచురల్‌స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్‌గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన సాలిడ్ మాస మూవీ 'దసరా'... ఇపుడు పాన్‌ఇండియా స్థాయిలో మంచి ప్రమోషన్లలోబిజీగా ఉంది యూనిట్.. రీసెంట్‌గా సినిమా సెన్సార్ పనులు పూర్తిచేసుకుంది.. మొత్తం 2 గంటల 38 నిముషాల నిడివి ఉంది..సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈచిత్రం రిలీజ్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ఇబ్బంది లేకుండా ప్లానింగ్‌తో రిలీజ్‌కు మూవీ సిద్ధమవుతోంది.. ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.ఎస్‌ఎల్‌వి సినిమాస్ భారీ బడ్జెట్‌తో నిర్మాణం వహించిన ఈసినిమా ఈనెల 30న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'జవాన్' రిలీజ్ వాయిదా!?

బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూఖ్‌ఖాన్ నటించిన తాజా చిత్రం 'పఠాన్'తో బిగ్గెస్ట్ కంబ్యాక్‌ను అందుకున్నారు. ఆయన నటించిన మరో తాజా చిత్రం 'జవాన్' ఇపుడు రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈచిత్రాన్ని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కించారు.. షూటింగ్ శరవేగంగా పూర్తిచేసుకుంటూ



ఉండగా, మేకర్స్ ఈసినిమా ఆల్‌రెడీ జూన్ రిలీజ్‌కు ఎపుడో ఫిక్స్‌చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మూవీ రిలీజ్ డేట్‌పై తాజా బజ్ విన్పిస్తోంది... దీని ప్రకారం రిలీజ్ జూన్ నుంచి వాయిదా పడినట్టు తెలుస్తోంది... ఈ రిలీజ్ బహుశా దసరా కానుకగా ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.. వివరాలు తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

## రంగమార్తాండ..రిలీజ్‌కు రెడీ

ప్రముఖ విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ నటించిన చిత్రం 'రంగమార్తాండ'. వెండితెరపై విడుదలకు సిద్ధమైంది.. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో బ్రహ్మానందం, రమ్యకృష్ణ కీలకపాత్రల్లో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని



ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనుంది.. ఈచిత్రం మార్చి 22న థియేటర్లలోకి రానుందని మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. మరో విషయం ఏంటంటే. సినిమా సెన్సార్ పూర్తిచేసుకుంది క్లీన్‌యు సర్టిఫికెట్ అందుకుంది.. ఎమోషనల్ డ్రామాగా రూపొందిన ఈచిత్రంలో శివాత్మిక రాజశేఖర్, రాహుల్ సిప్లిగంజ్, ఆదర్శ్ బాలకృష్ణ, అనసూయ భరద్వాజ్ ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. హౌస్‌ఫుల్ మూవీస్, రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈచిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందించటం విశేషం.

## బ్యూటీభామ క్లారిటీ



కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన చిత్రం 'కేజీఎఫ్'. ఈచిత్రంలోని జంట రాకింగ్‌స్టార్ యష్, హీరోయిన్ శ్రీనిధి శెట్టికు అపరమైన క్రేజీ ఏర్పడింది.. ఈచిత్రంతో వీరికి ఎంతో పేరు వచ్చిది.. తాజాగా కొన్ని షాకింగ్ రూమర్స్ శ్రీనిధి శెట్టి, యష్ విషయంలో విన్పించాయి. ఈ సినిమా చేస్తున్న టైంలో యష్ శ్రీనిధిని ఇబ్బంది పెట్టేవాడని, ఆయనతో వర్క్‌చేయటం చాలా అసౌకర్యంగాఫీల్ అయ్యిందంటూ కొన్ని షాకింగ్ రూమర్స్ సోషల్ మీడియాలోకొందరు స్ప్రెడ్ చేయటానికి యత్నించారు. శ్రీనిధి శెట్టి వెంటనే స్పందించింది.. కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం స్ప్రెడ్ చేయటానికి మాత్రమే వినియోగిస్తున్నారని, నేను మాత్రం నా ప్రేమను సంతోషాన్ని పంచుకోవటానికి మాత్రమే వినియోగిస్తానని .. ఇపుడు ఏదైతే తప్పుడు సమాచారం స్ప్రెడ్ అవుతుందో అందరికీ క్లారిటీ ఇస్తున్నానని అన్నారు. కేజీఎఫ్ చేస్తన్న టైంలో రాకింగ్‌స్టార్ యష్ గారితో వర్క్ చేయటం ఎంతో ఆనందంగా అన్పించిందన్నారు. అయనొక జెంటిల్‌మెన్ అన్నారు. మంచి ఫ్రెండ్ కూడ అంటూ పేర్కొన్నారు. ఈవిధంగా రూమర్స్‌పై శ్రీనిధి ఒకింత పాజిటివ్ ముగింపు నిచ్చింది.



## హస్తినలో మెగాపవర్‌స్టార్‌కు ఘనస్వాగతం

ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ సక్సెస్ వేడుకల్లో పాల్గొన తిరిగి భారత్‌కు వచ్చిన మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌కు న్యూఢిల్లీలో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీలో శుక్రవారం లా ్యండ్ అవ్వగా అక్కడ చరణ్‌కు భారీ అహ్వానం దక్కింది.. ఈసందర భ్ంగా చెర్రీకి ఆహ్వానం పలుకుతూ పలు ఫొటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో రచ్చచేస్తున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ పాన్‌ఇండియా మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే..



## చీరకట్టులో హొయలు

అందాలభామ శ్రియాశరణ్.. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇరవైఏళ్లు దాటినా ఇప్పటికీ అందాల విషయంలో టాప్ భామల స్థాయిలోనే ఉంటుంది..అంతేకాదు హీరోయిన్‌గా ఎన్నో సినిమాల్లో మంచిపాత్రలతో ప్రేక్షకులకు చేరువైందీభామ.. ఇటీవల ఆమె ఆస్కార్ విజేత ఆర్ఆర్ఆర్‌లోనూ కన్పించిన సంగతి తెలిసిందే.. తాజాగా పలు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తోంది.. పెళ్లి అయి బిడ్డకు తల్లి అయిన తర్వాత కూడ శ్రియ అందాల విందు వడ్డిస్తూనే ఉందని టాక్ ఉంది.. తాజాగా ఆమె ఫొటోషూట్ అభిమానులను, కుర్రకారు గుండెల్లో కుంపటి రాజేస్తోంది.చీరకట్టులో అందాలను చూపించటం వెంటనే మోడ్రన్ డ్రెస్‌లో క్లీవేజ్‌తోమతి పోగొట్టింది.. ఆ వెంటనే మరోచీరకట్టుతో మతిపోగొట్టింది..ఇపుడు ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి..అభిమానులు అయితే మంచిమంచి క్యాప్షన్లతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఓటిటి సమాచారం

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా.

యువహీరో విష్ణువిశాల్ హీరోగా చెల్ల అయ్యావు రచన, దర్శకత్వంలో తెరకెక్కిన రొమాంటిక్ స్పోర్ట్స్, కామెడీ డ్రామా 'మట్టి కుస్తీ'.. గత ఏడాది థియేటర్లలో విడుదలైన ఈచిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. ఈచిత్రం ఈ ఆదివారం స్టార్‌మా లో సాయంత్రం 6గంటలకు ప్రసారం కానుంది.. ఆర్‌టి టీమ్ వర్క్స్, వివి స్టూడియోస్ బ్యానర్లపై రవితేజ, విష్ణువిశాల్, శుభ్ర, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మించారు. జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందించారు. ఈచిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ హీరోయిన్‌గా నటించింది.



## బుల్లితెరపైకి వచ్చేశాయి..







టాలీవుడ్‌లో ఈఏడాది లో పలు ఆసక్తికరమైన చిత్రాలు వచ్చాయి. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టు కునేలా టాలీవుడ్ యంగ్ దర్శకుడు తెరకెక్కించిన తాజా చిత్రాలు రెండు శుక్ర వారం నుంచి ఓటిటిలోకి అందుబాటు లోకి వచ్చాయి. ఒకటి కోలీవుడ్ గ్లోబర్‌స్టార్ ధనుష్ హీరోగా నించిన 'సార్'. టాలీవుడ్ నటుడు సుహాస్ నటించిన రైటర్ పద్మ భూషణ్.. ఈ రెండు సినిమాలు కూడ అనుకున్న దానికన్నా పెద్ద హిట్స్‌కాగా శు క్రవారం నుంచి ఈసినిమాలు ఓటిటిలో స్ట్రీమింగ్ అవుతున్నాయి.. సార్ మూవీ నెట్‌ఫ్లిక్స్ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అందుబాటులోకి రాగా, రైటర్ పద్మభూషణ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఈ రెండు ఫీల్‌గుడ్ మూవీస్ ఓటిటి ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

## సూపర్‌స్టార్ ఫ్యాన్స్‌కు శుభ 'వార్త'

టాలీవుడ్ స్టార్ హీరో మహేష్‌బాబు హీరోగా ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 28 వర్కింగ్ టైటిల్ తో ఒక మూవీ చేస్తున్న సంగతి విదితమే.. హారికా, హాసిని క్రియే షన్స్ బ్యానర్‌పై ఎంతో భారీగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.. ఈచిత్రానికి థమన్ సంగీతం అంది స్తున్నారు. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల చేయనున్నట్టు నిర్మాత నాగవంశీ తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు అనంతరం రాజమౌళితో ఆయన తన తదుపరి చిత్రం చేయనున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో పాన్‌వరల్డ్ రేంజ్‌లో రూపొందనుంది.. ఈ మూవీపై అందరిలో గ్లోబల్‌గా అంచనాలు ఏర్పడ్డాయి . ఈచిత్రానికి సంబంధించిన కథను ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ అందిస్తున్నారు.. తాజాగా ఆయన మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు. రాజమౌళి ఈచిత్రాన్ని అందరి అంచనాలు మించేలా తెరకెక్కించేందుకు సిద్ధంగాఉన్నారన్నారు.. ఈ మూవీలో మెసేజ్‌లు వంటివి ఉండవని, ఇంటిల్లిపాదీ హ్యాపీగా కలిసి చూసేలా ఉంటుందన్నారు.. ఈ విషయం మహేష్ అభిమానులకు శుభవార్త అని అంటున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## 'ఇండియన్-2' ముచ్చట్లు



లోకనాయకుడు కమలహాసన్ తాజాగా భారతీయుడు 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.. అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది.. శంకర్ షణ్ముగం దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాలో స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది..కాగా గురువారం సాయంత్రానికి యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ ముగిసింది.. సినిమాలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాల కోసం యూనిట్ త్వరలో దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్‌కు వెళ్లనుంది.. ఈ చిత్రంలో రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ శంకర్, సముద్రఖని, బాబీ సింహా తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. రెడ్ జెయింట్ సహకారంతో లైకా ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ప్రేక్షకులు, అభిమానుల్లో ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి విదితమే.

## సీక్వెల్ షూట్ కంప్లీట్ చేసిన స్టార్‌భామ

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా నయనతార హీరోయిన్‌గా పి.వాసు దర్శకత్వంలో అప్పట్లో వచ్చిన హారర్ కామెడీ యాక్షన్ మూవీ 'చంద్రముఖి'.. ఈచిత్రం విడుదల అనంతరం తెలుగు, తమిళ భాషల్లో కూడ ఎంతో పెద్ద హిట్ సాధించింది.. చాలా ఏళ్ల తర్వాత ప్రసుత్తం ఈచిత్రానికి సీక్వెల్‌గా చంద్రముఖి2 ను మరింత ఆకట్టుకునేలా హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు..



నటుడు, నృత్యదర్శకుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కంగనా రనౌత్ హీరోయిన్‌గా నటిస్తోంది.. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంతో భారీ వ్యయంతో నిర్మాణం జరుగుతోంది. ఈమూవీలో రాధికాశరత్‌కుమార్, మహిమా నంబియార్, వడివేలు, లక్ష్మీ మీనన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈమూవీ గురువారంతో తన పార్ట్ షూటింగ్ పూర్తయిందని, నటుడు రాఘవ లారెన్స్‌తో కలిసి సెట్స్‌లో దిగిన ఒక ఫొటోను కంగనా తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పోస్ట్‌చేశారామె. ఇంత మంచి టీంతో వర్క్ చేయటం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యంగా రాఘవలారెన్స్ మంచి మనసున్న వ్యక్తి అని కంగనా పేర్కొన్నారు. రేపటి నుంచి ఈ టీంనుంచి మిస్ అవుతున్నానని, తప్పకుండా ఈ మూవీ మంచి విజయంఅందుకోవాలని కోరుకుంటూ ఆమె పెట్టిన పోసన్ట ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్స్ త్వరలో వెల్లడికానున్నాయి.

## స్టార్ హీరో మూవీ డైరెక్టు ఓటిటి రిలీజ్




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ నటించిన తాజా చిత్రం ఓహ్ మై గాడ్2 (ఓఎంజి2) ఒకటి.. అమిత్‌రాయ్ రచన, దర్శకత్వం వహించారు .ఈచిత్రం మళ్లీ ఇపుడు 'వార్త'ల్లో కెక్కింది.. ఈ చిత్రాన్ని డైరెక్టు ఓటిటి ప్లాట్‌ఫామ్‌లో విడుదల చేయాలనే యోచనలో మేకర్స్ ఉన్నట్టు సోషల్‌మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఈచిత్రం త్వరలో ఓట్ జియో సినిమాల్లో ప్రీమియర్‌గా ప్రసారం కానుంది.. అయితే ఈసినిమా విడుదలపై మేకర్స్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కామెడీ డ్రామాలో రూపొందుతున్న ఈచిత్రంలో పంకజ్ త్రిపాఠి, యామీగౌతమ్, గోవింద్ నామ్‌దేవ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. కేఫ్ ఆఫ్ గుడ్‌ఫిల్మ్స్ , వకావో ఫిల్మ్ ప్రొడక్షన్ ఈచిత్రాన్ని నిర్మించాయి. పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.



# 'చివరి ప్రస్థానం' కోసం సేవలో పరాకాష్ట

**విద్యార్థులతో అక్షరాలు దిద్దించిన ఆ చేతులతోనే.. సమాజాన్నీ సరిదిద్దాలనుకున్నారా టీచరమ్మ! కోట్ల రూపాయలు విలువ చేసే తన ఇంటిని సేవకోసం అవలీలగా దానం చేశారు. పేదలకైనా, అనాథలకైనా చివరి ప్రస్థానం గౌరవప్రదంగా సాగాలన్న సదుద్దేశంతో ధర్మస్థల్‌ని నిర్మించి సేవలో స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారు గుర్రా సరోజనమ్మ. తన సేవాలనుభవాన్ని తెలుసుకుందాం...**

మాది నిజామాబాద్ జిల్లా బోధన్. నేను ఉపాధ్యాయ వృత్తిలో ఉంటే. మావారు వెంకట్రావు నిజాం షుగర్స్‌లో ఉద్యోగి. ఆర్థికంగా ఏ ఇబ్బందీ లేకున్నా మాకు పిల్లలు లేని లోటు ఉండేది. దత్తత ప్రయత్నాలు చేసినా అవేమీ సాధ్యపడలేదు. పాతికేళ్ల క్రితమే రిటైర్ అయ్యాను. ఆ వచ్చిన డబ్బుతో ఓ ఇల్లు కొన్నా. పింఛన్ వచ్చేది. విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆయన మరణించారు. అంతవరకూ తోబుట్టువుల పిల్లలే నా పిల్లలు అనుకున్నా. వాళ్లొచ్చినప్పుడు తెగ సంబరపడేదాన్ని. వాళ్లూ ప్రేమగా ఉండేవారు.కానీ ఆ ప్రేమలన్నీ..నా ఆస్తి చుట్టూ తిరగడం నచ్చలేదు. ఇవన్నీ చూసి విసిగిపోయి.. ఇంటిని ఏదైనా సంస్థకు విరాళంగా ఇవ్వాలనుకున్నా. ఇలా ఆలోచిస్తుండగా మా ఉపాధ్యాయులు పడుతున్న బాధలే నన్ను కదిలించాయి. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకి సొంత భవనం లేదని తెలుసుకున్నా. ఆ సంఘానికి ఇంటిని రాసిస్తే ముందు ముందు ఎందరికో సేవలు అందుతాయని గట్టిగా నమ్మా. నా తర్వాత ఇల్లు సంఘానికి చెందేలా ఏడాదిన్నర కిందటే రిజిస్ట్రేషన్ చేయించా. ఆ ఇంటి విలువ ప్రస్తుతం రెండు కోట్ల రూపాయలు. ఇది తెలిశాక బంధువులు ఇటువైపు రావడమే మానేశారు.

**ఆ అవమానం తప్పించాలని...** ఓసారి దగ్గరి బంధువొకరు చనిపోతే అంత్యక్రియలకు వెళ్లా. ఇంటికి కాస్త దూరంగా శవాన్ని ఉంచారు. ఏంటని ఆరా తీయగా.. ఆ ఇంటి యజమాని అనుమతించలేదని తెలిసింది. ఇంకోసారి పరిచయస్తులొకరు చనిపోతే..వారుండే ఇంటికి దూరంలో అంత్యక్రియలకు కావాల్సిన పనులు చేస్తున్నారు. అద్దె ఇళ్లలో ఉన్నవారికి ఈ బాధలు తప్పడం లేదని అర్థమైంది. ఈ పరిస్థితి అయినవాళ్లని బాధపెడుతుంది కదా! ఈ రెండు ఘటనలూ నన్ను ఆలోచింప చేశాయి. ఇందుకు పరిష్కారంగా వెలిసిందే 'ధర్మస్థల్' ఇందులో చనిపోయినవారి మృతదేహాన్ని అంత్యక్రియలు జరిగేవరకు భద్రపర్చుకోవచ్చు. ఫ్రీజర్ సహా అన్ని సదుపాయాలనూ ఇక్కడ ఉచితంగా అందిస్తాం. ఈ నిర్మాణం ఇప్పుడు తుదిదశకు చేరుకుంది. ఇందుకోసం రూ.20 లక్షలు వెచ్చించా. చనిపోయాక మాట అటుంచితే.. బతికున్న వాళ్ల ఆరోగ్యానికి భరోసా ఎవరు? అందుకే జిల్లా కేంద్రంలో మల్లు స్వరాజ్యం ట్రస్టు సభ్యులు ప్రారంభించిన జెనరిక్ మందుల దుకాణానికి నా వంతుగా రూ.2 లక్షలు విరాళమందించా. ఎటువంటి లాభాపేక్ష లేకుండా. అసలు ధరకే మందుల్ని అందివ్వడం ఈ ట్రస్టు ఉద్దేశం. దీనివల్ల మధ్యతరగతి, పేదవారికి ఎంతో ప్రయోజనం. రెంజల్‌లోని కందకుర్తి గోదావరి ఒడ్డున గోశాల నిర్మాణానికీ విరాళం ఇచ్చా.

**యువతకోసం నా వంతుగా..** ఒక టీచర్‌గా యువతని మంచి బాట పట్టించాల్సిన బాధ్యత నాపై ఉంది. అందుకే పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత కోసం ప్రభుత్వ గ్రంథాలయంలో రూ.20వేల విలువైన పుస్తకాలను అందించా. ఏడాదికోసారి చింతకుంట వృద్ధాశ్రమానికి వెళ్తుంటూ అక్కడున్న వృద్ధులకు నిత్యావసరాల్ని, దుస్తుల్ని అందిస్తుంటా. వీలుదొరికినప్పుడల్లా అవయవదానంపై ప్రచారం చేస్తున్నా. నా మరణానంతరం దేహాన్ని ప్రయోగాలకు వినియోగించాలని ఆమెదపత్రం రాసిచ్చా. మొదట్లో నాకెవరూ లేరనుకునేదాన్ని ఇప్పుడు ఎంతోమంది ఆప్తులు దొరకడం.. వారిచేత 'పెద్దమ్మ' అని అప్యాయంగా పిలిపించుకోవడం నా అదృష్టం.



# కురులు.. పట్టుకుచ్చులా..

వాతావరణం మారుతున్న ప్రతిసారీ జుట్టు పొడారి, చుండ్రు సమస్య తలెత్తుతుంది. కొన్ని రకాల నూనెలతో ఈ సమస్యల నుంచి శిరోజాలను సంరక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఒత్తైన జుట్టు సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు.



విటమిన్ ఈ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే ఆలివ్‌నూనె శిరోజాలను మృదువుగా ఉంచుతుంది. వారానికొకసారి తలస్నానానికి ముందు ఈ నూనెను శిరోజాల మొదళ్ల నుంచి మృదువుగా రాసి మర్దనా చేసి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత రసాయనరహిత షాంపూతో తలస్నానం చేయాలి.

**బాదంనూనె...** ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఈ విటమిన్, ప్రొటీన్లు మెండుగా ఉండే బాదంనూనె శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. బలంగా ఉంచి, కొత్త జుట్టు పెరగడానికి దోహదపడుతుంది. శిరోజాల చివర్లు చిట్లిపోయే సమస్య నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. వారంలో రెండుసార్లు తలకు ఈ నూనె మర్దన తప్పనిసరి చేసుకొంటే పొడారనివ్వకుండా పరిరక్షించుకోవచ్చు. అలాగే రాలే సమస్య దూరమై, మెత్తని ఒత్తైన కురులను సొంతం చేసుకోవచ్చు.

**అవకాడో నూనె...** కొవ్వు, ఫ్యాటీ యాసిడ్లూ ఉండే ఈ నూనె జుట్టుకు మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీన్ని కొబ్బరినూనెకు సమపాళ్లలో కలిపి వారానికి రెండుమూడుసార్లు తలకు రాసి మృదువుగా మర్దన చేయాలి. నాలుగైదు గంటలు ఆరనిచ్చి తలస్నానం చేస్తే చాలు. జుట్టు పొడారడం తగ్గుతుంద.

**జోజోబా నూనె...** ఎబిసి విటమిన్లు, జింక్, కాపర్ వంటి ఖనిజలవణాలు నిండుగా ఉండే ఈ నూనె జుట్టును పట్టుకుచ్చులా మార్చేస్తుంది. వాతావరణ మార్పులకు మాడు పొడారడం, చుండ్రు సమస్యతో శిరోజాలు రాలడం వంటి వాటికి ఇది ఔషదంలా పనిచేస్తుంది. ❑

# కొత్త స్టైల్ జీన్స్

మాల్‌లోకి కొత్తవి ఏవోస్తే అవి వాడడమేనా? స్టైల్ అంటే? కానే కాదు. జీన్స్ ప్యాంటు విషయంలో అయితే అస్సలు కాదు. ఎందుకంటే.. వాడుతున్న జీన్స్‌కి ఎప్పుడు బోర్ అనిపిస్తే అప్పుడు.. కొత్త రూపాన్ని ఇచ్చేయొచ్చు. అందుకు కాసింత కళాపోషణ ఉంటే చాలు. కావాలంటే వీటిని చూడండి. ఎలా మార్చేశారో. అదిరిపోయింది కద! ఎలాగూ.. ఎక్కువ సమయం ఇంట్లోనే ఉంటున్నారుగా.. బోర్ అనిపిస్తే.. ప్రయత్నించండి. ట్రెండ్‌ని ఫాలో అవ్వడం కాదు.. మీరే సృష్టించాలి.









## చెలి చిట్కా



సలాడ్‌కోసం అరటిపండ్లు కోస్తున్నారా.. కత్తికి కొద్దిగా నిమ్మరసం రాయండి. అరటి ముక్కలు రంగు మారకుండా అంటాయి.

## ఆరోగ్య భాగ్యం

# ఎడిహెచ్‌డి లేదా ఎడిడి - 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : చాలా విషయాలు మర్చిపోతారు. పగటికలలు కంటుంటారు. అర్థం చేసుకోరు. సరిగా బిహేవ్ చేయరు. అజాగ్రత్త అనవసరమైన రిస్క్ తీసుకుంటారు. వారిని అదుపు చేయడం కష్టం ఇతరులతో కలిసిపోవడానికి ఇబ్బంది పడతారు. రోజువారీ పనులు కూడా నిర్లక్ష్యం చేయడం, ప్రతి చిన్న వస్తువు మర్చిపోవడం ఎక్కువ మాట్లాడడం, ఎగురుతూ, దూకుతూ ఉండడం, తరుచుగా ప్రమాదాలకు గురవడం, ఎన్నిసార్లు చెప్పినా, చేసిన తప్పే మళ్లీ చేయడం చిరాకు, అసహనం, బద్దకం, ఎదుటివారు మాట్లాడేటప్పుడు వినకపోవడం, పరధ్యానం, క్లిష్టత, పని చేయడంలో ప్రయాస పడడం నిరంతరంగా మాట్లాడుతూ ఉండడం, ఇతరుల వస్తువుల్ని దోచుకోవడం, అసందర్భ ప్రేలాపన, ఎదుటివారు చెప్పేది వినకపోవడం, ఉద్రేకం, అతి చురుకుదనం, మనస్సు లగ్నం చేయలేకపోవడం వంటి మానసిక వ్యాధి లక్షణాల వల్ల వ్యక్తి సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది.

**రిస్క్ ఫ్యాక్టర్స్** : చాలా వరకు తెలియదు. రక్త సంబంధీకులు మెటర్నల్ డ్రగ్స్, ఇన్ఫెక్షన్స్, ఆక్సిడెంట్స్, కాన్పు సమయంలో గాయాలు, ఎన్విరాన్‌మెంటల్ టాక్సిన్స్ ముఖ్యమైనవి.



**కాంప్లికేషన్స్** : కడమిక్ ఫయిట్యూర్, ఆత్మ మాన్యతా భావం, ఇన్‌ఫిరియారిటీ కాంప్లెక్స్ చదువులో పనుల్లో సామర్థ్యం లేక పోవడం, మత్తు పదార్థాలకి లోనుకావడం, స్క్రీజోఫ్రెనియా, బావోద్వేగ రుగ్మతలు పర్వేసివ్ డెవలప్‌మెట్ డిజార్డర్స్, డిసోసియేటేడ్ డిజార్డర్స్ వంటి మానసిక సమస్యలు ఏర్పడతాయి.

**జాగ్రత్తలు చికిత్స** : వ్యాధి నిర్ధారణకు ఆరు నెలలపాటు పరీక్షించి సైకాలాజికల్ పరీక్షల ద్వారా కనుగొనవచ్చు. అంతే కాని నిర్దిష్టమైన పరీక్ష లేదు. సైరోసోషల్ థిరపీ, సైకోథిరపీ, బిహేవిరియల్ థిరపీ స్కూల్, ఇంట్లో ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కౌన్సిలింగ్, యోగా, వాకింగ్ అవసరమైతే మదులు, ఆంటి డిప్రెసెంట్స్ వాడాలి. వీరిపై శ్రద్ధ వహించడంలో ఇబ్బందులుంటాయి. స్వీయ నియంత్రణ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. స్నేహితులతో గొడవ పడటం వల్ల చిన్నచూపు ఏర్పడుతుంది. పిల్లల ప్రవర్తన లోపాల పట్ల కనీస అవగాహన లేదు కాబట్టి తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలి. పిల్లలు తిరిగే చోట ప్రమాదకరమైన, పదునైన, విలువైన వస్తువులు లేకుండా చేయాలి. పిల్లల్ని నిర్బధించకూడదు. స్వేచ్ఛగా ఉండనీవాలి. చదువుకునే చోట చదివే పుస్తకం తప్ప మరేమి ఉంచరాదు. ఏకాగ్రత పెంచేందుకు అవసరమైన టెక్నిక్స్, పనులు చేయించాలి. పని పూర్తి కాగానే వారిని ప్రోత్సహించాలి. పిల్లవాడిలో ఆ పనిమట్ల ఆసక్తి తగ్గిపోయే లోగా ఆ పనిని ఆపుచేయమని చెప్పాలి. పిల్లల్ని ప్రతిసారి ప్రోత్సహిస్తూ, వారు మంచిగా ప్రవర్తించినప్పుడెల్లా అభినందిస్తూ ఉండాలి. పిల్లలు అలిపిపోయేవరకూ ఆడనీఆలి. ఒంటరిగా బజారుకి వెళ్ళడించేయించరాదు. వారు తేలికగా చేయగలిగే పనులు చెప్పిప్రోత్సహిస్తూ ఉండాలి. పిల్లలు తల్లిదండ్రుల్ని అనుకరిస్తారు. కనుక వారి ముందు తల్లిదండ్రుల ప్రవర్తన సరిగా ఉండాలి. ఆత్మ విశ్వాసంపెంపొదించేలా పనులు చెప్ప ఎంకరేజ్ చేయాలి. మంచి పనులు చేసినప్పుడు సిప్ట్స్ ఇస్తూ ప్రోత్సహించాలి. హోమియో, ఆయుర్వేదంలో కూడా వ్యాధి లక్షణాల్ని బట్టి, తత్వానుసారం, హోమియో, ఆయుర్వేద మందులు వైద్య పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. పిల్లల్లో కన్పించే అటెన్షన్ డిఫిషెంట్ హైపర్ ఆక్టివిటీ డిస్ ఆర్డర్‌ని నయం కావడానికి టైమ్ పడుతుంది.❑

# అమ్మాయిలు సున్నితం..

అమ్మాయిలు సున్నితం బాబోయ్.. కదిలిస్తే ఏడ్చేస్తారు. సౌమ్యంగా చెప్పినా, వెటకారంగా అన్నా.. త్వరగా స్పందించే గుణం ఎక్కువగా ఆడవాళ్లలోనే ఉంటుందన్నది వాస్తవం. అధ్యయనాలూ ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ఎవరైనా ఏమైనా అనుకుంటారు. బలహీనతగా లెక్కేస్తారని బాధని నొక్కిపెట్టేవారే అధికం. అదే వద్దంటున్నారు నిపుణులు !



▸ భరించలేని బాదే కాదు.. హార్మోనుల్లో మార్పులు, పెరిగిపోతున్న ఒత్తిడి, నిర్లక్ష్యం అవుతున్నానన్న భావన ఏది కలిగినా మనసు చివుక్కుమంటుంది. అది తట్టుకోలేక పోయినప్పుడే కళ్ల చెమ్మగిల్లుతాయి. కానీ దాన్ని అణచిపెడితే మానసిక ఒత్తిడే ! బాధ కలిగిందా ఏడ్చేయండి.


▸ మన మీద మనకు ప్రేమ ఉండాలంటారు కదా! ఆలి కూడా అవసరమేనట ! కన్నీరు కార్చడం మన మీద మనం చూపే జాలే. పైగా మనసులోని బాధను బయటకు పంపే మార్గం కూడా. అదనంగా పేరుకున్న ఒత్తిడీ దూరమవుతుంది. ▸ తనివితీరా ఏడ్చాక మనసంతా తేలిక పడినట్టు అనిపించడం గమనించారా? ఆ సమయంలో మెదడు ఆక్సిటోసిన్, ఎండార్ఫిన్లు వంటి మనసు తేలికపడే హార్మోన్లను విడుదల చేయడమే కారణం. బాధ గూడు కట్టుకొని పోయినప్పుడు ఆలోచనా తీరుపైనా ప్రభావం పడుతుంది. ఒకసారి మనసు తేలికపడితే సానుకూల ఆలోచనలకూ ఆస్కారం ఉంటుంది.

▸ ఏడుపు కూడా ఒకరకమైన భావోద్వేగమే! ఇంకా ఎదగాలి, మానసికంగా బలహీనురాలు.. ఇలా ఎన్ని అన్నా పట్టించుకోవద్దు. దుఃఖం కట్టలు తెంచుకుందా తనివితీరా ఏడ్చేయండి. నెగెటివిటీ అంతా బయటకు వెళ్లి పోతుంది.

అయితే ఇది అన్నిం టినీ మనసులో దాచి పెట్టుకునే వారి కోసమే! ఊ అంటే కుళాయి తిప్పే వాళ్లకు మాత్రం ఈ సూత్రం వర్తించదు. ❑

# బ్రహ్మకు గుడి లేదు..

త్రిమూర్తుల్లో ఒకడైన బ్రహ్మకు గుడి లేదు.. పూజలేదు...కారణం బ్రహ్మదేవుడికి ఒకటి రెండు ఆలయాలు ఉన్నప్పటికీ పూజలు మాత్రం ఎక్కడా లేవు. బ్రహ్మ వైవర్త పురాణంలో దీనికి గల కారణాన్ని వివరించారు. సృష్టిలో మొదట బ్రహ్మ మానస పుత్రులుగా సనక సనందాదులు పుట్టారు. సృష్టికార్యంలో తోడ్పడమని బ్రహ్మ అడిగితే వారు నిరాకరించి తపస్సు చేసుకోవడానికి వెళ్లిపోయారు. అనంతరం దక్షుడు మున్నగు ప్రజాపతులు పుట్టి తండ్రికి సృష్టి కార్యంలో తోడ్పడ్డారు. నారదుడు కూడా బ్రహ్మ మానస పుత్రుడిగా జన్మించాడు. తనను సంసార కూపంలో దించవద్దని, తన హరినామ స్మరణకు, తపస్సుకు తోడ్పడమని తండ్రిని కోరాడు. కొడుకుపై తండ్రికి కోపం వచ్చి నారదుడిని.. 'నువ్వు మొదటగా గంధర్వుడిగా, తరువాత జన్మలో హీనుడిగా జన్మించాలని.. ఆ తర్వాతే దేవరుషిగా పేరు తెచ్చుకొని విష్ణు భక్తుడివి కాగలవు. అప్పుడే నీ హరినామస్మరణ వాంఛ నెరవేరుతుంది' అని శపించాడు బ్రహ్మ. తండ్రి శపించడంతో కోపోద్రిక్తుడైన నారదుడు.. 'హరిభక్తుడినయ్యే అవకాశం నాకు లేకుండా చేశావు. కాబట్టి, మూడు కల్పముల కాలం నీకు లోకంలో ఎక్కడా ఆలయాలు, పూజలు ఉండవు' అని బ్రహ్మకు ప్రతిశాపం ఇచ్చాడు.



తుంబురుడు కూడా నారదుడితోపాటు గంధర్వుడై గాయకుడు అయ్యాడు. కానీ నారదుడిలా ప్రసిద్ధి కాలేదు. నారదుడు దేవర్షి అయి, జ్ఞాన భక్తులలో వశిష్టుడై, ధర్మాధర్మలకు కలహాలు పెట్టి, ధర్మమే జయించేలా చేస్తూ త్రిలోక సంచారిగా పేరుగాంచాడు. ❑

ఆధ్యాత్మికం

# ఇల్లు కలుషితం కాకుండా..

**శుభ్రం అంటూ పదే పదే చేతులు కడుక్కునే అలవాటు మీకుందా? దుర్వాసన దూరం చేస్తాయని పెర్‌ఫ్యూమ్‌లని తెగ వాడేసుత్నున్నారా? క్రిములు నశిస్తాయని తుడిచే నీళ్లల్లో ఫ్లోర్ క్లీనర్లు వాడుతున్నారా? అయితే, మీరు కాలుష్యం బారిన పడుతున్నట్టే అంటున్నారు నిపుణులు. అదెలాగంటారా ?**

▸ మనం ఎంతో శుభ్రంగా ఉందనుకున్న ఇంట్లోనూ కాలుష్యకారకాల శాతం ఎక్కువేనని హెచ్చరిస్తుంది ఓ అధ్యయనం ముఖ్యంగా మనం వాడే కాస్మెటిక్స్.. రూమ్ ఫ్రెషనర్లు, సబ్బులూ, క్రీంలూ, క్లీనర్లు, ఫర్నిచర్, ఎసి.. వంటి ఎన్నో రకాల ఉత్పత్తుల నుంచి కాలుష్య కారకాలు వెలువడుతున్నాయి. ఇవి సంతానోత్పత్తి.. అవసరం లేనిదే ఈ ఉత్పత్తుల వాడకం వద్దని చెబుతున్నారు. ఇంట్లోని కాలుష్య కారక గాలిని శుద్ధి చేసేందుకు నాసా ధృవీకరించిన మనీప్లాంట్, ఫిలడెండ్రాన్, పీస్‌లిల్లీ, అంథూరియం వంటి వాటిని పెంచుకోండి.

▸ చేతులు కడుక్కోవడానికి సహజ పద్ధతులను వినియోగించండి. కుంకుడు రసాన్ని తీసి.. ఓ డబ్బాలో పోసి వాడుకోండి. లేదంటే బేకింగ్ చిటికెడు ఎసెన్షియల్ నూనె కలిపి చేతులకు రుద్ది శుభ్రం చేసుకోండి. సులువుగా, సహజంగా మురికి వదిలిపోతుంది.▸ వంట సోడాకి జిడ్డు, రసాయనాల్ని సులువుగా వదిలించే శక్తి ఉంటుంది. అందుకే గిన్నెలు తోమిన తరువాత చివరి నీళ్లల్లో కాస్త వంటసోడా చల్లి వాటిని కడిగితే సరి. నేల తుడిచేప్పుడు కూడా ఈ పద్ధతిని అనుసరిస్తే.. శుభ్రపడుతుంది.. సూక్ష్మక్రిములూ దరిచేరవు.





## వాంఖడేలో కోహ్లీ 'నాటు' డ్యాన్స్

**ముంబయి:** ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అయిన డాన్స్ స్టెప్పులను మైదానంలో క్రికెటర్లు వేయడం కొత్తేమీకాదు. టీమిండియా మాజీ కెప్టెన్ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీసైతం మైదానంలో భాంగ్రా డాన్స్‌చేసాడు. ఇంటర్నేషనల్‌మ్యాచ్ అయినా ఐపిఎల్ మ్యాచ్ అయినా సమయం సందర్భం వస్తే మైదానంలో కాలు కదిపి స్టెప్‌లు వేసేస్తాడు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో ఆసీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో మ్యాచ్‌లోనూ కోహ్లీ కాలు కదిపాడు. ఆస్కార్ అవార్డుగెలిచిన ట్రిపుల్ ఆర్‌సినిమా నాటునాటు పాటలోని ఐకానిక్ మూవ్‌మెంట్‌ను కోహ్లీ మైదానంలో చూపించాడు. ఇక మ్యాచ్ పరంగాచూస్తే మొదటిమ్యాచ్‌లో టాస్‌గెలిచిన టీమిండియా కెప్టెన్ హార్థిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. రాత్రికి మంచుకురుస్తుందని అందుకే ఫీల్డింగ్ ఎంచుకున్నట్లు పాండ్యా చెప్పాడు. లక్ష్యఛేదన జట్టుకు సవాల్ అని అన్నాడు. భారత బౌలర్లు చెలరేగడంతో ఆసీస్ 188 పరుగులకే ఆలౌట్ అయింది.



## సత్యానాదెళ్ల జట్టుతో జతకట్టిన ఢిల్లీకేపిటల్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను విస్తరించేందుకు భారీ స్థాయిలో లీగ్‌లు జరుగుతున్నాయి. ఐపిఎల్, బిగ్‌బాష్ లీగ్, అబూదాబి టి20 లీగ్, దక్షిణాఫ్రికా లీగ్ ఇలా అనేక లీగ్‌లు వెలుగులోకి వచ్చాయి. ఇక అమెరికాలోనూ క్రికెట్ ఫీవర్ పెరుగుతోంది. కొత్తగా టి20 ఫ్రాంఛైజీ లీగ్‌క్రికెట్ సిద్ధం అవుతోంది. మేజర్‌లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)పేరిట ఈ ఏడాదిజులైలో ప్రారంభించాలని కసరత్తులుజరుగుతున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ కేపిటల్స్ ఫ్రాంఛైజీ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్లతో జట్టుకడుతున్నట్లుప్రకటించింది. సత్యనాదెళ్లకు భాగస్వామ్యం ఉన్న సియాటెల్ ఫ్రాంఛైజీతో ఢిల్లీక్యాపిటల్స్ కలిసి పనిచేస్తోంది. సియాటెల్ ఆర్కాస్‌పేరుతో ఎమ్మెల్సీ లో ఆడుతోంది. ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని జిఎంఆర్‌గ్రూప్ త్వరలోనే సియాటెల్ ఆర్కాస్‌తో జట్టుకట్టనుంది. ప్రపంచస్థాయి క్రికెట్‌జట్టును తయారు చేసేందుకు అవసరమైన సహకారం అందించనుందని ఎమ్మెల్సీ ప్రకటించింది. మేజర్‌లీగ్ క్రికెట్ టోర్నీలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తానైట్‌రైడర్స్ ఫ్రాంఛైజీలకు కూడా భాగస్వామ్యాలున్నాయి. ఢిల్లీకేపిటల్స్‌కు ఐపిఎల్‌లోమంచి అనుభవం ఉందని, ఆరుసార్లు ప్లేఆఫ్స్‌కు వచ్చిందని, 2021 సీజన్‌లో పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో నిలిచిందని పసిఫిక్ నార్త్‌వెస్ట్‌ప్రాంతంలోక్రికెట్ విస్తరించేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు ఆర్కాస్ ఇన్వెస్టర్‌ప్రకటించారు. స్థానిక కమ్యూనిటీని ప్రతిబింబించేలా ఆర్కాస్‌పేరుపెట్టామని ఇన్వెస్టర్‌గ్రూప్‌వెల్లడించింది. ఈ గ్రూప్‌లో సత్యనాదెళ్లతోపాటు మద్రోనా వెంచర్స్ ఎండి సోమా సోమసెగర్, ఐసెర్టిస్ సిఇఒ సమీర్‌బోడాస్, గ్రేట్ పాయింట్ వెంచర్స్ భాగస్వామి అశోక్‌కృష్ణమూర్తి, మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సంజయ్ పారథసారథిలున్నారు. ఆర్కాస్‌తో జట్టుకట్టడంపై ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని గ్రంధి కిరణ్‌కుమార్ ఆనందం వ్యక్తంచేసారు. సీయాటెల్ ఆర్కాస్‌తోకలిసి పనిచేయడంవల్ల మెరుగైన ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం ఉన్నదన్నారు.

# తొలి వన్డేలో భారత్ ఘనవిజయం

## ఐదు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ సులువుగా ఆసీస్‌జట్టుపై నెగ్గింది. ఐదు వికెట్ల తేడాతో 61 బంతులు మిగిలి ఉండగానే

### కెఎల్ రాహుల్ 75 పరుగులు, రవీంద్ర జడేజా 45 పరుగులు

టీమిండియా లక్ష్యం ఛేదించింది. మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 45 పరుగులుచేయగా కెఎల్‌రాహుల్ 75 పరుగులుచేసాడు. నాలుగు వికెట్లనష్టానికి 39 పరుగులుచేసిన తరుణంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా క్రీజులో ఉన్న కెఎల్‌రాహుల్‌తో జతకలిసి మ్యాచ్‌ను నిలకడగా ఆడారు. దీనితో 44 పరుగులవద్దనే మార్కస్ స్టొయినిస్ ఇద్దరినీ విడదీసాడు. అటు బౌలింగ్‌పరంగా చెలరేగిన భారత బౌలర్లు బ్యాటింగ్‌లో కూడా అదరగొట్టారు. ఆసీస్‌ను బౌలింగ్‌పరంగా తక్కువ స్కోరుకే పరిమితంచేసారు. షమీ సిరాజ్‌లు కీలక వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బకొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు 188 పరుగులకే ఆలౌట్ అయింది. మహ్మద్‌షమీ 17 పరుగులిచ్చి మూడు వికెట్లు తీస్తే 29 పరుగులిచ్చి సిరాజ్ మరో మూడు వికెట్లు తీసాడు. జడేజా రెండు హార్దిక్‌పాండ్య, కుల్దీప్‌యాదవ్ చెరో వికెట్‌తీసారు.

తొలుత బ్యాటింగ్‌కు అనుకూలించిందని భావించినపిచ్ మ్యాచ్ కొనసాగే కొద్దీ బౌలింగ్‌కు అనుకూలంగా మారింది. బౌలింగ్ ప్రారంభించిన భారత్‌కు రెండో ఓవర్‌లోనే వికెట్ పడింది. ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 22పరుగులతోకలిసి మిచెల్ మార్ష్ 81 పరుగులు చేసి దూకుడుగా ఆడాడు. ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 72 పరుగులు జోడించారు. స్మిత్ ఔట్ అయినా లబుషేన్15, జోష్ ఇంగ్లీస్ 27 పరుగులతోకలిసి మార్ష్ ఇన్నింగ్స్‌నడిపించాడు. అయితే 128/2 స్కోరుతో ఉన్న ఆసిస్ భారత బౌలర్ల దెబ్బకు 60 పరుగులకే చివరి ఎనిమిది వికెట్లు నష్టపోయింది.

సిరాజ్, షమీ తమరెండో స్పెల్‌లో నిలకడగా వికెట్లుతీసి ఆసీస్‌పై వత్తిడిపెంచారు. ఆసీస్‌జట్టు ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ఆరంభంలోనే సిరాజ్ బౌలింగ్‌లో ఐదు పరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన స్టీవ్‌స్మిత్ 22, మార్కస్ లబుషేన్15కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. మార్ష్‌మాత్రం 81 పరుగులతో దూకుడుగా ఆడాడు. కాగా గాయం కారణంగా ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ ఆడలేదు.

# ఈ ఐపిఎల్‌నుంచే ఇంపాక్ట్‌ప్లేయర్!

## వైడ్, నోబాల్స్‌కు సైతం రివ్యూ ఓకే

## మారుతున్న ఐపిఎల్ నిబంధనలు



**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్‌ను అలరించేందుకు త్వరలోప్రారంభం కానున్న ఐపిఎల్ 2023కొత్తరూల్స్‌తో వస్తోంది. పదిజట్లు నువ్వానేనా అని తలపడుతున్న ఈ లీగ్‌లో సీజన్‌సీజన్‌కు కొత్త నిబంధనలు అమలవుతున్నాయి. ఈసారికూడా కొత్తరూల్స్‌తో బిసిసిఐ ఐపిఎల్‌ను అమలుకు తెస్తోంది. కరోనాకారణంగా గతమూడుసీజన్ల బయోబబుల్‌వేదికగా పరిమితమైన వేదికల్లోనే జరిగాయి. దుబాయ్ వేదికగా ఐపిఎల్ 2020, 21 సీజన్లు జరిగితే 2022 మాత్రం ముంబయిలోని నాలుగు వేదికలుగా నిర్వహించారు. ప్లే ఆఫ్స్ కోల్‌కత్తా, ఫైనల్ మ్యాచ్‌అహ్మదాబాద్ వేదికగాజరిగింది. కానీ ఈసారి పాతపద్దతిలో హోంఅండ్ అవే ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రతిజట్టు సొంతమైదానంలో ఏడు మ్యాచ్‌లు, అవే వేదికల్లో మరో ఏడు మ్యాచ్‌లు ఆడతాయి. ప్రతిజట్టుకు మూడు రివ్యూలు కేటాయించారు. వైడ్, నోబాల్‌కు కూడా రివ్యూతీసుకోవచ్చు. ఇప్పటికే ఈ రూల్ మహిళా ప్రీమియర్‌లీగ్‌లో అమలవుతోంది. గతంలో వైడ్,నోబాల్స్‌కు అంపైర్ల నిర్ణయాలే మ్యాచ్‌ఫలితాలను శాసించేవి. తీవ్ర విమర్శలు కూడా వచ్చాయి. అందువల్లనే వీటికిసైతం ఇపుడు రివ్యూకు ఛాన్స్‌ఇచ్చారు. ఇకఈసారి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ప్రవేశపెడుతున్నారు.

ఈ రూల్‌ప్రకారం తుదిజట్టులో లేని ఓ ఆటగాడిని మ్యాచ్‌ప్రారంభం అయ్యాక బరిలోకి దించుకోవచ్చు. ఆతడు బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌కూడా చేయవచ్చు. మ్యాచ్ పరిస్థితులను బట్టి ఈనిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యాచ్‌కు ముందే ఈ ప్లేయర్‌పేరును అంపైర్లకు వెల్లడించాలి. అంతేకాకుండా ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లోనే ఉపయోగించాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ వస్తే జట్టునుంచి బయటకు వెళ్లిన ప్లేయర్ మళ్లీ ఆడటానికి వీలుండదు. ఈ రూల్‌తో ఆట రసవత్తరంగా మారుతోంది. ఇక టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్‌కింగ్స్ సారథి మహేంద్రసింగ్ ధోనికి ఇదే చివరిసీజన్‌కానుంది. సొంత అభిమానులమధ్య వీడ్కోలు పలుకుతానని గతసీజన్‌లోనే ధోనీ వెల్లడించాడు చెన్నైలో చేపాక్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌తో ధోనీ ఆటకు వీడ్కోలు చెప్పనున్నాడని అంచనా. ఈసీజన్ మ్యాచ్‌లన్నీ ఉచితంగా వీక్షించవచ్చు. రిలయన్స్ సంస్థ వయోకామ్ జియో సినిమా యాప్‌ద్వారా జియో యూజర్లకు ఉచితప్రసారాలు ఇస్తోంది. ఇప్పటికే మహిళా ఐపిఎల్‌మ్యాచ్‌లను సరికొత్త టెక్నాలజీతో ఇస్తోంది ఇక ఐపిఎల్‌కు మరిన్ని సేవలు అందిస్తోంది.



## వన్డేలకు పనికిరాని ఎస్కేవై, ఇషాన్‌కిషన్

### వైఫల్యంపై నెటిజన్ల మండిపాటు

**ముంబయి:** వన్డే ఫార్మాట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ ఇంకా తడబడుతున్నాడు. టి20 నెంబర్‌వన్ బ్యాటర్ అయిన సూర్య వన్డేల్లో మాత్రం రాణించలేకపోతున్నాడు. ఆసీస్‌తో జరిగిన తొలివన్డేలోనూ సూర్య దారుణంగా విఫలం అయ్యాడు. తొలి బంతికే గోల్డెన్‌డక్‌గా వెనుదిరిగాడు. వెన్నుగాయంతో శ్రేయస్ అయ్యర్‌దూరం అయిన నేపథ్యంలో తుదిజట్టులో చోటుదక్కించుకున్న సూర్య ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. మరో ప్లేయర్ ఇషాన్‌కిషన్‌కూడా గోల్డెన్‌ఛాన్స్ మిస్‌చేసాడు. బావమరిది పెళ్లికోసం రెగ్యులర్‌కెప్టెన్ రోహిత్‌శర్మ మ్యాచ్‌కు దూరం కాగా ఆతనిస్థానంలో వచ్చిన ఇషాన్ దారుణంగా విఫలం అయ్యాడు. మార్కస్ స్టొయినిస్‌వేసిన రెండో ఓవర్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన కోహ్లీ నాలుగుపరుగులతో నిరాశపరిచాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగితే ఆ మరుసటి బంతికే యాదవ్‌కూడా ఔట్ అయ్యాడు. 16 పరుగులకే భారత్‌మూడు వికెట్లునష్టపోయింది. క్రీజులోకి వచ్చిన రాహుల్‌తో శుభ్‌మన్‌గిల్ ఇన్నింగ్స్ చక్కబెట్టేప్రయత్నంచేసాడు. ఇక సూర్య, ఇషాన్‌కిషన్‌లపై అభిమానులు ఆగ్రహంతో ఉన్నారు. కిషన్ ఇక బెంచ్‌కే పరిమితం కావాలని, సూర్యకుమార్ వన్డేలకు పనికిరాడని ఘాటుగా విమర్శలు వెల్లువెత్తించారు.

## ముంబయి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్

**ముంబయి:** ఆస్ట్రేలియా భారత్‌లమధ్య జరుగుతున్న తొలి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరయ్యాడు. ఎంసిఎ అధ్యక్షుడు అమోల్ కాలేతో కలిసి రజనీకాంత్ ఈమ్యాచ్‌చూస్తూ కనిపించాడు. ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోను ఎంసిఎ షేర్‌చేసింది. తలైవా ఇన్‌ది హౌస్ అని ట్యాగ్‌చేసింది. సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో ముంబయి క్రికెట్ అసోసియేసన్ అధ్యక్షుడు అమోల్‌కాలే మాట్లాడుతూ వాంఖడే స్టేడియంలో భారత్ ఆసీస్ తొలి వన్డే చూస్తున్నారు అని క్యాప్షన్‌కూడా జోడించింది. ఈ ఫోటోచూసిన ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# ఎయిరిండియాలో మళ్లీ విఆర్‌ఎస్

**ముంబై, మార్చి 17:** టాటాల నేతృత్వంలోని ఎయిరిండియా మరోసారి స్వచ్ఛంద విరమణ పథకాన్ని (విఆర్‌ఎస్) ప్రకటించింది. టాటాల చేతికి వచ్చిన తర్వాత ఇది వరకే విఆర్‌ఎస్‌ను ప్రకటించిన ఆ సంస్థ తాజాగా నాన్-ఫ్లయింగ్ స్టాఫ్‌కు ఈ పథకాన్ని ఎంచుకునే అవకాశం కల్పించింది. ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని 40 యేళ్ల దాటిని పర్మినెంట్ జనరల్ కేడర్‌కు చెందిన ఉద్యోగులతో పాటు క్లరికల్, నైపుణ్యం లేని కేటగిరీలకు చెందిన ఉద్యోగులకూ ఈ పథకాన్ని వర్తించేస్తున్నట్లు ఎయిరిండియా తన ఇంటర్నల్ మెమోలో తెలియచేసింది. మార్చి 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. వీరికి ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. మార్చి 31లోపు విఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకునే వారికి ఎక్స్‌గ్రేషియా మొత్తంపై రూ.లక్ష అదనంగా చెల్లిస్తామని తెలిపింది. తాజాగా స్వచ్ఛంద విరమణ పథకానికి దాదాపు 2,100 ఉద్యోగులు అర్హులుగా



ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గతేడాది ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన టాటా గ్రూప్, ఆ సంస్థను లాభాల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పాతతరానికి చెందిన ఉద్యోగులకు విఆర్‌ఎస్ ఇచ్చి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గతేడాది జూన్‌లో తొలి విడత విఆర్‌ఎస్ పథకాన్ని ప్రకటించింది. ఫ్లయింగ్, నాన్ ఫ్లయింగ్ సిబ్బందికి ఈ పథకాన్ని వర్తింపచేసింది. మొత్తం 4,200 మంది ఈ పథకానికి అర్హులు కాగా, అందులో 1500 మంది విఆర్‌ఎస్‌ను ఎంచుకున్నా రు. ఇతరులకు విఆర్‌ఎస్ వర్తించచేయాలన్న ఉద్యోగుల కోరిక మేరకు రెండో విడత ఈ పథకాన్ని ప్రకటిస్తున్నట్లు ఎయిరిండియా చీఫ్ హెచ్‌ఆర్ సురేశ్ దత్ త్రిపాఠి తెలిపారు. మరోవైపు భారీ సంఖ్యలో ఇటీవల విమానాలకు ఆర్డర్ పెట్టిన ఎయిరిండియా ఈ యేడాది దాదాపు 5వేల మందిని నియమించుకోనున్నట్లు ఇటీవలే ప్రకటించింది.

## ఐసిఐసిఐ సిఇఒ వార్షిక వేతనం రూ.7.98 కోట్లు

**ముంబై, మార్చి 17:** ఐసిఐసిఐ బ్యాంకు ఎండి, సిఇఒ సందీప్ భక్షి దేశంలో అత్యధికంగా వేతనాలు పొందే బ్యాంకర్లలో ఒకరు. ఐసిఐసిఐ బ్యాంకును సంక్షోభాల నుంచి బయటకు తీసిన ఘనత ఆయనది. ఆయనకు ముందున్న చందా కొచ్చర్ ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలతో రాజీనామా చేయడం విదితమే. 2018లో బ్యాంకు పగ్గాలు చేపట్టిన సందీప్ భక్షి, ఐదేళ్లలోనే మళ్లీ వృద్ధి పథంలోకి తీసుకొచ్చారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సందీప్ భక్షి వార్షిక వేతనం రూ.7.98 కోట్లు. అంటే నెలకు దాదాపు రూ.65 లక్షలు. అయితే సందీప్‌లోని మరో కోణం అందరినీ ఆకట్టుకుంది. కరోనా మహమ్మారి కారణంగా ఆర్థిక సంక్షోభం తలెత్తిన సమయంలో ఆయన 2021 వార్షిక జీతాన్ని ఆయన వదులుకున్నారు. ఆర్భాటాలకు దూరంగా ఉండే ఆయన చాలా లోప్రొఫైల్ మెయింటైన్ చేస్తారు. సందీప్ భక్షి బాధ్యతలు స్వీకరించినప్పుడు బిఎస్‌ఇలో ఐసిఐసిఐ బ్యాంకు షేరు విలువ రూ.313.35. అది ఇప్పుడగు రూ.825 వద్ద ఉంది. దీంతో ఇన్వెస్టర్లు బ్యాంకు మేనేజ్‌మెంట్‌పై విశ్వాసం చూపిస్తున్నట్లు తెలుస్తోంది.



ఆయన హయాంలో ఐసిఐసిఐ బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్ సుమారు రూ.5.74 లక్షల కోట్లకు పెరిగింది. కంపెనీ పబ్లిక్‌గా ట్రేడ్ చేసిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ విలువను మార్కెట్ క్యాప్‌గా వర్ణిస్తారు. సందీప్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కార్పొరేట్ అనుభవం ఉంది. చండీగఢ్ పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన ఆయన జంషెడ్‌పూర్‌లోని ప్రతిష్టాత్మక జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1986లో ఐసిఐసిఐలో చేరిన సందీప్ భక్షి 2018లో ఆ బ్యాంకుకు ఎండి, సిఇఒగా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన బ్యాంకు హోల్‌టైమ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ఎనిమిదేళ్లపాటు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా పని చేశారు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు లాభాలు

**ముంబై, మార్చి 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం పూర్తిగా నష్టాల్లోకి మళ్లాయి. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో తిరిగి పుంజుకొని భారీ లాభాలతో ముగిసాయా. బ్యాంకింగ్ రంగంలో వస్తున్న సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి అమెరికాలో బడా బ్యాంకులు చేస్తున్న యోచనలు అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూలతలు నింపాయి. మరోవైపు గత కొన్ని రోజుల భారీ నష్టాల



నేపథ్యంలో కీలక కౌంటర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 355.06 పాయింట్లు లాభపడి 58,989.90 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 114.45 పాయింట్లు పెరిగి 17,100.05 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, మారుతి సుజుకీ, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వే నుంచి జిఆర్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ రూ.587.59 కోట్లు విలువ చేసే ప్రాజెక్టును సొంతం చేసుకుంది. అయినప్పటికీ, కంపెనీ షేరు శుక్రవారం 0.25శాతం క్షీణించి రూ.1,027 వద్ద నిలిచింది.

## వాణిజ్యం

## ఇంకా ఏదో చేయాలనే రాజీనామా: టిసిఎస్ మాజీ సిఇఒ


**ముంబై, మార్చి 17:** ఇంకా ఏదో చేయాలనే ఆలోచనలు తన మదిలో గత కొంత కాలంగా మెదులుతున్నాయని తాజాగా రాజీనామా చేసిన టిసిఎస్ సిఇఒ రాజేశ్ గోపీనాథన్ తెలిపారు. ఇదే విషయాన్ని టాటా సన్స్ చైర్మన్, తన మెంటార్ ఎన్.చంద్రశేఖరన్‌తో చర్చించినట్లు వెల్లడించారు. అయితే కంపెనీని ఇంకా కొంత కాలం నడపడాన్నే ఇప్పటి వరకు ప్రాధాన్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని చేరుకోవడం కంటే సవాళ్లతో కూడుకున్న పని మరొకటి ఉండదని గోపీనాథన్ అన్నారు. గత పదేళ్లుగా తాను అదే పనిచేస్తున్నానని తెలిపారు. అది తనకు ఆనందాన్నిచ్చిందన్నారు. చేసే పనిపై ఎప్పుడైతే తన మనసు పూర్తిగా కేంద్రీకృతం కాలేదో, అప్పుడే ఆ బాధ్యతల నుంచి వైదొలగాలని నిశ్చయించుకున్నానని గోపీనాథన్ తెలిపారు. ఆ నిర్ణయమే తాను రాజీనామా చేయడానికి దారితీసిందన్నారు. తాను ఇప్పటి వరకు అలంకరించిన పదవి చాలా బాధ్యతతో కూడుకున్నదని పేర్కొన్నారు. అత్యంత నమ్మకంతో తాను ఆ బాధ్యల్ని నిర్వర్తించానన్నారు. ఇక్కడ కూర్చొని భవిష్యత్తు ప్రణాళికల్ని రచించడం సరికాదని తాను భావించానన్నారు. గత 22



యేళ్లుగా ఆలోచన లేకుండా టిసిఎస్ కోసం పని చేశానని తెలిపారు. తనలో కంపెనీ ఓ భాగమైపోయిందంటూ టిసిఎస్‌తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తర్వాత ఏం చేయాలో తాను ఇంకా నిర్ణయించుకోలేదని గోపీనాథన్ తెలిపారు. అయితే కొత్తగా ఎన్నికైన సిఇఒ కృతివాసన్‌కు బాధ్యతల్ని సాఫీగా బదలీ చేయడమే తన తక్షణ కర్తవ్యమని తెలిపారు. కావాల్సినప్పుడు తాను కంపెనీకి కచ్చితంగా అందుబాటులో ఉంటానన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో అస్థిర పరిస్థితులు నెలకొన్న సమయంలో వైదొలగుతుండడంపై స్పందిస్తూ, గత పదేళ్లలో తనకు ఇదే అత్యంత స్థిరమైన కాలంగా కనిపిస్తోందన్నారు.

## ఎస్‌విబిలో భారత్ స్టార్టప్‌ల బిలియన్ డాలర్ల డిపాజిట్లు!

**ముంబై, మార్చి 17:** ఇటీవల దివాలా తీసిన అమెరికన్ బ్యాంకు సిలికాన్ వ్యాలీ బ్యాంకులో భారత అంకుర సంస్థలకు ఒక బిలియన్ డాలర్ల వరకు డిపాజిట్లు ఉన్నాయని కేంద్ర ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖరన్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక బ్యాంకులు ఆయా సంస్థలకు రుణాలిచ్చేందుకు ముందుకు రావాలని సూచించినట్లు పేర్కొన్నారు. ట్విట్టర్ స్పేసెస్‌లో చాట్ చేస్తూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఆయా అంకుర సంస్థల్నీ భారత బ్యాంకింగ్ వ్యవస్థకు ఎలా మారతాయన్నదే ఇప్పుడు అందరి ముందున్న ప్రశ్న అని రాజీవ్ అన్నారు. అనేక సవాళ్ల మధ్య అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ అస్థిర పరిస్థితుల్లో కొనసాగుతోందన్నారు. ఈ తరుణంలో మార్పు చాలా కీలకమన్నారు. ఎస్‌విబిలో ఉన్న డిపాజిట్ల ఆధారంగా భారత బ్యాంకులు ఆయా స్టార్టప్‌లకు రుణాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే విషయాన్ని తాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.



ఎస్‌విబి మూసివేత తర్వాత రాజీవ్ ఇప్పటి వరకు స్టార్టప్ రంగంలోని దాదాపు 460 మందని కలిశారు. వారి నుంచి సేకరించిన సూచనలను సీతారామన్‌కు తెలియచేశారు. డిపాజిటర్లు పెద్ద ఎత్తున నిధులను ఉపసంహరించుకోవడంతో ఎస్‌విబి దివాలా తీసిన విషయం విదితమే. ఇది ప్రధానంగా టెక్నాలజీ, అంకుర సంస్థలకు రుణాలిచ్చేంది. దీంతో ఈ బ్యాంకుపై ఆధారపడిన స్టార్టప్‌ల మనుగడం ప్రశ్నార్థకంగా మారింది.

## ఐడిబిఐ ప్రైవేటీకరణ బిడ్ల పరిశీలన: దీపమ్ కార్యదర్శి

**న్యూఢిల్లీ, మార్చి 17:** ప్రభుత్వ రంగానికి చెందిన ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీ కరణకు సంబంధించిన ప్రక్రియ సరైన ట్రాక్‌లో ఉందని ప్రభుత్వం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) తర్వాత దశలో ఉందని, అనంతరం జరగాల్సిన ప్రక్రియ కొనసాగుతోందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి తుహిన్ కాంత పాండె అన్నారు. ఇటీవల ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణను వాయిదా వేసే అవకాశం ఉందని వస్తున్న కథనాలపై స్పందించిన దీపమ్ అలాంటిదేమీ లేదని స్పష్టత ఇచ్చింది. ఐడిబిఐలో ప్రభుత్వానికి, ఎల్‌ఐసిలకు సంయు క్తంగా 94.71 శాతం వాటా ఉంది. అందులో 60.72 శాతం వాటాను విక్రయించడం కోసం అక్టోబర్‌లో ఆసక్తి వ్యక్తీకరణలను ఆహ్వానించింది. ఈ యేడాది జనవరిలో దేశీయ, విదేశీ సంస్థలు ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లలను దీపమ్ స్వీకరించింది. ఆ ప్రాథమిక బిడ్ల ప్రక్రియ జనవరి 7వ తేదీతో ముగిసింది. ప్రస్తుతానికి ప్రభుత్వం, ఆర్‌బిఐ బిడ్లను పరిశీలిస్తున్నాయి. దీని తర్వాత బిడ్డర్‌లు రెండవ దశ బిడ్డింగ్ ప్రక్రియకు వెళ్లేందుకు ప్రభుత్వం, ఆర్‌బిఐ నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉంది. ఇఒఐలు సమర్పించిన పెట్టుబడి దారులు అవసరమైన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించారు. అనంతరం సెప్టెంబరు కల్లా ఆర్థిక బిడ్లు అందే అవకాశం ఉందని తుహిన్ కాంత పాండె తెలిపారు. వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో లావాదేవీ పూర్తవుతుందని పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.